Volume XIV

No. 8



31st March 1958
(Monday)

Andhra Pradesh Legislative Assembly Debates

Part II—Proceedings other than Questions and Answers

OFFICIAL REPORT

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II—Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Fifty fifth Day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 31*st March* 1958

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

[SEE PART I]

BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ : రూలు 74 క్రింద నోటీసులు చాలా వచ్చినవి. వారి జవాబులు వస్తే నేను మీకు ఇవ్వగలనే కాని అంతకంటే వేరేమి లేదు. నా దగ్గర జవాబులు ఏవిలేవు కనుక యిపుడు నేనేమి చేయలేను. వచ్చే మీటింగులో చూచుకుందాము.

శ్రీ జి. నరసింహమూర్తి (అమలాపురం-జనరల్) : వచ్చే మీటింగులో దానికి జవాబువస్తే ఉపయోగ ముండదు. 1958 ఏప్రెల్ 15 వ తేదీకి గోదావరి డెల్టా Head sluices మూసివేస్తారు. అవి మూసివేసే లోపున అక్కడ ఉన్న లక్ష ఎకరాల భూమికికూడా 1 వ పంటకు అధికంగా నీరు సప్లయి చేయ వలసిన అవసరము ఉంది. అందుచేత అక్కడ ఉండే difficulties చెప్పడానికి వీలు ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు దానిని గురించి ఏమైనా చెప్పెదరా ?

నీటి పారుదల శాఖామంత్రి (శ్రీ జె. వి. నరసింగరావు) : నేను రేపు అక్కడికి వెళ్ళెదను. ఆ విషయమును గురించి అక్కడనే చెప్పవచ్చును. నేను స్వయంగా పరిశీలిస్తాను.

మిస్టర్ స్పీకర్ : వాండ్లను అక్కడికి వచ్చి మంత్రిగారికి స్వయంగా చెప్పమనండి.

శ్రీ బసవ మానయ్య (అంధోలు) : తంబళ్ళపల్లె గ్రామంలో హరిజనుల ఇండ్లను బాగుచేయడమును గురించి 15 రోజుల క్రిందట ఒక motion యివ్వడము జరిగింది. ఇంతవరకు జవాబు రాలేదు. దానిని గురించి జవాబు ఇప్పించగలరా ?

మిస్టర్ స్పీకర్ : ఇపుడే మీకు జవాబు యిప్పించను. అంతా అయిపోయింది.

శ్రీ బసవ మానయ్య : On a Point of information, Sir. 19-3-58 తేదీన ఫలక్‌నుమాను జాతీయం చేయాలని రూలు 74 క్రింద ఒక నోటీసు ఇచ్చినాను. ఆ విషయమై ఏమైనా చెప్పిస్తారా ?

మిస్టర్ స్పీకర్ : ఫలక్‌నుమాను గురించి అయితే నైజాంకు పోతుంది.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు (సిద్దిపేట) : కె. రామచంద్రా రెడ్డిగారు కమ్యూనిస్టుపార్టీ నుంచి రాజీనామాఇచ్చి కాంగ్రెసు పార్టీలో చేరినట్లు ఏమైనా సమాచారము ఉన్నదా ? సాయంత్రం నాలుగుగంటలకు తెలంగాణా ప్రాంతీయ సంఘం సమావేశం అవుతుందని దానికి అధ్యక్షులుగా శ్రీ అచ్యుతరెడ్డిగారి అభ్యర్థిత్వమును శ్రీరామ చంద్రా రెడ్డిగారు బలపరుస్తున్నట్లు బల్లమీద కాగితం పెట్టినారు. అందుచేత అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్రాంతీయ సంఘం అధ్యక్షుని ఎన్నికకు, ఎవరు బలపరచినారనే విషయమునకు నాకు సంబంధం లేదు. నాకు తెలిసినంతవరకు ఏ పార్టీ సభ్యుడూకూడా ఆ పార్టీనుంచి రాజీనామా ఇచ్చి మరొక పార్టీలో చేరలేదు. అటువంటి నోటీసు నాకు ఏమీరాలేదు. అంతవరకు మాత్రమే చెప్పగలను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : On a Point of information, Sir. నేను రూలు 74 క్రింద ఒక నోటీసు ఇచ్చాను. సివిల్ సప్లయిన్ డిపార్టుమెంటులో సిబ్బంది తగ్గింపునుగురించి......

మిస్టర్ స్పీకర్ : రూలు 74 క్రింద వచ్చిన నోటీసుల వ్యవహారం చెప్పివేశాను. I am sorry I cannot help.

THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 1958

The Minister for Finance (*Dr. B. Gopala Reddi*): Mr. Speaker, Sir, I beg to introduce the Andhra Pradesh Appropriation Bill, 1958 and move that the Bill be taken into consideration at once.

Mr. Speaker: Motion moved.

*డాక్టర్ బి. గోపాలరెడ్డి: ఇదేమీ పెద్దబిల్లుకాదు. ఇందులో రెండు క్లాజులు, ఒక్క షెడ్యూలు మాత్రం ఉన్నాయి. శాసనసభ వోటుచేసిన మొత్తం రు. 110,41,38,900 లు charged పద్దులక్రింద మొత్తం రు. 46,05,20,900 లు మొత్తం రు. 156,46,59,800 లు ప్రభుత్వమునకు వచ్చే సంవత్సరం ఖర్చు నిమిత్తం కావాలని చెప్పేబిల్లు, నాలుగురోజులు బడ్జెటు మీద సాధారణచర్చ జరిగింది; 16 రోజులు డిమాండ్లమీద చర్చజరిగినది. వీటన్నింటి ఫలితంగా ఈ బిల్లును సభాముఖంగా ప్రవేశపెట్టినాము. వచ్చే సంవత్సరం ఏ ఏ పనులు జరుగవలెనో అన్నింటికి సంబంధించి డిమాండ్ల మీద చర్చలు జరిగాయి. ఈ బిల్లుపై తిరిగి ప్రత్యేకంగా చెప్పవలసిన విషయాలు ఏవీ లేవనుకుంటాను. 20 దినముల చర్చ ఫలితంగా ఈ బిల్లు వచ్చినది. వచ్చేసంవసత్సరం ఈ మొత్తాలు పూర్తిగా ఖర్చు అయి ప్రజావసరాలు కొన్ని తీరుతాయని, చాలా సంవత్సరాలనుంచి ఉన్న ఇబ్బందులు తీరుతాయని ఆశిస్తున్నాను. గత సంవత్సరం కొన్ని పద్దుల క్రింద కేటాయించిన మొత్తం ఖర్చుపెట్టడానికి వీలులేకుండా పోయింది. రేపటి నుంచి రెండవ పంచవర్ష ప్రణాళిక మూడవ సంవత్సరం ప్రారంభం అవుతుంది. ఈ సంవత్సరంకన్న ఎక్కువ చురుకుగా పని జరుగుతుందని ఆశిస్తున్నాను. ఈ సంవత్సరంకన్న వచ్చేసంవత్సరం ఖర్చు ఎక్కువగా పెట్టబడి ప్రజలకు సౌఖ్యం కలుగుతుందని ఆశిస్తున్నాను. ఇంతకంటె నేను ప్రస్తుతం చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను.

* శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): అధ్యక్షా, మనం ఈ సమావేశానికి చిట్టచివర రోజున సుమారు 156 కోట్ల రూపాయిల విలువగల బిల్లును ఆమోదించవలసియున్నది మంత్రిగారు ప్రారంభిస్తూనే ఒక్క విషయం చెప్పారు. అందుకు సంతోషం. గత సంవత్సరం కొన్ని పద్దుల క్రింద కేటాయించిన మొత్తాలను ఖర్చుపెట్టలేకపోయినామని చెప్పారు. వచ్చే సంవత్సరంలో కేటాయించిన మొత్తాలన్నీ తప్పకుండా పూర్తిగా ఖర్చుచేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. గత సంవత్సరంలో కేటాయించిన డబ్బును ఎందువల్ల ఖర్చుపెట్టలేకపోయారో సాధారణ చర్చ సందర్భంలోకాని డిమాండ్ల మీద చర్చలలో కాని మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ఇప్పుడుకూడా చెప్పలేదు. ఈ మొత్తాన్నయినా ఖర్చుపెట్టడానికి సరిఅయిన గ్యారంటీ ఏమైనా

ఉన్నదా అంటే, అటువంటిదేమీ నాకు కనుపించడంలేదు. డిమాండు తరువాత డిమాండు తీసుకుని చర్చించి అనేక పద్దుల క్రింద కేటాయించిన మొత్తాలను ఆ పద్దుల క్రింద ఖర్చుపెట్టకుండా వేరే పద్దుల క్రింద ఖర్చుచేస్తూంటే శాసనసభ ఏమీ చేయలేకపోతున్నదని స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది. Executive (కార్య వర్గం) మీది శాసనసభకు కంట్రోలు లేకుండా పోయిందనే విషయం బోధ పడుతున్నది. దీనిని తిరిగి స్థాపించడానికి ప్రయత్నంచేయాలని విజ్ఞప్తి చేస్తు న్నాను. శాసనసభలో ఆమోదించబడిన మొత్తాలను అ పద్దుల క్రిందనే తప్పని సరిగా ఖర్చుపెట్టవలసియున్నది. కొన్ని విషయాలు మాత్రం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. 15 రోజుల చర్చలలోను అంతకు పూర్వం నాలుగు రోజుల సాధారణ చర్చలలోను అనేక విషయాలు మంత్రివర్గం దృష్టికి తెచ్చినాము. వాటిపై మంత్రులు ఇచ్చిన సమాధానాలు తృప్తికరంగా ఉన్నాయా అంటే, ఏమాత్రం తృప్తికరంగా లేవని చెప్పవలసియున్నది. శ్రీ గోపాలరెడ్డిగారి బడ్జెటు ఉపన్యాసముగాని, సాధారణ చర్చలో వారిచ్చిన సమాధానాలుకాని పంచవర్ష ప్రణాళికను ఏవిధంగా ఖచ్చితంగా అమలు జరుపదలచుకున్నదీ తెలియజేయలేదు. నిర్ణయించున్న targets కు ఎందువల్ల చేరలేకపోయామో, చేరినా ఎంతవరకు fulfil అయినామో అనే విషయం తెలియలేదు. గడచిన సంవత్సరంలో ఏ ఏ కార్యక్రమాలను నెరవేర్చగలిగామో ఎంతవరకు నెరవేర్చ లేకపోయినామో, ఆ విషయాలపై అన్ని డిమాండ్లలోను నివేదికలను ఇవ్వ వలసినది. కాని మంత్రివర్గం అట్లా చేయలేదు. వచ్చేసంవత్సరానికైనా తప్ప కుండా చేస్తుందని ఆశిస్తున్నాను. అనేకపద్దులమీద చర్చలలో ఒక విషయం ప్రధానంగా వచ్చింది. తెలంగాణా అభివృద్ధి విషయమై ఎంతవరకు కృషి చేయాలి, ఏవిధంగా కృషి చేయాలి అన్నది మంత్రివర్గం దృష్టికి లెక్క లతోసహా తీసుకురావడం జరిగింది. తెలంగాణా అభివృద్ధికొరకై ఏ ఏ పద్దు క్రింద ఎంత కేటాయించినారో ఆ మొత్తాన్ని అయినా పూర్తిగా తెలంగాణాకు ఖర్చుచేయాలి. అంతకంటే ఎక్కువగా ఖర్చు చేయగలిగితే సంతోషం. కాని కనీసం ఆ మొత్తంఅయినా తప్పనిసరిగా ఖర్చుఅయ్యే టట్లు చూడవలసి యున్నది. పూర్వంమాదిరి Departmental Heads చేసుకు పోతారు అనేధీమాతో మంత్రివర్గం ఉంటే, పనిజరుగుతుందనే విశ్వాసం మాకు లేదు. డిపార్టుమెంటులలో ఉండే అవకతవకలు అనేక సందర్భాలలో చూపిం చాము. క్రిందనుంచి రిపోర్టులు వస్తే తప్ప, ప్రత్యేకశ్రద్ధ తీసుకుని విచారణ చేసేస్థితిలో డిపార్టుమెంటులు అభివృద్ధికాలేదు. తెలంగాణా అభివృద్ధికై ఏఏ పద్దులక్రింద ఎంతెంత కేటాయించారో ఆ మొత్తం సరిగా ఖర్చు అవుతున్నదీ లేనిదీ మూడు నెలలకొకసారైనా check-up చేయవలసి యున్నది. ఇక

భూసంస్కరణల విషయం తీసుకుందాము. దేశంఅంతా భూసంస్కరణలు కావాలని చెబుతూ వచ్చాము. అఖిలభారత కాంగ్రెసు, రాష్ట్రకాంగ్రెసు కూడా భూసంస్కరణలు అవసరమని చెప్పాయి. రెవిన్యూ శాఖామాత్యులు తమ డిమాండుమీద మాట్లాడుతూ భూసంస్కరణల విషయమై కొన్ని ప్రశ్నలడిగి వాటికి సమాధానంచెప్పమని సభ్యులను అడిగారు. ఇటువంటి ప్రశ్నలన్నింటికి ఇదివరలోనే అనేక వేదికలనుంచి పత్రికలద్వారాను సమాధానాలు మంత్రిగారి దృష్టికివచ్చి ఉంటాయని నా అభిప్రాయం. అనేక మెమోరాండములు కూడవచ్చి ఉంటాయి. తిరిగి ఏదో క్రొత్తవిషయం మాదిరి వీటికి సమాధానం ఏమిటి అని మంత్రిగారు అడగడం సరిగాలేదని చెబుతున్నాను. ఇదివరలోనే ఈ సమావేశంలో భూసంస్కరణల బిల్లును తెస్తామని మంత్రిగారు చెప్పినట్లు జ్ఞాపకం.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఆ పార్టీ సభ్యులకు ఏదో రహస్య డాక్యుమెంటు అందచేశారని విన్నాము. రు. 5,400 ల నికర అదాయము. రు. 11,000 ల గ్రాస్ ఇన్‌కమ్‌లను దృష్టిలో పెట్టుకొని సీలింగ్సును ఫిక్సు చేస్తారని విన్నాను. ఈ ఆదాయాలను నిర్ణయించడానికి గాను గత సంవత్సరములలో ఉన్న ధరలను లెక్కలోనికి తీసుకుని సగటు కట్టి దానిని ప్రాతిపదికగా తీసుకుంటారని తెలుస్తున్నది. ఇదే నిజమైతే శ్రీ కళా వెంకటరావుగారు తేబోయే భూ సంస్కరణలు నిష్ప్రయోజనం.

రెవిన్యూ మంత్రి (శ్రీ కె. వెంకటరావు) : భూ సంస్కరణలవల్ల ప్రయోజనం ఉంటుందో లేదో తరువాత చెప్పుకోవచ్చు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : భూ సంస్కరణలను గురించి మా దృక్పథమేమో ఇదివరకు అనేక పర్యాయములు స్పష్టంగా చెప్పడం జరిగింది. దున్నేవానికే భూమి ఉండాలన్న మా అభిప్రాయాన్ని చాలాసార్లు చెప్పాము. కౌలుదారుకు రక్షణ ఉండాలని చెప్పాము. అయితే ప్రభుత్వం చేసిన చట్టములవల్ల కౌలుదారులకు రక్షణ లేకుండా పోతున్నది. అనేకమంది కౌలుదారులను భూస్వాములు వెళ్ళగొడుతున్నారు.

ఇర్రిగేషన్ వర్క్సు విషయంలో కూడా పనులు సక్రమంగా జరుగుటలేదు. లక్షలాది ఎకరాల భూమిని సాగులోనికి తీసుకొనివస్తామని చెబుతున్నా చాలా కొద్దిభూమి మాత్రమే సాగుచేయడం జరుగుతున్నది. కె. సి. కెనాల్ విషయంలో ఈ లోటు స్పష్టంగా కనపడుతున్నది. మేజరు అండ్ మీడియం ఇర్రిగేషను వర్క్సుక్రింద ఆయకట్టు ఎంత ? ఎంత భూమికి నీరు సరఫరా చేయబడుతున్నది ? సాగు అవుతున్న భూమి విస్తీర్ణ మెంత? అనే వివరాలు మాకు

అందచేయబడలేదు. ఈ మధ్య కేంద్రప్రభుత్వ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌గారు నిష్పక్షపాతంగా వెలిబుచ్చిన అభిప్రాయానికి వారిని అభినందిస్తున్నాను. హిందూ పత్రికలో ప్రచురింపబడినవారి అభిప్రాయ మిది.

"Experience in the past has fairly established that the sense of responsility shown by the States has been far from being adequate."

* * * *

"While several State Ministers behave as if thy were Grand Moguls or Monarchs", as the Union Minister for Irrgation Mr. S. K. Patil characterised them in the Lok Sabha.

*శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం - జనరల్) : శ్రీ ఎస్. కె. పాటిల్‌గారు కమ్యూనిస్టుపార్టీని గురించికూడా అదివరకు చాలా విషయాలు చెప్పారు. వాటినికూడా చదువుతారా ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : శ్రీ పాటిల్‌గారు చెప్పిన విధంగానే ఉన్నాయి పరిస్థితులు. మొగల్ సామ్రాట్టులవలెనే వారు వ్యవహరిస్తున్నారు. 1957 వ సంవత్సరం మార్చినెల ఆఖరుకు 122 వేల ఎకరములభూమి మీడియం అండ్ మేజర్ ఇర్రిగేషన్ స్కీమ్సుక్రింద సాగులోనికి తీసుకొని రాబడుతుందని చెప్పబడినప్పటికినీ 10 వేల ఎకరములభూమి మాత్రమే సాగులోనికి రావడం జరిగింది. దీనివల్ల రాష్ట్రానికి ఎంతనష్టం సంభవించినదో గ్రహించగోరుతాను. మన ప్లానింగులోనే లోపమున్నదని నా అభిప్రాయము. మన రాష్ట్రమంత్రులు మొగలాయి చక్రవర్తులవలె ప్రవర్తిస్తున్నారు. అయితే కేంద్రప్రభుత్వంవారు కూడా బహుశః ఢిల్లీలో ఉండడంవల్లనేమో మొగల్ చక్రవర్తులవలెనే ప్రజోపయోగకర విషయములో తగినంత శ్రద్ధ తీసుకోవడంలేదని మనవిచేస్తున్నాను. కె. సి. కెనాలు పనుల సందర్భంలోవలెనే పంటకాలువలు త్రవ్వించనందువల్ల అనుకొన్నంత ఆయకట్టు భూమిని సాగులోనికి తీసుకొనిరాలేకపోయినాము. ఇటువంటి లోపాలు మనం మొదటి పథకములు రచించడంలోనే ఉన్నవి. వాటిని తొలగించి మొదట అనుకొన్నంతభూమి త్వరత్వరగా సాగులోనికి తెచ్చే ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను.

తెలంగాణా ఉద్యోగుల విషయంలో ఏవో అన్యాయాలు జరిగాయని అనేకమంది సభ్యులు అంటున్నారు. ఇట్టివేవైనా ఉంటే ఆసమస్యలను త్వరలోనే పరిష్కరించవలెనని కోరుతున్నాను. ఈనాడు తెలంగాణా ఉద్యోగులలో ఉన్న అసంతృప్తిని తొలగించడానికి సత్వరచర్యలు తీసుకోవాలి. ఒక పరిశ్రమలో పనిచేసే కార్మికుల శ్రేయస్సుకోసం ఆ పరిశ్రమ యజమానులు ఏవిధంగా కృషి చేయవలెనో అదేవిధంగా ప్రభుత్వంకూడా ఉద్యోగుల క్షేమాన్ని కాంక్షించి

వారిలో ప్రబలిఉన్న అసంతృప్తిని తొలగించడానికి కృషి చేయాలి. ఇది సాధించ లేనంత జటిలమైన సమస్యకాదు. డబ్బులేదనే సాకుతో యీ సమస్యను అపరిష్కృతంగా వదలివేయడం న్యాయంకాదు. ఈ సమస్య పరిష్కారానికి కావలసిన డబ్బుకూడా ఎంతో ఉండదు. 60, 70 లక్షల రూపాయలతో యీనాడున్న అసంతృప్తిని తొలగించి సర్వీసెస్‌లో సామరస్యాన్ని సాధించగలమని మనవి చేస్తున్నాను. ఇందువిషయమై ప్రభుత్వం మా సాయమును కోరినట్లయితే మేము మా సూచనలను వారికి తెలియచేయుటకు సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను.

లేబర్ ట్రిబ్యునల్సు గురించి కొంత చెప్పవలసిఉన్నది. కార్మికులకు సంబంధించిన వ్యవహారములలో ఒక నిర్దిష్టమైన శాసనం ఉండాలి. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, సివిల్ ప్రొసీజర్ కోడ్, ఎవిడెన్సు యాక్టు మొదలైన చట్టములున్నట్లే కార్మికులకు సంబంధించికూడా ఒక సమగ్రమైన శాసనం ఉండాలి. కార్మికులకు జరుగుతున్న అన్యాయాలకు సంబంధించి ఎన్నో కేసులను ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చాము. అయితే వాటిని పరిశీలించడం లేదు.

స్థానిక స్వపరిపాలనగురించి కొద్దిగా మనవిచేస్తాను. పంచాయితీ రాజ్యం ఏర్పాటు చేయాలని ఎంతోకాలంగా పెద్దలందరూ చెబుతూనే ఉన్నారు. పంచాయతీలకు సంబంధించినంతవరకు తెలంగాణా ప్రాంతంలో అమలులో ఉన్న చట్టం ఆంధ్ర ప్రాంతంలో ఉన్న శాసనంకన్న ఎంతో బాగున్నది. ముఖ్యంగా పెద్ద పెద్ద పంచాయితీలు కావలేననే మేముకూడా అనుకుంటున్నాము. ఈనాడు పంచాయితీల ఎన్నికలలో రహస్య బ్యాలెట్ ఓటింగు లేనందువల్ల వ్యవసాయ కూలీలు, ఇతర పేద ప్రజలు వారి యిష్టానుసారం ఓటు చేయడానికి వీలు లేకుండా ఉన్నది. భూస్వాముల ఒత్తిడికి లోనుగావలసివస్తున్నది. భూస్వాములకు వ్యతిరేకంగా ఓటు చేసినట్లయితే పొలమ్ములోనికి రానివ్వరని, కూలిదొరక కుండా చేస్తారని పేద ప్రజానీకం భయపడవలసిన పరిస్థితులు ఈనాడు మన దేశంలో ఉన్నవి. కాబట్టి యావదాంధ్ర ప్రదేశ్‌లోను, ఒకే రకమైన ఎన్నిక విధానం రహస్యబ్యాలెట్ పద్ధతి మూలంగా ఏర్పాటు చేయవలెనని మనవి చేస్తున్నాను. అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడంలో గూడా కొన్ని అభ్యంతరాలు కలుగచేయబడుచున్నవి. మనం శాసనసభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించే అవకాశమున్నప్పుడు అటువంటి అవకాశాన్ని పంచాయితీలలో కూడ కలుగచేయవలెనని మనం చూస్తున్నాము. ఇంకొక విషయంకూడా మంత్రిగారు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ అంతటిలో అక్ట్రాయిపన్ను ప్రవేశపెట్టే విషయం ఆలోచిస్తున్నామన్నారు. ఈ పద్ధతి చాల పొరపాటు పద్ధతి. దీనిని

ఆధారంగా తీసుకొని, లేబరు విషయంలో కారణాలు ఆలోచించకుండా, యీవిధమైన నిర్ణయాలకు రావడం సరైనపద్ధతికాదని మనవిచేస్తున్నాను. తెలంగాణాచట్టములో ఉన్నట్లు పంచాయితీలకు అన్నిచోట్లలోకూడ secret ballot తప్పకుండా పెట్టాలని విజ్ఞప్తిచేస్తున్నాను. ఇందులో no confidence విషయం ఒకటి చెప్పారు. no confidence provision పెట్టితే పంచాయితీలు ఎట్లాసాగుతాయన్నారు. ఈ ప్లానింగులో పంచాయితీలకు ఎక్కువ విధులు, బాధ్యతలు కలుగజేయజూస్తున్నాము. ప్రజల విశ్వాసము చూరగొన్నవారే అధ్యక్షులుగాయుండి వాటిని నిర్వహిస్తేగాని, లేకపోతే ప్రజలకు యిష్టము లేనివారిని అధ్యక్షులుగా పెట్టి ప్రణాళికా కార్యక్రమాలు జయప్రదంగా కొనసాగించాలంటే సాధ్యంగాదు. No confidence provision పెట్టినంత మాత్రాన వచ్చేనష్టము ఏమీలేదు. మన శాసనసభలో no confidence motion పెట్టి మంత్రివర్గమును తీసివేయుటకు హక్కు ఉన్నది. కాని రోజూ యిక్కడ no confidence motion తెస్తున్నామా? సరిసమానమైన బలం ఉన్నప్పుడే పెట్టే పరిస్థితి లేదే? అలాంటప్పుడు పంచాయితీలలో వేరే కార్యక్రమం లేకుండా రోజూ no confidence motions తెచ్చి కూర్చుంటారనడం, ప్రజలయందు విశ్వాసము లేకపోవడం, సభ్యులయందు విశ్వాసం లేకపోవడంతప్ప మరేమీ కాదు. కాబట్టి ఆ రెండూ తిరిగి పరిశీలన చేయాలని కోరుతున్నాను. వారు యింకొక విషయం దురదృష్టవశాత్తు చెప్పారు. ఆక్ట్రాయ్ ఆంధ్రప్రాంతంలో కూడా ప్రవేశపెట్టుతారని అన్నారు. తెలంగాణాప్రాంతంలో తీసివేస్తారని అనుకుంటూంటే, దీనిని ఆంధ్ర ప్రాంతానికికూడా extend చేస్తారట. ఇదివరకు టోల్ గేట్ ఉంటే, రద్దుచేసి మోటారు వెహికిల్సు టాక్సేషన్ విపరీతంగా పెంచేసి, యిదిచాలక, ఆక్ట్రాయి ప్రవేశపెట్టుతామంటే, యిది ఏరకమైన పరిస్థితులకు దారితీస్తుందో, దీనిని ప్రజలు ఏవిధంగా receive చేస్తారో ఆలోచించమని, తొందరపడి మంత్రివర్గం ప్రతిష్ఠకోసం ప్రాకులాడి దీనిని తీసుకువచ్చి చివరకు ప్రజలలో అల్లకల్లోలము పుట్టించవద్దని మనవి చేస్తున్నాను. ఇప్పుడున్న motor vehicles taxation—యివన్నీ చాలక ఇంకొకదమ్మిడీ పన్ను ఏ విధంగా వేసినా ప్రజలు భరించలేని స్థితిలో ఉన్నారు.

స్థానిక పరిపాలనా మంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి): ఆక్ట్రాయికి, టోల్ గేట్సుకు సంబంధం లేదు. ఇక్కడ ఉన్న టోల్సు తీసివేయుటకు ఎంత వరకు వీలుంటుందోనని ఆలోచిస్తున్నాము—టోల్సుకు, ఆక్ట్రాయికి సంబంధం పెట్టవద్దు. ఈ రెంటికీ నక్కకూ, నాగలోకమునకూ ఉన్నంత తేడా ఉన్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: మోటారు బళ్ళపై లేకుండా పెట్టినా కూడా అదనంగా మ్యునిసిపాలిటీలు collect చేయుట అవుతుంది. అయితే

యిప్పుడు అన్ని మునిసిపాలిటీలలో ఇది పెడతారని బోధపడుతున్నది. మోటారు బళ్ళమీద లేకపోయినా మిగిలినవాటిమీద ఇది వసూలుచేయడం జరుగుతుంది. అందువల్ల ఈ ఆక్ట్రాయి సిస్టమును introduce చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఆలోచించాలని, సాధ్యమైనంత వరకూ introduce చేయకుండా ఉండాలని మేము అభిప్రాయ పడుతున్నాము.

విద్యా విషయాలు చెప్పేటప్పుడు విద్యాశాఖామంత్రిగారు యూనివర్శిటీల విషయం ఏమీ చెప్పలేదు. వారు యూనివర్శిటీసును గురించి ఎప్పుడు చెప్పినా అవి autonomous units అంటారు. వాటిని గురించి మాట్లాడడానికి వీల్లేదని అంటారు. శాసన సభ్యులకు, యూనివర్శిటీ విధానం ఫలాని విధంగా ఉండాలని చెప్పే అవకాశం లేకుండా ఉండటం సరైన పద్ధతికాదు. మన అభిప్రాయాలకు వారు విలువ యిచ్చే మార్గం ఆలోచించాలి. అది లేకుండా వారి యిష్టం వారిది అంటే అది సరైన పద్ధతికాదు. ఇప్పుడు మనదేశమునకు ఎక్కువ మంది టెక్నీషియన్సు, ఇంజనీర్సు అవసరం. వారిని ఎక్కువమందిని యూనివర్శిటీలు తయారు చేయాలి. ఈ రోజున మన పరిపాలన తెలుగులో నడపాలనుకుంటున్నాము. శాసనసభలోను, ప్రభుత్వ యంత్రాంగంలోను అంతా తెలుగులో నడుపుకోవాలని ఆశిస్తున్నాము. తెలుగులో నడపకపోవుటకు మంత్రివర్గం టెక్నికల్ కారణాలు చెప్పవచ్చు. అటువంటప్పుడు తెలుగు భాషను అభివృద్ధి చేయుటకు, ఎక్కువ శబ్దములను సమకూర్చుటకు పూనుకొనవలసి యున్నది. ఈ పని అంతా చేయవలసి యుండగా యూనివర్శిటీలలో మాత్రం అంతా ఇంగ్లీషులో నడుపుతామంటే, దానివల్ల వచ్చే ప్రయోజనం ఏమిటి? మన విధానం ఒక మోస్తరుగా, యూనివర్శిటీల విధానం ఒక మోస్తరుగా ఉంటే చిక్కులు వస్తాయి. కాబట్టి ఈ విషయం తిరిగి ఆలోచించాలి.

Education Department లో 700 మంది ఉపాధ్యాయులను తీసివేసినారు. ఎందువల్ల తీసివేసినారు? 20 నుంచి 25 వరకు దానిని పెంచడంవల్లనే. వాళ్ళుకూడా తప్పుడు లెక్కలు వ్రాస్తే తీసివేయడానికి వీలుండేదికాదు. మన ప్లానింగ్ యొక్క ఉద్దేశం ఎక్కువమందికి ఉద్యోగాలు యివ్వాలని అన్నారు. కాని 700 మందిని తీసివేశారు. వీళ్ళను యింకొకచోట absorb చేయలేరా? రెండవ పంచవర్ష ప్రణాళిక జయప్రదంగా నెరవేరాలంటే నిరుద్యోగ సమస్య లేకూడదు. Administration side లో economy కొరకు 'బ్రహ్మానందరెడ్డి—కమిటీని వేశారు. వారేమో, ప్రభుత్వంలో employ అయినవారు ఎక్కువమంది ఉన్నారన్నారు. కేరళప్రభుత్వం నియమించిన కమిటీవారు ఏమి recommendచేశారు? ప్రభుత్వ డిపార్టుమెంట్సులో wastage ఏవిధంగా జరుగుతోంది, మోటారు వెహికిల్సును ఏ ఏ పనులకు ఉపయోగిస్తున్నారు, టూర్సువల్ల ఏవిధముగా ఎక్కువ

ఖర్చు చేస్తున్నారు, ఏవిధంగా ఖర్చు తగ్గించాలి,- అని వారు ప్రయత్నిస్తూంటే, యిక్కడ మన కమిటీవారు సిబ్బందిని తీసివేయాలని చూస్తున్నారు. ఈ కమిటీ వారు సిబ్బంది విషయం పరిశీలించి చివరకు 48 మందిని తీసివేయాలని నిశ్చయించినట్లు తెలుస్తున్నది. ఈ 48 మందికి ఎంత ఖర్చు అవుతుంది, వీరిని భరించ లేమా, యింకొకచోట absorb చేయలేమా అనేది ఆలోచించుటలేదు. అసలు మొట్టమొదట సర్‌ప్లస్ స్టాఫ్ ఎందుకు తీసుకున్నారు ? ఇప్పుడు ఎక్కడనుంచో వచ్చినవారిని తీసివేయడం న్యాయమా అనేది ఆలోచించమని చెబుతున్నాను. ఈరోజున administration side చాలా అవకతవకగా ఉన్నది. ఒక డిపార్టుమెంటుకు యింకొక డిపార్టుమెంటుకు సంబంధం లేకుండా ఉన్నది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ అసోసియేషన్‌వారు 1958 సంవత్సరం సావినీర్ ఒకటిప్రచురించారు. అందులోబాధ్యులైన హోమ్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ ఎన్. రామేశం, M. A., I. A. S. గారు ఒక వ్యాసము వ్రాశారు. దానిని గోపాలరెడ్డిగారు, మంత్రివర్గము- చదవమని కోరుతున్నాను. దీనినిబట్టి ప్రభుత్వ యంత్రాంగంలో red-tapism ఏవిధంగా పెరుగుతున్నదో, ఒక డిపార్టుమెంట్‌కు, మరొక డిపార్టుమెంట్‌కు ఏవిధంగా సంబంధంలేకుండా పోతున్నదో తెలుస్తుంది. పని efficient గా జరుగుట లేదని తెలుస్తుంది. ఇప్పుడున్న administrative set up, rules సక్రమంగా లేవు. Conscious గా బాధ్యత తీసికొని పనిచేయాలన్నా ఆటంకాలున్నవి. ఈ set-up ను మార్చవలసిన అవసరం ఉన్నది. అనుభవంలో మనము కూడా చూస్తున్నాము. మంత్రివర్గము కూడా జోక్యం కలుగజేసుకొనకూడనిచోట్ల జోక్యం కలుగజేసుకొని అనేక రకాలుగా ప్రవర్తిస్తోంది. న్యాయంగా కలుగజేసుకొనవలసినచోట్ల కలిగించుకొనుటలేదు. మొన్న ఇక్కడ రావి నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ నెహ్రూగారుకూడా administrative set up లో మార్పు రావాలని కోరినట్లు చెబితే, కేరళలో కూడా ఆ administrative set up తోనే పని చేస్తున్నారని మన ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ పంచవర్ష ప్రణాళికలు జయప్రదంగా అమలు జరగాలంటే, ప్రస్తుతం ఉన్న administrative set up ద్వారా జరగదు. దీనిని పూర్తిగా మార్చాలి. అందుకు ఒక కమిటీని వేసి పరిస్థితులన్నీ investigate చేసి ఎక్కడెక్కడ ఏ ఏ లోపాలున్నాయి, ఏవిధంగా సవరించాలనేది ఆలోచించాలని మనవిచేస్తున్నాను. Economy observe చేయాలంటే, ఎక్కువమంది ఉద్యోగులను తీసివేసినంతమాత్రాన ప్రయోజనంలేదు. ఇప్పుడు పనికూడా ఎక్కువయినది. మునుపు 10,20 కోట్లు రూపాయలు ఖర్చుచేయవలసివచ్చినచోట యిప్పుడు 60 కోట్లు ఖర్చుపెట్టుతున్నప్పుడు, work కూడా పెరిగింది. Democratic Consciousness కూడా ప్రజలలో పెరిగింది. ప్రభుత్వం ద్వారా

వారికి జరుగవలసిన పనులకు మెమోరాండమ్సు, పిటిషన్సు పెట్టుకొనుట కూడా ఎక్కువ అయినది. కాబట్టి staff కూడా ఎక్కువ కావలసియున్నది. ఎక్కడైనా ఒకచోట ఎక్కువగాయుంటే వేరొకచోట absorb చేసుకొనుటకు ప్రయత్నించాలిగాని, ఉన్నవారిని తీసివేయుట మంచిదికాదు. సెక్రటరీలకు కావలసినప్పుడు staff ను వేసుకోడం, అవసరంలేనప్పుడు తీసివేస్తూండటం మంచిదికాదు. తరువాత గవర్నరుగారంటే గౌరవంలేదని మేము చెప్పినట్లు మంత్రి మండలి అభిప్రాయపడుతున్నారు. అదికాదు. గవర్నరున బాగా గౌరవిస్తున్నాము. ప్రజల చిక్కులను మంత్రి మండలిద్వారా వారి దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉన్నది. వారిని టూర్సుకు రమ్మనండి. మమ్ములను పిలవమనండి. ప్రజల కష్టాలు చెబుతాము. అందుకొరకు tours arrange చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమలపేట) : అధ్యక్షా, డిమాండ్స్ అన్నీ పాస్ అయినవి. ఆ డిమాండ్లద్వారా పాస్ అయిన డబ్బును గవర్నమెంటువారు ఖర్చుచేయటానికి అనుజ్ఞ వేడుతూ, ఈబిల్లు తేబడింది. కాబట్టి ఈబిల్లును గురించి ఎవరికి భేదాభిప్రాయం ఉండటానికి ఆవశ్యకత లేదు, అపోజిషన్‌వారుకూడ దీనిని ఆమోదించవలసిందే. ఈబిల్లు ఆమోదించబడకపోతే, గవర్నమెంటు స్తంభించిపోతుంది. కాబట్టి ఈ బిల్లునుగురించి నాకు ఏవిధమైన ఆక్షేపణలేదు. బడ్జెట్ జనరల్ డిస్కషన్‌లో నేనుమాట్లాడే అవకాశం కలగలేదు. అందుచేత, మీరు అనుజ్ఞ ఇస్తే బడ్జెటు గురించి కొన్ని విషయాలు తెలియజేస్తాను. ఈ బడ్జెట్ సర్‌ప్లస్ ఐనందుకు సంతోషమే. సర్‌ప్లస్ ఎంతవరకు నాకు సంతోషమంటే,— ఈ దినము కూడ మనపాపం మన సంచితానికి చేరలేదు. అంతవరకు సంతోషమే. ఇదివరకు ఉన్నదేమో ఉన్నది. ఈ సంవత్సరంకూడ డెఫిసిట్ చేసి, ఉన్న డెఫిసిట్‌ను ఇంకా ఎక్కువ చేయనందుకు సంతోషమే గాని, ఈ సర్‌ప్లస్ బడ్జెట్ అంటే ఇకమీద మనకు ఏవిధమైన అప్పులు లేవనిగాని, డెఫిసిట్ లేదనికాని, అనుకోటానికి సాధ్యంకాకుండా ఉన్నది. 1957-58 లో సెకండ్ ఫైనాన్స్ కమీషన్‌ద్వారా ఐదు కోట్ల చిల్లర, రూపాయలు మనకు వచ్చినవి అన్నది అందరికీ తెలిసిన విషయమే. అందువల్ల 1957-58 లో కొంతవరకు మనకు సేవింగ్స్ వచ్చింది. 1958-59 లో ఏడుకోట్ల చిల్లర, రూపాయలు మనకు ఆ కమీషన్‌ద్వారానే వస్తుందని అంచనా. అందువల్ల 1958-59 లో మనకు కొంతవరకు మిగులు ఏర్పడింది. లెక్ఖలనుబట్టి, మనయొక్క నిజమైన పరిస్థితి ఏమిటంటే,—11 కోట్ల చిల్లర, రూపాయలు మైనస్ బ్యాలెన్స్‌తో 1958-59 వ సంవత్సరం ఆరంభమవుతుంది. ఈ మైనస్ బ్యాలెన్స్ ఈ సంవత్సరం అంతమయ్యేసరికి 11½ కోట్లవరకు పెరుగుతుంది. కాబట్టి ఈసంవత్సరం ఆరంభంలో మైనస్, అంతంలో

మైనెస్ ఉంటున్నది. ఈ మైనెస్ ఎట్లా వచ్చింది అన్నది మనం లెక్కలు చూసు కొంటే, 1954-55 లో 5 ముక్కాలు కోటి, డెఫిసిట్ ఉన్నది. 1955-56 లో సుమారు 7 కోట్ల రూపాయల డెఫిసిట్ ఉన్నది. 1956-57, 1957-58 సం వత్సరాలలో మనకు కొంతవరకు మిగులు వచ్చినది. కాబట్టి ఈ సంవత్సరాలలో (1954-55, 1955-56) డెఫిసిట్ ఉన్న ఈ 11 కోట్ల రూపాయలు ఇప్పటి వరకు అట్లాగే డెఫిసిట్‌గా ఉన్నది. ఈ డెఫిసిట్ ఈ సంవత్సరాంతంలో ఇంకా పెరుగుతుందిగాని తగ్గటంలేదు. ఈ సంవత్సరాంతానికి డెఫిసిట్ 11 కోట్ల, 74 లక్షల రూపాయలు అవుతుంది. వేస్ అండ్ మీన్స్ పొజిషన్‌లో మనకు ఇంత మైనెస్ బ్యాలెన్స్ ఉన్నప్పుడు, దీనిని ఎట్లా పూడ్చుకోగలరని నేను ఆనాడు (నాకు అవకాశం ఉంటే, బడ్జెట్ చర్చలలో) అడగదలచుకొన్నాను. దానికి మంత్రిగారు సమాధానం ఇస్తూ, తెలంగాణాకు సంబంధించిన స్టాక్స్ ఏవో ఉన్నవని, వాటిని అమ్మివేసి ఈ అప్పు తీర్చేయవచ్చునని చెప్పారు. కాని, ఈ తెలంగాణా డబ్బు మనం వాడటానికి వీలులేదు. అన్నది అందరికి తెలిసిన విష యమే. ఆ ప్రకారం చేసినా, అదికూడ అప్పే అవుతుంది. ఎప్పటికైనా ఈ డబ్బు మనము తెలంగాణావారికి ఇవ్వవలసిందే కాబట్టి అది అప్పుగానేఉంటుంది గాని, అప్పు తీరినట్లు కాదు.

మనం 1958-59 సంవత్సరానికి 30 కోట్లు ప్రణాళిక (ప్లాన్‌క్రింద) ఖర్చుపెట్టాలని ఏర్పాటుచేసిఉన్నారు. అందులో సెంట్రల్ గవర్నమెంట్‌నుంచి వచ్చే మొత్తం కాకుండా, మన వాటా ప్రకారం 12 కోట్ల రూపాయలు మనం ఎచ్చటనుంచి అయినా సంపాదించవలసిఉంటుంది. కాబట్టి మన అప్పు తీరటానికి 11 కోట్ల రూపాయలు, 58-59 వ సంవత్సరంలో ప్లాన్ అమలు జరపటానికి 12 కోట్ల రూపాయలు, మొత్తం 23 కోట్ల రూపాయలు మనకు కావలసిఉన్నది. అంత డబ్బు మనం ఎట్లా సంపాదించగలమన్నది ఒక ముఖ్య మైన సమస్య. ఈ డబ్బు సంపాదించటానికి గవర్నమెంట్‌వారు ఏమి చేయ దలచుకొన్నారు ? ఈ 23 కోట్లరూపాయలు సంపాదించటానికి ఏమి పన్నులు వేయబోతున్నారు ? ఈ డబ్బు సంపాదించటానికి ఏమి తలబెట్టబోతున్నారు ? అనేటటువంటిది ముఖ్యమైన సమస్య. ఇది చాలా ప్రధానమైన సమస్య. దీనిని గురించి గవర్నమెంట్‌వారు వెంటనే ఆలోచించవలసిఉన్నది. ఇదివరకు ఫైనాన్స్ మినిష్టర్‌గారు కొత్త పన్నులు వేయటంలేదని చెప్పారు. కాని కొత్త పన్నులు వేయకుండా, ఇన్ని కోట్ల రూపాయలు ఎట్లా సంపాదించి మన అప్పులు తీర్చి, మన ప్లాన్ అమలుజరుపుతారో బోధపడదు. ఈ డబ్బు సంపాదించటానికి మనం పన్నులు వేయాలి. పన్నులు వేయకుండా యీ డబ్బు సంపాదించలేము. ఇప్పుడు పన్నులు వేయుట కూడ సాధ్యముకాదు. ఇప్పుడు ప్రజలు పన్నుల

భారంతో నలిగిపోతున్నారు. పన్నుల భారం చాలా ఎక్కువగా ఉన్నదని అందరకూ తెలుసు. ఇటువంటి సందర్భంలో 1958-59 వ సంవత్సరంలో మనకు కావలసిన ప్రణాళిక అమలు జరగాలంటే, ఇన్ని కోట్ల రూపాయలు ఎట్లా సంపాదించవలెను అన్నది చాలా ప్రధానమైన విషయము. నేను ఇటీవల ఫైనాన్స్ మినిష్టర్ గారికి చెప్పాను. పన్నులు వేయకుండా, డబ్బు సంపాదించే మార్గం ఉంటే ఆలోచించండని చెప్పాను. దానికి వారు సమాధానం చెబుతూ, పన్నులు వేయకుండా డబ్బు సంపాదించాలంటే నాసిక్ ప్రెస్‌లో నోట్లు అచ్చు వేయాలి తప్ప ఇతర మార్గం లేదని అన్నారు. ఇంకో మార్గం ఉన్నదని నేను చెబుతున్నాను. మన ప్రతిష్ఠ మనం చూసుకోకుండా ఉండి, ఉన్న పరిస్థితులు గమనించి, ప్రజలమీద పన్నుల భారం వేయకుండా డబ్బు సంపాదించటానికి ఒకటే మార్గం నాకు తెలుసు. అది ఏమిటంటే, ప్రొహిబిషన్ తీసివేయటము. ప్రొహిబిషన్ లేనందువల్ల తెలంగాణాలో సుమారు ఆరుకోట్లు ఆదాయం వస్తున్నది. దాని ప్రకారం చూస్తే, ఆంధ్రప్రాంతంలో ప్రొహిబిషన్ తీసివేస్తే ఇంకా జాస్తీగా ఆదాయం వస్తుంది. 12 కోట్లు రావచ్చును, 20 కోట్లు రావచ్చును. ఈ విధంగా ఎందుకు చేయకూడదని అడుగుతున్నాను.

మన రాష్ట్రంలోనే ఒక భాగంలో ప్రొహిబిషన్ లేదు. రాష్ట్రంలో ఒక భాగంలో ప్రొహిబిషన్ లేకుండా, ఇంకో భాగంలో ప్రొహిబిషను ఉండటంవల్ల ఇప్పుడు నీతి పెరుగుతోందా? న్యాయం పెరుగుతోందా? ఖర్చు తగ్గుతోందా? ఏవిధంగా అది మనకు సహకారంగా ఉన్నది అనేది గవర్నమెంటువారు బాగా ఆలోచించవలసి ఉన్నది. డబ్బు సంపాదించటానికి ఇంకా ఏదైనా మార్గంఉంటే, నేనుకూడ ప్రొహిబిషన్ తీసివేయమని అనను. ప్రజలు త్రాగాలనే ఉద్దేశం కలవాడిని కాను. గాని మనం ఇన్ని కోట్ల రూపాయలు ఏవిధంగా సంపాదించగలము? మన రాష్ట్రంఅంతటా ప్రొహిబిషను ఉన్నదా? ఢిల్లీలో ప్రొహిబిషను ఉన్నదా? మన ప్రక్కనఉన్న మైసూర్ రాష్ట్రంలో ప్రొహిబిషన్ ఉన్నదా? మన రాష్ట్రంలోనే సగభాగంలో ప్రొహిబిషను ఉన్నదా? ఈ పరిస్థితులు మనం గమనించకుండా ఊరికే ప్రతిష్టకోసంచూస్తే, ఇన్ని కోట్ల రూపాయలు మనకు ఎట్లా వస్తాయి? కాబట్టి నా మనవి ఏమిటంటే, మన సెంట్రల్ గవర్నమెంటు ఏ దినం అయితే దేశం అంతటా ప్రొహిబిషన్ పెట్టాలని తీర్మానం చేస్తుందో, అప్పుడే మన రాష్ట్రంలోకూడ ప్రొహిబిషను పెడదాము. కాబట్టి ఒక పది సంవత్సరాలవరకు ప్రొహిబిషను తీసివేస్తే మంచిదని నా అభిప్రాయము. తెలంగాణాలో ప్రొహిబిషను ఎందుకు పెట్టలేదు అనేదానికి ఇదివరకు ఒక మంత్రిగారు సమాధానం చెబుతూ "తెలంగాణా సభ్యులు ప్రొహిబిషను పెట్టమంటే, పెడతాము లేకపోతే లేదు" అని అన్నారు. శంఖంలో పోసిన తీర్థంలాగా, వారు

చెబితే పనికివచ్చేది మేము చెబితే పనికిరాదా? ప్రొహిబిషను లేకపోవటం తప్పు అయిన విషయం అయితే తెలంగాణా సభ్యులకు చెప్పండి. "ఇది పనికిరాదు; ఇది దేశానికి చెడ్డది; ఇది దేశానికి అరిష్టం: కాబట్టి మీరుకూడ ప్రొహిబిషను పెట్టుకోండి" అని వారికికూడా చెప్పండి. ప్రభుత్వంవారు ఆవిధంగా చెప్పక పోవటానికి కారణం, ప్రభుత్వానికి డబ్బు కావాలి. వారుచెబితే తీసివేస్తామని ఊరికే చెప్పటం జరుగుతున్నది. ఎందుకంటే మనకు డబ్బు అవసరం. అందువల్ల తెలంగాణాలో ప్రొహిబిషను తీసివేస్తే మనపని జరగదు. కాబట్టి, ప్రొహిబిషన్ తెలంగాణాలో పెట్టే ఉద్దేశంలేదు అని చెప్పే అభిప్రాయము కనబడుతోంది. ప్రొహిబిషనువల్ల స్త్రీలు చాలా సుఖపడుతున్నారని అంటున్నారు. స్త్రీలు ప్రొహిబిషను కావాలంటున్నారో లేదో వాళ్ళను అడగండని అంటున్నారు. ప్రొహిబిషను పెట్టినతర్వాత స్త్రీలు సుఖపడుతున్నారా? త్రాగేవారు త్రాగ కుండా ఉన్నారా? అంటే లేదు. ఇళ్ళల్లో అల్లకల్లోలాలు జరుగుతూనే ఉన్నవి. ముందుకంటే జాస్తీగానే జరుగుతున్నవి. పనికిరానటువంటి, విషప్రాయమై నటువంటి సారాయి త్రాగి ముందుకంటే, ఇప్పుడుకూడ విశేషంగా తందనాలు ఆడి బాధలు పడుతూనే ఉన్నారు. అది పబ్లిక్‌గా జరగటంలేదు గాని ఇళ్ళల్లో జరుగుతోంది. కాబట్టి మనము స్త్రీలకు ఏ విధంగా మేలు కలిగించినాము అన్నది ఆలోచించాలి. ఇంకో విషయం చెబుతున్నారు. ఈ విధంగా బీదల నుండి డబ్బు తీసుకొని ఇతర విధాల ఉపయోగించకూడదు అని అంటున్నారు. మనం ఇప్పుడు చేస్తున్న ప్రణాళిక ఎవరికోసం? ప్రణాళిక గ్రామాల అభివృద్ధికి అమలు జరపాలని చెబుతున్నాం. గ్రామాలకోసం ప్రణాళిక వేస్తున్నాము. ఈ విధంగా గ్రామాలు బాగుంటే, ఎవరు బాగుపడతారు? బీదలు బాగు పడతారా, మహారాజులు బాగుపడతారా, అని అడుగుతున్నాను. కాబట్టి వాళ్ళదగ్గరనుండి డబ్బు తీసుకొంటే ఏమి తప్పు? కాబట్టి, ఏవిధంగా ఆలోచించినా, ఇతరమైన పన్నులభారము లేకుండా, మనం డబ్బు సంపా దించటానికి ఇది ఇక్కటే మార్గమని నాకు తోస్తోంది. దీనికి అడ్డము వస్తుంది ఒకటే. అదే ప్రతిష్ఠ. మన ఆర్థికమంత్రిగారి జిల్లా అయిన నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటీలో యీవిధంగా తీర్మానంచేశారని విన్నాను. ఒరిస్సాలోకూడ ఆ అభిప్రాయం ఉంది. పైన కూర్చున్నవాళ్ళ నిర్బంధంచేత, వారు ఖచ్చితంగా చెప్పటానికి సాధ్యంకాకుండా ఉన్నది. కాబట్టి మన స్టేట్ గవర్నమెంట్ కొంత కాలమైనా యీ ప్రొహిబిషన్ పోస్ట్‌పోన్‌చేస్తే యీ బాధలు తగ్గుతాయని నా మనవి. అయితే, నేను ఏదో చెబుతున్నానుగాని, ఇది గవర్నమెంట్‌కు ఎక్కదని నాకు తెలుసు. రామాయణంలో ఒక శ్లోకం ఉన్నది. అది చెప్పి ముగిస్తాను.

"సులభా పురుషా రాజన్ సతతం ప్రియవాదినః
అప్రియస్యతు పథ్యస్య వక్తా శ్రోతాచ దుర్లభః"

మంచిగా మన మనసుకు సంతోషం కలిగించే వాక్యాలు చెప్పేవారు అనేకులు ఉంటారు. మనం ఏది చెప్పినా "సరే-సరే" అంటూఁడేవారు అనేక మంది ఉంటారు. కాని, అప్రియమైనాకూడ సత్యమైన వాక్యం చెప్పేవాడు అరుదు. వినేవాడు అంతకన్నా అరుదు - అని అందురు. కనుక నేను ధైర్యంచేసి నేను యీదినం కాంగ్రెసువాడిని అయినాకూడ—చెబుతున్నాను. ప్రొహిబిషన్ తీసివేయండి. అది ప్రియమైన వాక్యం. సత్యమైన వాక్యం. అది ప్రభుత్వం వారికి అప్రియంగా ఉండవచ్చు. వింటే వినండి, లేకపోతేలేదు. నా ధర్మం నేను నెరవేర్చాను. కాబట్టి, యీ విషయాన్ని మన గవర్నమెంట్ వారు తప్పకుండా గమనించి, యీ ప్రొహిబిషన్ తీసివేస్తే మనకు ఉండే బాధ తొలగిపోతుంది; మన కార్యక్రమాలన్నీ సక్రమంగా జరుపుకోవచ్చును అని నేను మనవి చేస్తున్నాను.

తరువాత ఇంకొక విషయము ఉన్నది. ఎస్టేట్లు ఉన్న చిత్తూరు, విశాఖ పట్టణము జిల్లాలలో పెద్దపెద్ద major ప్రాజెక్టులు ఏవీలేవు.

మిస్టర్ స్పీకర్ : వారి యొక్క discipline కు లోబడనటువంటి కాంగ్రెసువారు మీరు. Discipline కు లోబడే కాంగ్రెసువారు, వారు.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు : అవునండి, అంతే భేదమండి. ఆ భేదము ఏమిటో నాకు తెలుసును. అలాంటి భేదము ఉందిగనుకనే మీరందరు చేరి కేంద్ర ప్రభుత్వానికి యీ ప్రభుత్వానికి యీ మార్గమున పోతేతప్ప దీనికి వేరు మార్గము లేదని నచ్చచెప్పండి. High Command ను కూడ ఒప్పించే చేయండి. అని చెబుతున్నాను గాని, వారిని ధిక్కరించి చేయమని నేను చెప్పడములేదు. అంతవరకు నాకు తెలుసును. నేను వారి discipline లో లేకపోయినప్పటికినీ, discipline అంటే ఏమిటో నాకు బాగా తెలుసును గనుక, ఆ discipline ను అనుసరించే చేయండి అని అంటున్నాను.

ఇప్పుడు చిత్తూరు జిల్లాలో గాని, విశాఖపట్టణము జిల్లాలో గాని పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఏవీ లేవు. అక్కడ irrigation బాగా జరగటానికి చిన్నచిన్న ప్రాజెక్టులు అయినా కట్టితే బాగాఉంటుంది. ఇప్పుడు planning లెక్కలు చూస్తే, ఇచ్చిన 30 కోట్లలోను 16 కోట్ల చిల్లర capital క్రిందనే ఖర్చు అవుతున్నది. నాగార్జునసాగర్, తుంగభద్రప్రాజెక్టులను Irrigation, Multipurpose Irrigation, Civil Works, Electricity వంటి అన్ని పద్దుల క్రింద చేరి 16.97 కోట్లలో, ఎంతో ఖర్చుచేస్తున్నారు. మిగతా సొమ్ము అంతా ఇతర కార్యాలకు

ఏర్పాటు అవుతున్నది. ఇందులో అన్ని కార్యక్రమాలు కూడ జరుపుతారో, లేదో తెలియదు. కాని Estates ఉన్నటువంటి జిల్లాలలో చిన్న చిన్న Minor Irrigation Schemes కు కావలసిన డబ్బు విశేషముగ ఖర్చు చేయడము లేదు గనుక, ఈ బడ్జెటు యింతటితో అంతము కాదు గనుక, ఇంకా సప్లిమెంటరీ డిమాండ్లు వగైరాలు వస్తూనే ఉంటాయి గనుక, సప్లిమెంటరీ డిమాండ్లలో నైనా Minor Irrigation Schemes ను చేర్చి, వాటికి కావలసిన డబ్బు కేటాయించి, వాటిని అమలుజరిపితే, ఆ జిల్లాలు కొంతవరకు బాగుపడుతాయి. బొత్తిగా మెట్టప్రదేశముగ ఉండే మా చిత్తూరు జిల్లాలో ఈ కార్యక్రమములు చేయించవలసిందిగా కోరుతున్నాను. ప్రస్తుతము ఇదివరకు జమీందార్లు త్రవ్వించిన చెరువులు ఉన్నవి. వాటికి మరమ్మతులు లేక ఎంతో కాలమునుండి శిథిలావస్థలో ఉన్నవి. Minor Irrigation Shemes క్రింద శిథిలమైపోయిన బావుల నైనను బాగుచేయించినట్లయితే, వ్యవసాయమునకు తోడ్పడుతాయి. క్రొత్తగా Irrigation ప్రాజెక్టులు తీసుకునేటప్పుడు ప్రభుత్వము వారికి ఒక నిబంధన అనేది ఉన్నది. ఏమిటంటే, ఏ స్కీము తీసుకున్నప్పటికినీ, అది remunerative enterprise అవునా కాదా, దానికి certain percentage of return వస్తుందా, రాదా? రాకపోతే తీసుకోకూడదు అనే నిబంధన ఒకటి ఉన్నది. అది నిజమే కావచ్చు. కాని విశేషముగ కోట్లకొలది డబ్బు ఖర్చుచేసే చోట్లలో అలాంటి percentage అంతా లెక్కలోనికి తీసుకోవలసి ఉంటుంది. కాని చిన్న చిన్న స్కీములక్రింద ఒకలక్ష, యాభై వేలు, 20 వేలు 30 వేలు. యీమాదిరిగ చిన్న మొత్తములు ఖర్చు చేసేటప్పుడు యిలాంటి percentage of return లెక్కలోకి తీసుకుంటే, అది కేవలము వాణిజ్య పద్ధతిగానే ఉంటుంది. ఆ విధముగ ఆలోచించడము సమంజసము కాదు. ముందు ప్రజలశ్రేయస్సును చూడాలి. మా జిల్లాలో కొన్ని ప్రాంతాలకు మంత్రిగారిని తీసుకుని వెళ్ళి చూపించాను. అప్పుడు వారికి చూపించినది అంతా అరణ్య ప్రాంతము. అక్కడ నివసించే ప్రజలందరు పేదవారు. వారికి ఏలాంటి నీటి పారుదల సౌకర్యాలు లేవు. అలాంటి చోట్లలో సుమారు ఒక లక్ష యాభై వేలు అయినా ఖర్చుచేస్తే వాళ్ళందరికి సౌకర్యము ఏర్పడినట్లు అవుతుంది. ఈ డబ్బుతో అక్కడ ఒక చిన్న డాము నిర్మిస్తే, దానిక్రింద సుమారు నూరు ఎకరాలవరకు సాగు అయ్యే పరిస్థితి ఉంటుంది. దానికి estimates వేశారు. Estimates వేసిన తరువాత, return ఎక్కువగరాదు అని ఆక్షేపణ వచ్చింది. అయితే ప్రభుత్వం చిన్న మొత్తాలను ఖర్చుచేసేటప్పుడు తగినంత return వస్తుందా, రాదా అని ఆలోచించడము సమంజసము కాదు, అక్కడ నీటి సౌకర్యాలు లేకుండ తిండికి బాధపడుతున్న ప్రజల శ్రేయస్సు ముందు చూడాలి. ఇందులో ఏది ముఖ్యమో

చూడాలి. ఆ ప్రాంతములో కేవలము వానమీద ఆధారపడి జీవించే ప్రజలకు ఈ మాత్రము ప్రభుత్వము ఖర్చుచేయకూడదా? ప్రభుత్వానికి return ప్రధానమా, డబ్బు ప్రధానమా? వాళ్ళకు నీటి వసరులు ఏర్పాటుచేస్తే పన్నుల రూపములో ప్రభుత్వం తగినంత వసూలు చేయవచ్చును గదా! ప్రజల సౌకర్యము ప్రధానముగా చూడవలసి ఉంటుంది పూర్వము మహారాజులు ఉన్నప్పుడు వారుచేయించిన గొప్పకార్యాలు యిలాంటివే. వారు డబ్బుకు వెనుదీయలేదు. ప్రజల అవసరాలను ప్రధానంగా గుర్తించి, పెద్దపెద్ద చెరువులు త్రవ్వించారు. వారు లాభమే ప్రధానముగ చూచుకోలేదు. అనాటి చెరువులే యిప్పటివరకు కొద్దో గొప్పో ప్రజలను పోషిస్తున్నవి. బ్రిటిషువారి హయాములో వాటికి మరమ్మతులు చేయించలేదు. ఇప్పటివరకు అలాగే చెడిపోయి ఉన్నవి. ప్రజాస్వామ్య ప్రభుత్వమును యిప్పుడు మనము ఏర్పాటు చేసుకున్నాము. ప్రజల సౌకర్యములే ముందుగా గమనించవలెననే సిద్ధాంతము ఉన్నది గనుక, వీటిని గమనించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మరొక ముఖ్యమైన విషయము. Electricity Department లో కూడ 10% return ఉంటేనేగాని ఏ స్కీముకూడ తీసుకోకూడదు అనే నిబంధన ప్రభుత్వములో ఉన్నది. ప్రతిచోటులోకూడ 10% return రావాలంటే రాదు. కొన్నిచోట్లలో రావచ్చు. కొన్నిచోట్లలో రాకపోవచ్చు ముఖ్యంగా. మెట్ట ప్రాంతాలలో బావులుతప్ప వేరే నీటిసౌకర్యములు ఉండవు. అక్కడ నీరు తోడి పొలములకు ఉపయోగించుకోవాలి. పెద్దపెద్ద Industrial centres ఉన్నచోట్లలోనే, Electricity ఎక్కువగ ఉపయోగిస్తారు. ప్రభుత్వం అక్కడ తగినంత return expect చేయవచ్చు. కాని మెట్టప్రాంతాలలో electricity అంత ఎక్కువగ ఉపయోగించనక్కరలేదు. అలాంటి చోట్లలో ఆదాయము ప్రభుత్వానికి తక్కువే వస్తుందని electricity ని ఇవ్వనంటారా? కేవలము సేద్యముమీదనే ఆధారపడి, చిన్నచిన్న electric motors వగైరాలు పెట్టుకుంటే అలాంటిచోట్లలో 10% అనే percentage ని తగ్గించి, ఏ అయిదు పర్సెంటో, ఆరు పరసెంటో వచ్చేటట్లుగాఉంటే సరిపోతుంది. మా చిత్తూరు జిల్లాలో ప్రాజెక్టులు లేవు. బావులుమాత్రం ఉన్నవి. వర్షముకురిస్తేనే బావులలోకి నీరు వస్తుంది. ఆ నీరుతోడుకుని వ్యవసాయం చేయాలి. వేరేమార్గంలేదు. బాగా వర్షాలుఉంటే నీరు నాలుగు మాసాలు ఉంటే చాలు, ఆ నీరు తోడటానికి ఎద్దులను ఎక్కువ ఖరీదు పెట్టి కొనుక్కొని తోడుకునేబదులు, ఏదైనా electricity తో సరసమైన విధానము ఏర్పాటుచేస్తే, రైతుకు ఎంతో సహాయము చేసినవారమవుతాము. రైతుకు ఖర్చులుకూడ తగ్గుతాయి. ఎద్దులతో నీరు తోడడమంటే ఎక్కువగ ఖర్చు చేయవలసివుంటుంది. అందువల్ల పేదవారుగాఉండి సేద్యముచేసుకుని

జీవించేవారు ఋణబాధతో కష్టపడుతున్నారేగాని, వాళ్ళు కల్లు వగైరాలు త్రాగి డబ్బును దుర్వినియోగము చేస్తారన్నమాట అబద్ధము. ఎవరు కూడ తమ డబ్బును దుర్వినియోగము చేయరు. కాబట్టి నీరుతోడే విధానము సులభముచేస్తే రైతులకు సహాయము చేసినవారమవుతాము. Electricity విషయములో percentage of return అనేది ఎక్కువగ ఆలోచించకుండా percentage ఆ ప్రాంతానికి అనుగుణ్యముగ తగ్గించవలసిందిగా కోరుతున్నాను.

ఇక పోతే, Well Subsidy Scheme క్రింద ప్రభుత్వమువారు క్రొత్తగా ఒక స్కీమును మరల ఏర్పాటు చేశారు. ఎక్కడెక్కడైతే మెట్టప్రాంతాలుగా ఉన్నవో అక్కడనే యీ స్కీమును అమలుజరపవలసిందిగా కేంద్ర ప్రభుత్వము వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించినట్లుగా తెలుస్తున్నది. అలాంటప్పుడు మా చిత్తూరు జిల్లాలో పడమటిభాగమే కాకుండా జిల్లా అంతా మెట్ట ప్రాంతమే. అక్కడ 70 బావులను ప్రభుత్వం శాంక్షను చేసినట్లుగా తెలుస్తున్నది. అవి త్వరలో జిల్లా మొత్తానికి అమలుజరపవలసిందిగా కోరుతున్నాను.

Prohibition విషయములో ఇంకొక ముఖ్యమైన విషయము గమనించవలసి ఉన్నది. మన రాష్ట్రములో Tax on land విధిస్తున్నారు. ఇది ఉండకూడదు అనే నా అభిప్రాయము. ఇది చాలా అక్రమమైనది. ఈ దేశములో Income tax మూడు వేలు, నాలుగు వేలు కట్టవలసినవారు కట్టకుండా తప్పించుకుంటున్నారు. బస్తీలలో పెద్ద పెద్ద ఉద్యోగస్థులు చాలా మంది మూడువేలు, నాలుగు వేలు సంపాదిస్తున్నారు. వారికి ఏలాంటి tax లేదు. బస్తీలలో ఉండేవారికే అన్ని సౌకర్యాలు ఉంటున్నవి. మంచి రోడ్డు సౌకర్యాలు వారికే. Electircity వారికే. ఏలాంటి tax కూడ కట్టకుండా అన్ని సౌకర్యాలు బస్తీలలోవారు అనుభవిస్తున్నారు. అలాంటివారికి tax జాస్తిగ వేసి వసూలు చేయాలి. గ్రామీణ ప్రాంతాలలో ఏ సౌకర్యాలు లేవు. రోడ్లులేవు. Electircity లేదు. అక్కడవారు అన్నివిధాలా బాధపడుతున్నారు. ఈ విధముగ బాధపడేవారిమీద ఎన్నో విధములుగ tax లు వేసి వసూలు చేస్తున్నారు. నిజముగ ఏదైనా relief అనేది ఉండాలి అంటే గ్రామీణ ప్రజలకే అలాంటి relief యివ్వాలి గాని, బాగా కావలసినన్ని సౌకర్యములు అనుభవిస్తున్న పట్టణవాసులను వదిలి పెట్టరాదు. సౌకర్యాలు లేనివారిమీద పన్నులు వేసి బాధించడము న్యాయముకాదు. గ్రామీణ ప్రజలు చాలమంది పేదవారుగానే ఉన్నారు. వారికిగూడ బస్తీలతోపాటు సౌకర్యాలు కలుగ జేయాలంటే సర్వసాధారణముగ ఒక శతాబ్దము అయినా పట్టుతుంది. ఇలాంటి పేదవారిమీద tax వేయడము అన్యాయము. ఇంకను పెద్దపెద్ద రైతులు, భూస్వాముల

మీద Land Tax, Income Tax వేయండి. పేదవారిని విడిచిపెట్టండి. అది న్యాయముగ ఉంటుంది. పేదవాళ్ళకు వ్యవసాయములో వచ్చే ఆదాయము వారి కుటుంబ ఖర్చులకే సరిపోకుండా ఉంటూంటే, వారిమీద tax వేయడము న్యాయముకాదు. ఈ విధానము మార్చాలని అంటున్నాను. Prohibition తీసి వేయడము మంచిది గనుక దీని విషయములో కేంద్ర ప్రభుత్వాన్ని గూడ సంప్రదించి, దీనిని తీసివేయమని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు (నరసీపట్నం-జనరల్): అధ్యక్షా, ఈ దినము మన ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు Appropriation Bill ప్రతిపాదించారు. దీనిని నేను హృదయపూర్వకముగ బలపరుస్తున్నాను. వారు మన మధ్యనుండి వెళ్లుతున్నందుకు ఒకవిధముగ విచారపడుతున్నాను. వారు పై స్థాయిలోనికి వెళ్ళుతున్నందుకు ఇంకొక విధముగ సంతోషపడుతున్నాను. గోపాలరెడ్డిగారు మనకు చాలా ముఖ్యుడు. పెద్దలు. శ్రీమంతులు. వారు మన తరపున ఆర్థికమంత్రిగా చాలాకాలము పనిచేశారు. ఆంధ్రలో ఉండగా ముఖ్య మంత్రిగా ఉన్నారు. మన అందరి క్షేమము కొరకు కృషి చేస్తూ రాష్ట్ర పరిపాలన బాగుగసాగింపజేశారు. వారి హుందాకు, వారి దర్జాకు, వారి ఔన్నత్యానికి తగినట్లుగా వారు ఢిల్లీ ప్రభుత్వములో పై స్థాయికి పోవడము మన అందరి క్షేమముకొరకేనని అంటున్నాను. వారికి యిలాంటి అవకాశము కలిగినందుకు నాకు చాలా సంతోషముగ నున్నది.

మిస్టర్ స్పీకర్ : క్షేమము కోసమా, క్షామము కోసమా !

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు : క్షామము కాదండి. క్షేమమేనండి. మన క్షేమం కొరకే వారు వెళ్ళుతున్నారు. మన ఆంధ్రుల తరపున వారికి యీ అవకాశము కలిగినందులకు వారికి సకల ఆయురారోగ్యములు కలుగ జేయవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఈ నాడు వారు ప్రతిపాదించిన Appropriation Bill ను గురించి నేను కొన్ని ముఖ్యమైన విషయములు ప్రభుత్వమువారి దృష్టికి తెస్తున్నాను. ముఖ్యంగా P. W. D. Electricity Departments ను రెండింటినీగూడ మన జె. వి. నరసింగరావుగారు చూస్తున్నారు. మనకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుంచికూడ వారు యీ రెండు శాఖలను నిర్వహిస్తున్నారు. గంటావారి కొత్తగూడెం స్కీము సుమారు అరవై లక్షలకు శాంక్షను అయి, investigation కూడ పూర్తి అయింది. అదిజరిగి ఇప్పటికి దాదాపు సంవత్సరముపైగా అయింది. దీనికిసంబంధించిన రికార్డు కలెక్టరు వద్దనుంచి Executive Engineer కు, తరువాత అక్కడినుంచి Superintending Engineer వద్దకు 1½ సంవత్సరముక్రింద వెళ్ళినది. ఈస్కీము

ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలములో పూర్తిచేయవలసినటువంటిది. దాదాపు 7% వరకు income రావటానికి అవకాశము ఉన్నటువంటి స్కీములు రాష్ట్ర ప్రభుత్వమునుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపటానికి అవకాశములేక పోతే, యీ స్కీము యీ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలములో అమలులోకి వస్తుందా, రాదా, అనే అనుమానము నాకు కలుగుతున్నది. ఇది Medium Projects లో చేర్చబడినది. మా విశాఖపట్టణము జిల్లాలో పెద్ద ప్రాజెక్టులకు అవకాశము లేకపోయినా, కనీసము యిలాంటి ముఖ్యమైన చిన్న ప్రాజెక్టు అయినా త్వరలో వచ్చేటట్టుగా చేస్తారని ఆశిస్తున్నాను.

విశాఖపట్నం జిల్లాకు మాచ్‌ఖండ్ ప్రాజెక్టునుంచి విద్యుచ్ఛక్తి వస్తున్నది. ఇప్పుడు సీలేరు ప్రాజెక్టును కూడా నిర్మించడానికి సిద్ధంగా ఉన్నారు. మా నర్సిపట్నం తాలూకా Head quarters. దానికి ఇన్నాళ్ళకు అవకాశం కలుగ జేశారు. మా తాలూకాలో మూడు బ్లాకులు ఉన్నాయి. ఆ బ్లాకులలోని ఒక్క గ్రామానికైనా విద్యుచ్ఛక్తి ఇవ్వకపోవడం చాలా విచారకమైన విషయం. 1948 వ సంవత్సరం నుంచి Rural Welfare Scheme లలో ఉరట్ల బ్లాకు చాలా ప్రాముఖ్యత చెందినది. ఈమధ్య శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు విశాఖపట్నం జిల్లాలోని N. E. S. Blocks, C. D. Blocks చూచుటకు వచ్చారు. కాని ఒక్క పెందుర్తి బ్లాకును మాత్రమే చూచారు. దానివిషయమై వారు మాట్లాడారు. అందులకు నేను వారిని అభినందిస్తున్నాను. కాని, మా జిల్లాలోని అన్ని బ్లాకులను వారు చూడడానికి అవకాశం కలుగజేయక పోవుట వలన నేను విచారిస్తున్నాను. అన్ని బ్లాకులనూ చూడవలసినదని నేను వారిని చాలాసార్లు కోరినాను. అక్కడ కమ్యూనిస్టు సోదరులు, మరికొంతమంది తదితరులుకూడా అనేకవిధాలుగా విమర్శించడంతప్ప పనిజరుగుతున్న విశాఖపట్నం జిల్లాలో ఏవిధంగా జరుగుతున్నదో పరిశీలించుటలేదు. వారంతా ఒకసారి వచ్చి చూచి, మళ్ళీ అసెంబ్లీ సమావేశమైనప్పుడు వాటినిగురించి సెలవిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నేను వచ్చి, చూచి, ఎట్లా వున్నదో చెబుతాను.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు : చాలా సంతోషం. తప్పకుండా, దయయుంచి చూడాలని కోరుతున్నాను. ఇదివరకు అనేకసార్లు వారిని కోరియున్నాను. ఇప్పుడు కోరుతున్నాను. ఇకముందు కూడా కోరుతాను.

ఉరట్ల బ్లాకులోని 5 గ్రామాలనుగురించి ఎన్నోమారులు investigation పూర్తి అయి కూడా రికార్డులు Engineer ల దగ్గరనే ఉండిపోతున్నాయి.

Superintending Engineer, Chief Engineer ల దగ్గరనుంచి ఆ కాగితాలు ప్రభుత్వానికి రావడంలేదు. తృప్తిగా, చాలా బాగా పనిజరుగుతున్న బ్లాకులకు విద్యుచ్ఛక్తి ఇవ్వకపోవడం అనేది చాలా అన్యాయమైన విషయం. కాబట్టి ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకొని వెంటనే విద్యుచ్ఛక్తి నివ్వడానికి కృషిచేయాలని కోరుతున్నాను. ఆ బ్లాకులో 10 మైళ్ళ పొడవున వరాహనది ప్రవహించుచున్నది. వ్యవసాయానికి ముఖ్యావసరమైనది నీరు. అక్కడి నూతులనుంచి విద్యుచ్ఛక్తి సహాయంతో వ్యవసాయానికి నీరు సప్లయి చేయవచ్చును అటువంటి బ్లాకులో విద్యుచ్ఛక్తి లేకపోవడం విచారకరం.

హరిజనులకు, ఇండ్ల స్థలాలు ఇచ్చేసందర్భంలో ఇంతవరకూ నా నియోజకవర్గంలో వేయి ఇండ్లకు స్థలాలు ఇచ్చారు. అందులో 30 మాత్రమే Housing Scheme క్రిందికి తీసుకున్నారు. వేయి ఇండ్లకు స్థలాలిచ్చినప్పుడు 30 మాత్రమే Housing Scheme క్రింద తీసుకోవడం న్యాయంకాదు. ప్రత్యేకంగా ఉరట్ల బ్లాకులో 200 ఇండ్లకు స్థలాలు ఇచ్చారు. ఆ స్థలాలను Housing Scheme క్రిందకు తీసుకోవాలని మా జిల్లా కలెక్టరుగారు కూడా recommend చేశారు. మేము డబ్బు ఖర్చుచేయలేమనే ఉద్దేశంతో దానిని centre కు refer చేసినట్లు కొంతమంది చెబుతున్నారు. కాని, నాకు details తెలియవు. 200 ఇళ్ళకు క్రిందటి సంవత్సరం యివ్వలేకపోయినా, 1958-59 లో అయినా వాటిని Housing Scheme లో చేర్చాలని కోరుతున్నాను.

భూసంస్కరణల విషయమై "పేపర్లలో ఇలావుంది, పార్టీలో అలా మాట్లాడుకుంటున్నారు" అని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు భోగట్టాలుగా చెప్పారు. రూ॥లు 5,400 నికరాదాయం వచ్చే భూమి ఇస్తున్నారని, దానికి 13 వేలు అయిపోతుందనీ వారు చాలా బాధగా సెలవిచ్చారు. అదేరీతిగా యింకా చాలామంది సోదరులు మాట్లాడుతున్నారు. మొన్న నేను రెవిన్యూ డిమాండు మీద మాట్లాడినదానిపై రెవిన్యూ మంత్రిగారు "ఇప్పుడు మంత్రులు వెయ్యి రూపాయల జీతం తీసుకుంటున్నారంటే, ఎప్పుడు జోలెత్తుకుంటామో, ఎప్పుడు బజారులో తిరుగుతామో, ఎప్పుడు ముష్టి ఎత్తుకుంటామో తెలియదు" అని సమాధానం ఇచ్చారు. అట్లా అనడం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. మీరే శాశ్వతంగా మంత్రులుగా ఉంటారనుకోవడం పొరపాటు. మంత్రివర్గంలో అనేకమార్పులు కలుగవచ్చు. కాంగ్రెసు పాలనలో రాజ్యాంగం నడుస్తున్న ఈ రోజులలో మంత్రులు మారక తప్పదు. అందుచేత నేను వారి శ్రేయస్సును ఆలోచించే మాట్లాడినానని శ్రీ కళా వెంకటరావుగారికి ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. వెంకటరావుగారు, గోపాలరెడ్డిగారు... మీరే ఎప్పుడూ మంత్రులుగా ఉండిపోతారు, వీరికే ఎక్కువగా జీతాలు ముట్టుతున్నాయి.

మిగిలినవారికి అవకాశం దొరకుట లేదనే ఉద్దేశ్యంతో నేను చెప్పలేదని మరొక సారి మనవిచేస్తున్నాను.

తోటలను మినహాయిస్తామని వీరు, మినహాయించకూడదని వారు, చెబుతున్నారు. తోటల విషయంలో అనుభవం ఉన్నవారు మాత్రమే వాటినిగురించి చెప్పాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఉదాహరణకు మామిడితోటే తీసుకుందాము. రోజూ నీరుపోయాలి. నీరుపోసి పెంచితేగాని, మామిడితోట బ్రతకదు. 10 సంవత్సరములకు గాని అది కాపుకురాదు. ఆ తరువాత క్రమేపీ 10,15 సంవత్సరములకు మంచి కాపుకు వస్తుంది. మళ్ళీ 15,20 సంవత్సరములు అయ్యేటప్పటికల్లా, పుల్ల విరిగిపోయి తోట పాడైపోతుంది. అలాంటి స్థితిలో 20 సంవత్సరాల ఆదాయం తీసుకొని వినియోగిస్తున్నారని చెప్పడం ధర్మం కాదు. ఇక, బంజరు భూములున్నాయి. 50 సంవత్సరముల లోపున ఎస్టేటు రైతులు శిసార్లు కౌలుకు తీసుకుని ఎకరానికి నాలుగు అణాల చొప్పున ఇస్తూ గయ్యాళిగా పెడుతున్నారు, ధనవంతులు, పెట్టుబడిదారులు, ఆ భూములను రెట్టింపు శిస్తు యిచ్చి estate అని స్వాధీనం చేసుకొని తోటవేస్తే 50 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ఒకచోట యిట్లనే 50 వేల రూపాయలు ఖర్చు చేసి తోటవేసి 10 సంవత్సరములు అయినది. ఇంతవరకూ ఏమీ రాబడి రాలేదు. ఇక అటువంటి భూములలో మళ్ళీ తోటలు వేయడానికి ఎవరైనా ముందుకు వస్తారా? ఆ భూములు అభివృద్ధి చెందుతాయా? కాబట్టి ప్రభుత్వంవారు పేపర్లలోవచ్చే విమర్శలకు, ప్రతిపక్షమువారు చేసే విమర్శలకు—ఆ భోగట్టాలకూ లొంగకూడదు. మన హిందూదేశానికి వ్యవసాయం వెన్నెముక వంటిది. దేశంలోని అన్ని వర్గాల వారికీ అన్ని అవకాశాలను కలుగజేస్తూ, ఒక్క రైతు వర్గాన్నే నాశనంచేయడం ధర్మంకాదని మనవిచేస్తున్నాను. జమీందారులు పోయారు; ఈనాందారులు పోయారు; ముఖాసాదారులు పోయారు. ఈనాడు హరిజనులను గురించి, చేనేత సంస్థలను గురించి— తదితర అన్ని విషయాలను గురించి చెప్పేవారు ఉన్నారు. కాని రైతులను గురించి చెప్పేవారెవ్వరూ కనిపించుటలేదు. మన ఆంధ్రదేశానికి ముఖ్యమైన వర్గం రైతువర్గము. ఏదో ఎక్కువ పంటలు పండించి యితర రాష్ట్రాలకు పంపిస్తున్నామంటే, అది మనకు భూమి ఎక్కువ ఉండి, అవకాశాలు ఎక్కువ ఉండి కాదని నా అభిప్రాయం. ఎక్కువ పంటలు పండించగలిగిన పెద్దరైతులుండబట్టే, ఎక్కువ పండడానికి అవకాశం ఉన్నదని మనవిచేస్తున్నాను. నాకు యీ అవకాశం యిచ్చిన అధ్యక్షులకు అభివందన లర్పిస్తూ, ఢిల్లీకి వెళ్ళబోతున్న శ్రీ గోపాలరెడ్డిగారిని భగవంతుడు యింకా మంచి అభివృద్ధిలోనికి తీసుకురావాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ పి. వి. రాజేశ్వరరావు : అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రతిపాదించిన బిల్లును నేను హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. తెలంగాణాప్రాంతానికి సంబంధించి మీద్వారా వారికి కొన్ని సూచనలు చేస్తాను తెలంగాణా వెనుకబడ్డ ప్రాంతమనేది నిర్వివాదాంశం. విశాలాంధ్ర ఏర్పడేటప్పుడు ఒక ఉద్యమం బయలుదేరింది. వెనుకబడిన తెలంగాణాను ఎట్లయినా అభివృద్ధికి తేవాలనే అభిప్రాయం ఆనాటి ప్రభుత్వానికి కలిగింది. ఆంధ్రలో విద్యారంగంలో ఉన్న స్థాయి తెలంగాణాలో లేదు. తెలంగాణావారికికూడా విద్యారంగంలో సమానస్థాయికి తీసుకురావాలనే దృష్టితో ప్రతిజిల్లాలోనూ ఒక్కొక్క కాలేజీ ఏర్పాటుచేయబడింది. ఆనాటి హైదరాబాదు ప్రభుత్వం, విశ్వవిద్యాలయంవారు కూడా సానుభూతితో ఆలోచించి, ప్రతిజిల్లాకు ఒక కాలేజీని ఏర్పాటుచేసే అవకాశాన్ని కల్పించారు. ప్రజలుకూడా ఉత్సాహంతో ముందుకువచ్చి డబ్బు ఇచ్చారు. ఏదో, అప్పటి పరిస్థితులనుబట్టి అనుభవంలేని కొంతమంది కాలేజీలను నడిపించడానికి ప్రారంభించారు. వారు కొన్ని కష్టమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. తెలంగాణాలో Primary School గాని, High School గాని—ఏ School అయినాగాని ప్రభుత్వ యాజమాన్యంలోనే నడిచేది. ప్రైవేటు సంస్థలు నడపడం అనేది చాలా కష్టమైన విషయం. వీరికి అనుభవంకూడా తక్కువ. ప్రజలుకూడా దానికి తగిన డబ్బు యిచ్చేస్థితిలో లేరు.

ప్రభుత్వం ప్రోత్సహించి రాయలసీమలో ప్రతిజిల్లాలోనూ ఒక కాలేజీని నిర్వహించినట్లు తెలంగాణాలో కూడా ప్రతి జిల్లాలోనూ ఒక కాలేజీ సక్రమంగా నడిచేటట్లు చూడమని కోరుతున్నాను. ఇక్కడ కాలేజీలకు matching grants ఇస్తున్నారు. లైబ్రరీ గ్రాంట్సుగాని, ఎక్విప్‌మెంటు గ్రాంట్సుగాని, బిల్డింగు గ్రాంట్సుగాని ఇవ్వడంలేదు. ఇవి అన్నీ ఆంధ్రప్రాంతంలో ఇస్తున్నారు. ఎడ్యుకేషన్ డిమాండుపై మాట్లాడుతూ విద్యామంత్రిగారు ఇవి అన్నీ వచ్చే సంవత్సరం నుండి ఇస్తామని చెప్పినారు. కాని ఇంత డబ్బు ఇచ్చినా ఇంత పెద్ద institutions ను నడిపే శక్తి వీరికి ఉన్నదా ? అని ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఈ విషయాలన్నీ ఆలోచించారు. తొందరలోనే సానుభూతితో ఈ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పినారు. అందుకు వారికి ధన్యవాదములు అర్పించుచున్నాను. యూనివర్సిటి కమిషన్‌వారు చెప్పినట్లు కాలేజీలలో three year degree course ను ప్రారంభించారు. P. U. C. కూడా పెట్టినారు. అందువల్ల వారికి ఎక్విప్‌మెంటుకు, బిల్డింగులకు ఎంతోధనం కావాలి. కాబట్టి ఈ విద్యా సంవత్సరంనుండే వారికి lumpsum గా ధన సహాయం చేయవలయునని కోరుతున్నాను.

లెక్చరర్సుకు ఇచ్చు జీతాలను కేంద్రం కొంత, స్టేట్ గవర్నమెంటు కాని, ఆ కాలేజీలను నిర్వహించే సంస్థలుగాని కొంత భరించాలంటున్నారు. రాష్ట్రప్రభుత్వంవారి జీతాల విషయంలో మరికొంత సానుభూతితో చూచి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

ఇక్కడ కాలేజీలను ఏర్పాటు చేయునప్పుడు జిల్లా కలెక్టర్లను అధ్యక్షులుగానో, సభ్యులుగానో హైదరాబాదు ప్రభుత్వం నియమించుచుండెడిది. అందువల్ల వారు డబ్బు వసూలు అయ్యేటట్లు చూచేవారు. కాని ఆంధ్రప్రదేశ్ ఏర్పడినవెంటనే ఒక జి. ఓ. తో ఆ కలెక్టర్సును తీసివేశారు. అందువల్ల వారు ఇప్పుడు ఆ కాలేజీల విషయంలో ఎలాంటి శ్రద్ధ తీసుకొనుటలేదు. అలా తీసివేయుటకు కారణమేమిటో నాకు అర్థంకావడంలేదు. ప్రతి కాలేజీకమిటీలోనూ బాధ్యతగల ఉద్యోగస్థులు ఉండుట చాలా అవసరమని నేను భావిస్తున్నాను.

ఈ మధ్యకొంతమంది స్వార్థపరులు ప్రాంతీయ వాదాన్ని బలపరచేవారు తెలంగాణావారికి అన్యాయాలు జరుగుతున్నవని ప్రచారం చేస్తూ వచ్చారు. ఈ వాదాన్ని ప్రజలలోకి తీసుకువెళ్ళుట మంచిదికాదని నేను భావిస్తున్నాను. ఉద్యోగుల విషయములో అక్కడివారికి, ఇక్కడివారికి మధ్య కొన్ని భేదాభిప్రాయములు ఉండి ఉండవచ్చును. దానిని ప్రభుత్వం గుర్తించి ఈ మధ్యనే ఛీఫ్ సెక్రటరీ అధ్యక్షులుగా ఒక కమిటీని వేసినట్లు పత్రికలలో చూచినాము. అది చాలా ఉచిత పద్ధతే. కాని అందులో ఒక ఛీఫ్ సెక్రటరీ, ఇద్దరు తెలంగాణా సెక్రటరీలు మాత్రమే ఉన్నారు. వీరితోపాటు అనుభవం గల కొంతమంది రిటైర్డు ఉద్యోగులు, ఎన్నుకోబడిన కొంతమంది శాసనసభ్యులు కూడా ఉన్నట్లయితే కొంతవరకు ప్రజల అపోహలు దూరమగుటకు వీలుంటుంది. వారు ప్రజలకు నచ్చచెప్ప గల స్థితిలో ఉంటారు. కాబట్టి ఈ విధంగా హై పవర్ కమిటీని extend చేయాలని నేను మీద్వారా మంత్రివర్గాన్ని కోరుతున్నాను.

విశాలాంధ్ర స్థాపనానంతరం మంత్రిగారికి ఇచ్చిన కాగితం కలెక్టరు దగ్గరకు వచ్చుటకు దాదాపు ఆరు మాసాలు పడుతున్నది. Madras System of Administration కంటే, ఇంతకుముందు హైదరాబాదు రాష్ట్రంలో ఉన్న బాంబే పద్ధతే చాలా బాగుండేది. మంత్రిగారికి ఒక కాగితం ఇస్తే వారం రోజులలోపలనే కలెక్టరు దగ్గరకు వచ్చేది, శాసనసభ్యులు పంపిననూ వాటికి ఎక్నాలెడ్జిమెంట్సు రావడంలేదు. వాటిపై ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియదు. అందువల్ల గందరగోళం లేకుండా office procedure లో కొన్ని మార్పులు తీసుకురావాలని ప్రభుత్వమును కోరుతున్నాను.

Home Department, P. W. D., Excise Department లలో corruption చాలా ఎక్కువై పోయినది. ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా వారు ఏమీ చేయలేని స్థితిలో ఉన్నట్లు కనబడుచున్నది. పోలీసువారు రక్షకభటులు కాక భక్షకభటులుగా తయారైనారు. ఏ గ్రామానికి వెళ్ళినా గొర్రెలు, కోళ్ళు, గుడ్లు తెమ్మని ప్రజలను హింసించుచున్నారు. ముఖ్యంగా పోలీసు డిపార్టుమెంటులోని ఈ అవినీతిని తొలగించాలని మనవిచేయుచున్నాను.

* *Sri V. K. Naik (Sultanbazar):* Mr. Speaker, Sir. I rise to support the Appropriation Bill presented today by our hon. Finance Minister.

It is a fine augury that since the advent of the new State we have converted ourselves from a deficit State to a surplus State. I congratulate the hon. Finance Minister. As I said last year, from borrower's budget, he has now come to a domestic budget wherein he has cut the cloth according to his needs. In public finance one has to see whether he gets at an expenditure or at an income. In the discussions we had last year and in the discussions we were having throughout the Budget Session this year, we have noticed that every hon. Member who spoke either from this side or that side has brought to the notice of the Government that there are pit-falls and shortcomings. Instances have been quoted that in agriculture, in education, in industry—every where and in every sphere—there are shortcomings and pit-falls in the budgetted items. It is here we have to improve upon. As we have seen already, in agriculture there was a figure of Rs. 104 lakhs and the amount spent is only about Rs. 53·33 lakhs. Similararly, in Education in Telangana budget Rs. 47 lakhs have been saved. These are the shortcomings. What do the Government tell us? They tell us that in the administration they are not able to cope up with the demands that have been passed here. We have to tone up administration. Recently, we have seen from the debates in Parliament that a Central Minister has said that there is no co-ordination amongst the departments. To bring about co-ordination, he has suggested a Committee. Similarly, to follow up the decisions of the Assembly here, I suggest that there must be a Standing Committee of five or six M. L. As. with the Secretary as the Convenor, to see that all this co-ordination is brought in time so that there shall be no such complaint hereafter. I would suggest this to the hon. Minister for Finance for consideration. I expect that, as has been suggested in the Parliament and as has been the experience

in other State Legislatures, he would agree that Standing Committee of this type would help the Legislative proceedings and also reduce the burden of the Government, specially of the hon. Ministers.

Sir, coming to the short-falls again, what is the public looking at? They look at the hon. Education Minister to know the policies on education. Did he announce any policy on the matter of education? Did the Government announce any policy on industrial matters—either about private sector or public sector? We have seen in the bilingual State of Bombay, the Education Minister has announced a policy that for children of the ages between 6 to 11 years, there will be compulsory free education. We have not enunciated any such policies, nor have we gone to the stage of enunciation as to what our policies would be hereafter; or according to this policy our expenditure would be so much and we have to bring up our income sources to meet that expenditure. We have already passed some amendments to the Taxation Bill. While speaking on the Demands and also in my last year's budget speech, I said taxes can be taken. But the principles of taxation tell us that while we tax the people we must also give them all the social advantages that are required by them. What is happening here? Many amending bills of taxation have been brought in. One of such Bills is regarding taxation on transport. I said that through this Bill the tax is increased by leaps and bounds Only the other day, a Deputy Minister in the Central Government has said that taxation on transport is such that it should be integrated. He is thinking of bringing uniformity of rates throughout the States and possibly our Government also will co-operate with them when such a policy is enunciated. We think that the burden or incidence of taxaion is only on a section or sector of the people. But it is not so. The objective of taxation is lost when it is shifted to the masses, and therefore it goes against the object of taxation. My main ambition is that taxes should be reasonable. The hon. Finance Minister said that within three or four years he would go upto Rs. 100 crores and that people must be ready to pay the taxes. In other words, he feels that people should be ready for further taxation. Bygone are the days of *laissez faire*. But let us also be told that such and such are the policies of Government regarding Education, regarding Industries, regarding Planning and so on. On the one hand we are told that within three or four months the Government are spending away our revenues and on the other hand we are asked to intensify the Small Savings Scheme.

Lastly, Sir, I congratulate the hon. Finance Minister for having given us a surplus budget on account of the sum of Rs. 4 crores that we got from the Centre. As he is going to the Centre as the

Minister for Economic Affairs in the Ministry of Finance, I wish he gives us some of the benefit of the Finance Commission's recommendations which we have not got here. In his budget speech, the hon. Finance Minister has referred to these recommendations of the Finance Commission. I am sure the hon. Finance Minister will help us in the location of some heavy industries in the State which we are anticipating. Not only that, I think he will help us in bringing about all round prosperity to the State of Andhra Pradesh which has been his cherished ambition all these sixteen months.

Thank you, Sir.

*శ్రీ ఎల్. లక్ష్మణదాస్: అధ్యక్షా, గోపాలరెడ్డిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను సంపూర్ణముగా బలపరుస్తున్నాను. వారు ఆంధ్రదేశమునకు ఎంతో సేవచేశారు. ఈనాడు వారు కేంద్రప్రభుత్వములో మంత్రిగా వెళ్ళటం ఆంధ్ర జాతికే గర్వకారణము. అది ఆంధ్రజాతి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగ పడగలదని ఆశిస్తున్నాను. ఆంధ్రదేశములోని ప్రతి అంగుళములోని పరిస్థితులు వారికి తెలుసు. ఢిల్లీప్రభుత్వములో వారి పదవిని వినియోగించుకొని "ఆంధ్ర దేశమునకు అప్పు ఇచ్చినా బాధలేదు, ఇచ్చట కావలసినన్ని నదులు, ఖనిజములు ఉన్నవి. తీసుకొన్న అప్పును వారు తీర్చగలరు" అని సంజీవరెడ్డిగారి ప్రభుత్వము లోనే మనకు కావలసిన సహాయము వారు తప్పకచేస్తారని వారు ఆంధ్రజాతి కల్చరల్ ఎమ్‌బాసిడర్‌గా ఢిల్లీలో ఉండి మన జాతిని హెచ్చు స్థితిలోనికి తీసుకు వస్తారని ఆశిస్తూ భగవంతుడు వారి కా అవకాశమును కల్పించాలని ప్రార్థి స్తున్నాను.

ఈ 10 సంవత్సరములలో కాంగ్రెసు ప్రభుత్వము అనేక అభివృద్ధి కార్యక్రమములను సాధించినది. ఏదేశము సాధించలేనిది మనదేశం సాధించినది. కాని ఏ లోటునుచూచి శత్రువులు మనలను దుమ్మెత్తి పోస్తున్నారు అనే విష యము గురించి మనం ఆలోచించవలసివుంది. ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్‌లో మార్పులు తీసుకురానంతకాలము పనులు సక్రమంగా జరుగవని మంత్రులు గుర్తించాలని మనవిచేస్తున్నాను. ప్రజస్వామ్యమును సృష్టించుకొని దానికి అనుగుణ్యముగా ఎడ్మినిస్ట్రేటివ్ సెట్ అవ్ లేనప్పుడు ప్రజలలో అసంతృప్తి కల్గు తుంది. అధికారంలో ఉన్న పెద్దలు పరిపాలన విధానమును సక్రమముగా నడపలేకపోతున్నారని నేను నిందించటంలేదు. వేగముగా administrative set up ను మార్చాలని మనవిచేస్తున్నాను, అభివృద్ధి కార్యక్రమములు జరగటం లేదని ప్రజలు నిందించటంలేదు. తాము పెట్టుకొన్న పిటిషన్‌గురించి మాత్రమే తమకు తెలియటంలేదని బాధపడుతున్నారు. కనీసం 6 మాసాలకొకసారైనా

వాటి విషయం ప్రజలకు తెలియచేస్తే ప్రజలలో బాధఉండదు. ఈ ఆలస్యము వల్లనే కరప్షన్‌కూడా ఎక్కువవుతున్నది. దీనివల్లనే ఢిల్లీలో ఒక ముంద్రా దొరికాడు. ప్రతి జిల్లాలోను అనేక ముంద్రాలు ఉంటారు. ఈ లోటును ప్రభుత్వము సరిదిద్దుకోకపోయినట్లయితే ప్రమాదానికి దారితీస్తుంది. ప్రతి పక్షమువారు గాని, ఇతరులు కాని దీనిని సాకుగా తీసుకొని ప్రభుత్వముపై దుమ్మెత్తిపోయటానికి అవకాశము ఉంటుంది. ప్రతి జిల్లాలోను Public relation officer ను నియమించాలని దానికొరకు అయ్యే ఖర్చును ప్రతి పిటిషన్‌కు ఒక్క రూపాయి వసూలుచేయాలని నేను బడ్జెటు ఉపన్యాసములోనే చెప్పి నాను. మా జిల్లాలో ఎక్స్పెరిమెంటు చేయండని మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

మాది కరువు ప్రాంతము. అచ్చట పంటలు పాడైపోయి ప్రజలు ఆందోళన పడుతున్నప్పుడు ఫిబ్రవరి 20 తేదీన 5 లక్షలను ప్రభుత్వము పంపిస్తే "మేము దాని క్రింద ఖర్చుపెట్టము. ఇతరత్రా ఖర్చు పెట్టటానికి, మాకు అవకాశం ఇవ్వవలసినదని రెవెన్యూ బోర్డుకు కలెక్టరేట్ వ్రాసినది." దానివల్లనే ప్రజలలో ఆందోళన ఎక్కువైనది.

ఇది కేవలం ఉద్యోగస్థులు చేస్తున్న తప్పు అనను. ఈ రోజు కాంగ్రెస్ పరిపాలన సాగిస్తోంది. మంత్రులు ఎంతమంచివారు అయినప్పటికీ పరిపాలనా యంత్రాంగం వలన, విమర్శలకు గురికావలసి వస్తున్నది. మా జిల్లాకు సంజీవ రెడ్డిగారు వచ్చారు. రెవిన్యూమంత్రి వెంకట్రావుగారు వచ్చారు. అయిదు లక్షల రూపాయలు శాంక్షన్‌చేసి అన్ని చెరువులూ మరమ్మతు చేయమని చెప్పారు. అవసరంవస్తే ఎంత అయినా ఖర్చుపెట్టమని చెప్పారు. అల్లా చెప్పినప్పటికి ఉద్యోగస్థులు మార్చి 8 వ తేదీ వరకు కరస్పాండెన్సులో పెట్టి, ఆ పైకం ఖర్చుపెట్టలేమని చెప్పారు. రెవిన్యూ మంత్రిగారు ఆ ఏరియా చూచారు కాబట్టి "ఏమైన సరే ఆ డబ్బు ఖర్చుపెట్టి పనిచేయవలసినదే" అని టెలిగ్రాం ద్వారా ఆర్డర్లు పంపించారు. ఈ విధముగ ఆటంకాలు వస్తూంటాయి. ఇదిఒక పర్టిక్యులర్ ఉద్యోగస్థుడు చేస్తున్నదికాదు. అసలు ఆ అడ్మినిస్ట్రేటివ్ స్ట్రక్చరులోనే పొరపాటు ఉంది. అందులో మార్పు తీసుకొనిరావాలి. రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ఒక్క కాగితానికి ఆరు మాసాలు పట్టనవసరంలేదు.

ఈ సంవత్సరం మనది సర్‌ప్లస్ బడ్జెట్టు. కాబట్టి క్రొత్త పన్నులు ఏమీ వేయనవసరం లేదు. సరియైన కమిటీలువేసి అనుకొన్న కార్యక్రమం, ఆలస్యం లేకుండా సక్రమంగా జరిగిపోయేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై యున్నది. అడ్మినిస్ట్రేషన్‌ను ఏ విధముగా సరిదిద్ది, సమన్వయపరచగలము.

అన్న పద్ధతినికూడ ఆలోచించాలి. నిజంగా ఈ ప్రభుత్వాలు ఈనాడు చేసినన్ని ఘనకార్యాలు ఎవరూ చేయలేదు.

శ్రీ గోపాలరెడ్డిగారు ఆంధ్రజాతికి కల్చరల్ ఎంబాసిడర్‌గా ఢిల్లీలో ఉండి, ఆంధ్రదేశం యొక్క గౌరవ ప్రతిష్ఠలు హెచ్చు చేయాలని ఆశిస్తూ, భగవంతుడు వారిని కాపాడాలని కోరుతున్నాను.

* శ్రీ కె. సీతయ్యగుప్త (ముషీరాబాద్): అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. విశాలాంధ్ర కావాలని ఎంతో కాలంగా వాంఛించిన వాళ్ళలో నేను ఒకణ్ణి. విశాలాంధ్ర అయిన తరువాత తెలంగాణా చాలవరకు అభివృద్ధి పొందునని ఆశించాము. మన బడ్జెట్టులో డిఫిసెట్టుపోయి సర్‌ప్లసు అవుతుందనికూడా అనుకొన్నాము. అలాగే ఆర్థిక మంత్రిగారు ఈ సంవత్సరం మిగులు బడ్జెట్టును చూపించారు. చాలా సంతోషం.

కాని 1957-58 ఎస్టిమేట్సు ప్రకారం రెవిన్యూ 3464; రివైజ్డు 3721; తెలంగాణాలో 1958-59 కు 2397; రివైజ్డు 2074; 1957 కంటె 1958 లో తెలంగాణాలో 323 తక్కువ. ఆంధ్రకు 540 ఎక్కువ. ఇంత తేడా ఉన్నది. ఆంధ్రకు ఎక్కువ ఉండడం మంచిది కాదు అనను. కాని ముఖ్య మంత్రిగారు, ఆంధ్రలో ఎక్కువగా ఉన్నదానిని తెలంగాణాలో వినియోగించుకోవచ్చునని సెలవిచ్చారు. ఎంతోమంది సభ్యులు చెప్పినట్లు నిజంగా తెలంగాణా చాలా వెనుకబడియున్నది. ప్రతి తాలూకాకు ఒక్కొక్క హైస్కూలు అయినా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. కాబట్టి ఈ తేడాలో కొంత భాగాన్ని తెలంగాణాకు ట్రాన్‌ఫరు చేయమని ఆర్థికమంత్రి గారిని కోరుతూన్నాను. కేపిటల్ అకౌంట్సులో తెలంగాణాకు 1957-58 లో 941; రివైజ్డు ఎస్టిమేట్సు 819; యిప్పుడు 795 ఉన్నది. ఇంత shortfall ఎందుకు వచ్చిందో తెలియలేదు. 122 లక్షలు ఎందువల్ల short fall వచ్చింది? ఏలోపంవల్ల వచ్చిందో ఆర్థికమంత్రిగారు చెప్పలేదు. ఆ వివరాలు చెప్పినట్ల యితే, దానికి సరియైన suggestions యిచ్చేవారము.

ఇప్పటికే పన్నులు చాల ఎక్కువగా ఉన్నాయి. మధ్యరకం మనుష్యులు ఆ పన్నులు భరించలేకపోతున్నారు. పైగా ఇంటిగ్రేషన్ పేరుతో, taxes ఏకీకరణ పేరుతో పరోక్షంగా ప్రత్యక్షంగా పన్నులు పెంచారు. ఇంకను పెంచడానికి సిద్ధంగా యున్నట్లు చెబుతున్నారు. Single point taxation ను మన మందరం ఒప్పుకున్నాము. దానిని అమలులోకి తెచ్చినట్లయితే, అంత బాధాకరంగా ఉండదు. దానిని త్వరలో అమలులోకి తేవలసిందని కోరుతున్నాను.

మన ప్రభుత్వం, మద్రాసు, యింకొక స్టేట్ ప్రభుత్వం తప్ప మిగతా ప్రభుత్వాలన్నీ ఆహారపదార్థాలపై పన్ను రద్దు చేశాయి. దానివల్ల ఆయా ప్రభుత్వాలకి కొంత నష్టం వచ్చినప్పటికినీ, సామాన్య ప్రజానీకం ఎంతో సంతోషిస్తున్నది. మధ్యరకం ప్రజలు యిప్పుడు ఎంతో బాధపడుతున్నారు. అందుచేత మిగతా ప్రభుత్వాలనే మనం కూడ ఈ విషయంలో అనుసరించినట్లయితే బాగుంటుంది. మద్యనిషేధాన్ని యిక్కడకూడ పెట్టినట్లయితే బాగుంటుంది. కాబట్టి ఆ విషయమై ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనివల్ల ప్రభుత్వానికి పెద్ద నష్టం ఏమీరాదు. ఈ విషయంలో ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నించి మద్యనిషేధాన్ని అమలులో పెట్టవలసినదిగా కోరుతూ, ఆర్థిక మంత్రిగారు కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా వెడుతున్నందుకు వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ బద్దం ఎల్లారెడ్డి (బుగ్గారం): అధ్యక్షా, బడ్జెటు ప్రతిపాదనలమీద జరిగినటువంటి చర్చలకు మంత్రివర్యులు సమాధానాలు యిచ్చారు. వాటిని అన్నిటిని పరిశీలించిన తరువాతకూడ ఏమీ సంతృప్తికలగడం లేదు. ఎందుచేత నంటే యే విషయంలోకూడ, మనం ఒక నిర్ణీతమైన విధానాన్ని అవలంబించి, ముందుకు సాగుచున్నాం అనే నమ్మకం కలుగడంలేదు. అది నాకే కాదు. చాలమందికి కలిగిన అభిప్రాయం. ఇప్పుడే కాంగ్రెస్ పార్టీకిచెందిన గౌరవ సభ్యులుకూడ అదే అభిప్రాయాన్ని వెల్లడించారు. ఒక నిర్ణీతమైన విధానం ఉన్నప్పుడు మనం సక్రమమైన పద్ధతిలో ముందుకు సాగడానికి అవకాశం ఉంటుంది.

నిర్ణీతమైన విధానం ఉన్నపుడే ఒక ప్లానుప్రకారం మన సమాజాన్ని ముందుకు తీసుకుపోవడానికి, కార్యకలాపాలను సక్రమమైన పద్ధతిలో సాగించడానికి, అభివృద్ధిని సాధించడానికి వీలుఅవుతుంది. అలా లేనప్పుడు అది సాధ్యం కానేకాదు. ముఖ్యంగా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అన్నీ ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. మన పరిపాలనా యంత్రం సరైన పద్ధతిలో, నిర్ణీతమైన పద్ధతిలో సక్రమంగా సాగుతున్నపుడే మన ప్రణాళికలు జయప్రదమవుతాయి. మనం planned economy ని అవలంబిస్తూ, అవసరమైనప్పుడు తగిన మార్పులు చేసుకొనకపోతే, మన కార్యక్రమాలు ఏలా జయప్రదమవుతాయో నాకు అర్థంకావడం లేదు.

ప్రతి సంవత్సరం మనం ఎన్నో ప్లానులు వేసుకొని, వాటికి డబ్బు కేటాయిస్తున్నాము. కాని ఆ డబ్బు అంతా ఖర్చుకాకుండా కొన్ని Schemes

అమలుజరుగక వాటికి కేటాయించిన డబ్బు "ల్యాప్సు" అయిపోతోంది. ఈ విధంగా ప్రతి సంవత్సరం "ల్యాప్సు" అయిపోతుంటే, మనం ఎన్ని ప్లానులు వేసుకొనిమాత్రం ప్రయోజన మేమిటి ? మనం వేసుకొన్న ప్లాను లన్నిటినీ అమలుజరుపుతామనే హామీ ఉండితీరాలి. శ్రీ వాసుదేవ్ నాయక్ చెప్పినట్లు, మనం వేసికొన్న plans అన్నీ సక్రమంగా అమలుజరగడానికి, వాటికి కేటాయించిన డబ్బు "ల్యాప్సు" కాకుండా చూడడానికి, ఒక కమిటీని వేయడం ఎంతైనా అవసరం. ఈ విషయాన్ని మంత్రివర్గం అంగీకరించి, దానిని అమలులో పెడతారని ఆశిస్తున్నాను.

పరిపాలనా యంత్రాన్ని రెండు చిక్కులు ఎదుర్కొంటున్నాయి. పూర్వం సామ్రాజ్య పరిపాలనలోని పద్ధతుల ననుసరించి, మన ప్రస్తుత పరిపాలన సాగుతోంది. దానిని మన అవసరాలకు అనుగుణ్యంగా మార్పు చేసుకోవలసి ఉంది. "రేడ్ టేపిజం" కరడుకట్టుకొని ఇంకా సాగుతోంది. దీనిని గురించి కొందరు గౌరవసభ్యులు కొన్ని ఉదాహరణలుకూడా చెప్పారు. ఈ విధానాన్ని మార్చుకోనంతవరకు మనం ఒక్క అడుగుకూడా ముందుకు పోలేము.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినతరువాత, పరిపాలనా యంత్రాంగంలో కొన్ని "ఇంటిగ్రేషన్" సమస్యలు ఎదురైనాయి. ఇవి అనేక రూపాల్లో ఉన్నాయి. Appointments, Promotions, Rules of procedure మొదలైన విషయాలలో ఈ సమస్యలు వస్తున్నాయి. ఆంధ్రలో rules of procedures ఒక విధంగాను, తెలంగాణాలో వేరొకవిధంగాను ఉన్నాయి. Files maintain చేయడం విషయంలో ఆంధ్రా procedure మంచిదని వారు, తెలంగాణా విధానం మంచిదని ఇక్కడివారు, ఆరుమాసాలు గ్రుద్దులాడుకోవడం జరిగింది. ఆ ఆరు నెలలు మంత్రివర్గం ఏమీ నిర్ణయం తీసుకొనకుండా, కాళ్ళమైన కాళ్ళు వేసుకొని కూర్చుంది. ఇదేవిధంగా తక్కిన అన్ని సమస్యలలోను మంత్రివర్గం ఎట్టి నిర్ణయాలు చేయనికారణంచేత, ఆంధ్ర, తెలంగాణా feelings బయలుదేరాయి. వీటిని ఎవరో రెచ్చగొట్టారని అనడం న్యాయంకాదు. అవి ఉద్భవించడానికి అస్కారం ఉండబట్టే, అవి బయలుదేరాయి. వీటిని కొందరు రెచ్చగొట్టి ఉండవచ్చు. ఎవరూ రెచ్చగొట్టలేదని నేను అనలేచెప్పను. ప్రమోషన్ల విషయంలో అన్యాయాలు జరిగాయని గోలగా ఉంది. వీటన్నిటినీ పరిష్కరించడానికి "గ్రీవెన్సెస్ కమిటీ"ని వేశామని చెబుతున్నారు. కానీ అది ఏ ఏ సమస్యలను ఏవిధంగా పరిష్కరించిందో procedure ఏమిటో స్పష్టంగాలేదు. ఇంతవరకు పక్షపాత వైఖరితో జరిగిన promotions విషయమై ఈ కమిటీ ఏమిచేస్తుందని ప్రశ్నిస్తున్నారు. Transfers విషయంలో కూడా

అన్యాయం జరుగుతుంతోదని గోలగాఉంది. ఏ విషయంలోను ఆంధ్ర, తెలంగాణాలకు నిర్ణయించిన "రేషియో" ను పాటించడం లేదంటున్నారు. ఇవన్నీ ఈవిధంగా జరుగుతూ ఉండటంవల్లనే "ఇల్‌ఫీలింగ్సు" ఏర్పడ్డాయి. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని సక్రమంగా పరిష్కారం చేసినప్పుడే భేదాభిప్రాయాలు, "ఇల్‌ఫీలింగ్సు" పోయి, ముక్కోటి ఆంధ్రులు ఐకమత్యంతో, ఒకే దృక్పథముతో ఆంధ్ర ప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికొరకు కృషిచేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

విద్యావిషయికంగా తెలంగాణా చాలా వెనుకబడి ఉంది. మంత్రుల సమాధానాలు చూస్తే తెలంగాణాకు ఇచ్చిన హామీలను వారు పాటించడం లేదని వ్యక్తమవుతోంది. మొన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ తెలంగాణా కాలేజీలకు ఇంకా ఎక్కువ డబ్బు కావలిస్తే అడగండి, ఇస్తా"మని చెప్పారు. తెలంగాణాకు ఇచ్చిన హామీలను దృష్టిలో పెట్టుకోకుండా, మంత్రులు ఈవిధంగా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ అసలు కాలేజీలే తక్కువ. అలాంటప్పుడు వాటిపైన ఖర్చుపెట్టే డబ్బుకూడా తక్కువచేస్తే లాభంలేదు. అసలు తెలంగాణా ప్రాంతం విద్యారంగంలో వెనుకబడి ఉందా ? లేదా ? అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

కొన్ని మొత్తాలను ప్రత్యేకించి, ఇక్కడి Colleges ను స్వాధీనం చేసుకొని ప్రభుత్వమే నడిపాలి. Public Contribution ల మీద ఆధారపడితే, విద్యావ్యాప్తి సక్రమంగా జరగదు. గ్రామాలలో High schools చాల మృగ్యమని చాలామంది చెబుతూ ఉన్నారు. అక్కడి విద్యావ్యాప్తికి కృషిచేయకుండా, "పిండి కొద్దీ రొట్టె" అని, విద్యా మంత్రిగారు సెలవిస్తే అలాంటి సమాధానాల వల్ల, ఇక్కడ మనం ఆత్మ సంతృప్తి చేసుకో గలుగుతామేమో గాని, ప్రజానీకానికిని ఎట్టి విశ్వాసమూ కలుగజేయలేము. అటువంటి సమాధానాలవల్ల మనము ఆశించిన ఫలితాలను సాధించలేమని మనవిచేస్తున్నాను. కాబట్టి, తెలంగాణాలో విద్యాభివృద్ధికొరకు కొన్ని మొత్తాలు ప్రత్యేకించాలని కోరుతున్నాను.

ఇక ఇప్పుడు, భూములు అమ్మకాల విషయం ఒక పెద్ద సమస్యగా తయారైనది. ఇప్పటినుంచి పాత rules అమలులో ఉండవని ప్రత్యేకమైన circular రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి పంపడంవల్ల, పేద రైతాంగంలో అనేక చిక్కులు బయలుదేరుతున్నాయి. ఎందుకంటే, జరిగిపోయిన అమ్మకాలు ఇప్పుడు చెల్లవు అనడంవల్ల, అమ్మిన భూస్వామికే లాభం కలుగుతున్నది గాని, పేద రైతులకు ఎవరికీ లాభం కలుగటం లేదని, మంత్రివర్గం గుర్తించాలి. అటువంటి అమ్మకాలను legalise చెయ్యడానికి సరియైన చర్యలు తీసుకోవలసి

ఉంటుంది. అవసరం అయితే చట్టంలో మార్పు తీసుకురావలసి ఉంటుంది. ఇంకా అవసరమైతే, దీనినిగురించి, ప్రత్యేకమైన చట్టం తయారు చెయ్యవలసి ఉంటుంది. దీనిని clue గా తీసుకొని, కొనినటువంటి పేద రైతులకు, మా భూములను మేము, తిరిగి personal cultivation క్రింద తీసుకుంటామని Notice లు ఇవ్వడం జరుగుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను.

ఇంకో విషయం ఏమంటే, తెలంగాణాలో ఇదివరకు "ఆసరా ఫారంలను" ఆధారంగా చేసుకొని, తక్కావి అప్పులు ఇస్తూ ఉండేవారు. కాని, ఇప్పుడు అలాగు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఈవిధంగా అన్యాయం ఎందుకు జరుగుతున్నదని రెవిన్యూ మంత్రిగారిని అడిగితే చట్టంలో ఏదైనా మార్పు తీసుకువచ్చేవరకు నేను ఏమీ చెయ్యలేనని సెలవిచ్చారు. కాబట్టి అవసరమైతే తగుమార్పులు చేసి, ఇదివరకు ఏవిధంగా ఇస్తూఉండేవారో, ఇప్పుడుకూడ అదే విధంగా ఇవ్వాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ ఎమ్. రాజేశ్వరరావు (దివి - రిజర్వుడు) : అధ్యక్షా, ఈ సంవత్సరం కేంద్రానికి మంత్రిగా వెళ్ళుతూ, మనకు surplus budget సమర్పించిన డాక్టర్ గోపాలరెడ్డిగారిని మనఃపూర్వకంగా అభినందిస్తున్నాను. ఇదే సందర్భంలో, ఈ Appropriation Bill ను సమర్థిస్తూ, ఒకటి రెండు విషయాలు ప్రభుత్వదృష్టికి తేదలచుకున్నాను.

ఇకముందు ప్రభుత్వానికి కావలసిన డబ్బును సేకరించే విషయంలో, ఇదివరకు వేసిన పన్నులు అన్నీ optimum level లో ఉన్నాయి, కాబట్టి ఇక ముందు మీరు ఏవైనా పన్నులు వెయ్యదలచుకుంటే, విషయాలను దర్యాప్తు చెయ్యకుండా at randum గా పన్నులు వెయ్యకూడదని కోరుతున్నాను. అవసరమైతే రాష్ట్రస్థాయిలో Taxation Committee గాని, లేక standing committee ని గాని వేసి, వారుఇచ్చే సలహాలను పురస్కరించుకొని పన్నులు వెయ్యాలని మనవిచేస్తున్నాను.

ఖర్చుపెట్టే విధానంలో ప్రజలకు కొంత బాధకలిగిస్తుందని చెప్పకతప్పదు. ఎందుకంటే, Estimates Committee వారు ఇచ్చిన రిపోర్టును దృష్టిలో పెట్టుకొనిచూస్తే, ఈ supplementary demands కొరకు మనం మంజూరు చేస్తున్న డబ్బు, దుర్వినియోగము అవుతున్నదని చాలామందికి సందేహం కలుగుతున్నది. ఇప్పటికి మూడు Estimates Committee ల రిపోర్టులు ఈ సభలో మాకు అందించారు. ప్రతిదానిలో కొంత wasteful expenditure ఉన్నదని స్పష్టంగా అర్థమవుతున్నది. కాబట్టి ఈ ఖర్చుపెట్టే విషయంలో ప్రభుత్వము తగు జాగ్రత్త

5

వహించాలని హెచ్చరిక చేస్తున్నాను. 1955 లో గోపాలరెడ్డిగారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు, మొట్టమొదటిసారిగా పార్లమెంటులో ఉన్న సాంప్ర దాయాన్ని పురస్కరించుకొని ఈ estimates committee ని వేశారు. అది చాల ఉపయోగకరంగా ఉంటుందని మేముకూడ భావిస్తున్నాము. కాని దానితోపాటు వారు ఇస్తున్న సలహాలను పాటించినప్పుడే, దానియొక్క usefulness మనకు కనబడుతుంది, లేకపోతే ఇది కేవలం ఒక పేపర్ మీద వేసినటుంటి కమిటీ అని భావించవలసి ఉంటుంది.

ఇక, రెండవ విషయం ఏమంటే, శాసనసభలో నాకు అవకాశం దొరికి నప్పుడల్లా, ఈ services-re-organigation గురించి, administrative set-up గురించి, మాట్లాడినప్పుడు, ఈ విషయాల గురించి నేను ఒక్కడినే మాట్లాడు తున్నానేమోనని అనుకునేవాడిని. కాని, చాలామంది సభ్యులు ఈ విషయాలే ఎక్కువగా మాట్లాడుతుంటే, నా వాదన ఎక్కువగా బలపడుతున్నదని, నేను సంతోషిస్తున్నాను. వీటి విషయంలో ప్రభుత్వము ఏదో ఒక కమిటీని వెయ్య దలచుకున్నదని అంటున్నారు. ఈలాగ కమిటీలను వేసినందువల్ల ఏమి ప్రయోజనం ఉంటుందో నాకు అర్థం కావడంలేదు. ఏలాగో, ఇప్పుడు, ఎకానమీ కమిటి అని బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతన ఒక కమిటీ వేసినప్పుడు, దాని terms of reference లను కొంచెం విస్తృతం చేసి, ఈ విషయాలను వారికే వదిలేస్తే, కొంతవరకు ఉపయోగ పడుతుందని భావిస్తున్నాను.

పోతే, తెలంగాణా, pay scales and service conditions విషయంలో, వారికి, ముందు మనం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదని, కొన్ని ఆరోపణలు వింటున్నాం. వీటిలో సత్యాసత్యాలు ఏలాగు ఉన్నా, ఒక్క విషయం మాత్రం ప్రభుత్వానికి మనవిచేయదలచుకున్నాను. అదేమంటే, ఒకేరకమైన పనిచేసేఉద్యో గులకు, తెలంగాణాలో ఉన్నవారికి ఒక రకమైన scales, అటు ఆంధ్రలో ఉన్న వారికి మరొక రకమైన scales ఇవన్నీ చూస్తూ ఉంటే, ఒక్కొక్కసారి, మనం Constitutional Provisions కు వ్యతిరేకంగా నడుస్తున్నామేమో అని అని పిస్తుంది. Article 39 (b) లో, equal pay for equal work అని స్పష్టంగా ఉన్నది. ఇవన్నీ direct principles of State policy లో ఉన్నప్పటికీ, వాటిని enforce చెయ్యవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నదని గుర్తించాలి. అంతే కాకుండ, Articles 14, 15 (1), 16 (2), ఈ మూడింటినీ, సమన్వయంచేసి చదివితే, ఒకే రకమైనపని చేసేవారికి, ఒకేరకమైన జీతాలను ఇవ్వకుండా, వారిని discriminate చేస్తే, అసలు, fundamantal rights కు వ్యతిరేకంగా ఉంటుం దని స్పష్టంగా ఉన్నది. కాబట్టి, ఈ విషయాన్ని పునరాలోచించి, తెలంగా ణాలో ఉన్న pay scales ను తగ్గించకుండా, అక్కడనుంచి వచ్చినవారి జీతాలు

ఇక్కడ ఉన్న standard కు ఎక్కించకపోతే, Constitutional aspects ను మనం ఎదుర్కోవలసి వస్తున్నది. గనుక, ప్రభుత్వం వీటివిషయంలో ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

ఇక Local Administration సందర్భంలో, పంచాయితీలకు, ఎక్కువ అధికారాలను ఇవ్వాలని మంత్రిగారు అన్నందులకు, నేను చాల సంతోషిస్తున్నాను. ఎక్కువ Jurisdiction తో, ఒక జిల్లాబోర్డు ఉండేదానికంటే, small units గా చేసి, ఎక్కువ అధికారాలను ఇస్తే బాగుంటుందని, మంత్రిగారు అన్నారు. Civil, criminal అధికారాలుకూడ, వారికి ఇచ్చేఏర్పాటు ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇప్పటికే, పంచాయితీలకు కొన్ని ఉన్నాయి. వాటిని ఇంకా కొంచెం విస్తృతముచేస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. ఈ పంచాయితీలను ఆర్థికంగా పైకితీసుకురావడానికి, స్వయంపోషకం కావడానికి, మనం ఏవిధంగా, వాటిని చక్కబరచడానికి ప్రయత్నము చేస్తున్నామనే విషయం, కొంచెం సంశయంగా ఉన్నది. ఈ మధ్యన, Inter-State Panchayats Conference లో కొన్ని సిఫారసులు చెయ్యబడ్డాయి. 1950 పంచాయితీ చట్టంలోకూడ 12% of land revenue ను, అక్కడ జనాభానుబట్టి, పంచాయితీలకు పంచాలని స్పష్టంగా నిర్దేశించబడింది. అదేవిధంగా పంచాలని, conference లో కూడ, ఏకగ్రీవంగా తీర్మానం చెయ్యబడింది. కాని మన దురదృష్టవశాత్తు, ప్రభుత్వం ఆవిధంగా పంచడంలేదు. అంతేగాక, ఆ విషయంలో మేము ఏమీ ఆలోచించడంలేదని, మంత్రిగారు సెలవియ్యడం చాలా విచారకరంగా ఉన్నది.

తర్వాత land revenue collection విషయంలో statutory గా పంచాయితీలకు కొంత పర్సెంటు యివ్వవలసిన బాధ్యత ఉన్నది. కనుక మనము ఈ land revenue collections కూడా వారికే యిచ్చేటట్లయితే ఇందులో కొంత saving అవుతుందని ఇదివరకు రెండుమూడు సారులు సూచన చేశాను. ఇది మా ఆలోచనలో లేదని అన్నారు. కాని ఈ విషయాన్నిగురించి మరి పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Road Transport విషయంలో ఇపుడు nationalisation తీసుకొచ్చారు. ఈ principle ను అందరూ ఏకగ్రీవంగా ఆమోదించినాము. ఇందులోకూడా ఒక constitutional difficulty ఉన్నదనుకుంటాము. ఇపుడు కార్పొరేషన్ యొక్క status ఏమిటి? ఇందులో Central Government కు shares ఉన్నవి. రాష్ట్ర ప్రభుత్వముకు shares ఉన్నవి. ఇంకా private shares కూడ ఉన్నవోఏమో నాకు తెలియదు. కాని ఇపుడు damages ఏవైనా కలిగినట్లయితే ఎవరిమీద దావా వేయాలి? సెంట్రల్ గవర్నమెంటుమీదనా లేక రాష్ట్ర ప్రభుత్వంమీదనా? అందుచేత కార్పొరేషన్

అనేదానిని పెట్టినపుడు ప్రత్యేకమైన Statute తీసుకరావాలి. దీనికి ఒక separate entity యివ్వకపోతే ఇందులోకూడా కొన్ని చిక్కులు వస్తాయని పిస్తుంది. ఇపుడు Nationalised transport తెలంగాణాలో ఉన్నది. ఆ చట్ట ప్రకారము మనము చేస్తామనుకున్నట్లయితే ఆ చట్టాన్ని ఆంధ్ర ప్రాంతానికి వర్తింపజేసినట్లుగా ఎక్కడా లేదు. మన ఆంధ్ర రాష్ట్రంలోవున్న Vehicles Act ను సవరించినట్లు కనపడడము లేదు. వీటిని రెంటిని సమన్వయము చేయ కుండా మీరు nationalise చేసినట్లయితే ఇందులో కొంత చిక్కు వస్తుందని, ప్రభుత్వము దీనిని జాగ్రత్తగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. Social welfare కు సంబంధించినంతవరకూ ఒక్కటే వారికి నేను మనవిచేస్తు న్నాను. ఇంతవరకూ ప్రభుత్వము అవలంబించిన policies ను చూచినట్లయితే ఇవి untouchability ని remove చేయడానికి ఉపయోగ పడడములేదు. Segregation ఎక్కువ చేస్తున్నామనే అభిప్రాయము స్పష్టంగా కనబడు చున్నది. అంతర్ రాష్ట్ర హరిజనశాఖ మంత్రులందరు ఢిల్లీలో confernce పెట్టి నపుడు వారు స్పష్టంగా చెప్పారు. Separate గా హరిజన హాస్టల్సు పెట్టడము separate house-sites యివ్వడము, యివన్నీ చూచినట్లయితే segregation కు తోడ్పడుతాయే తప్ప మనము ఆశించిన లక్ష్యాన్ని మాత్రము అందుకోలేక పోతున్నామని బోధపడుతుంది. 1956 సంవత్సరంలో మన రాష్ట్రప్రభుత్వము వారు ఒక కమీటిని వేశారు. ఇందులో భగవంతరావుగారు మెంబర్ గా ఉన్నారు. నేనుకూడా అందులో మెంబరుగా ఉన్నాను. ప్రగడ కోటయ్యగారు మెంబర్ గా ఉన్నారు. ఈ విషయాలన్నీకూడా మేము జాగ్రత్తగా ఆలోచించి segregation ను తగ్గించేటట్లుగా ఉండాలని, ఆ విధంగా రూపొందించాలని సూచన చేశాము. ఆ report ప్రభుత్వము దగ్గర ఉన్నది. కాని ప్రభుత్వము యింతవరకూ దానిని ఆమోదించినదో లేదో తెలియదు. దానిని జాగ్రత్తగా ఆలోచించి అందులో మేము suggest చేసినటువంటి Statutory Board ను ఒక దానిని మీరు create చేసినట్లయితే ఈ డబ్బంతా ఏ మంత్రిగారో, ఏ కూర్మయ్యగారో పంచుకున్నారని కరపత్రాలలో వేయడానికి అవకాశ మివ్వ వలసిన అవసరములేదు. ఈ Statutory Board ను పెట్టినట్లయి తే ఆ డబ్బును ఏ విధంగా ఖర్చుపెట్టాలనేది చూస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారావు (హిందుపూరు - జనరల్): అధ్యక్షా, ఆర్థికమంత్రి గారిని నేను అభినందిస్తున్నాను. దీనికి కారణాలు మూడున్నవి. (1) ఆంధ్ర దేశంలో పన్నులమంత్రి అని పేరు సంపాదించినా ధైర్యసాహసములతో పన్నులి వేసి ఆంధ్రప్రదేశ్ గౌరవప్రతిష్ఠలను నిలిపి ఆర్థిక అంతస్థును పెంచి బాలారిష్టము లను దూరముచేసి అష్టమ ఆదాయ వ్యయపట్టికను సమర్పించి ఎక్కువ ఆదా

యాన్ని చూపించినందుకు ముఖ్యంగా వారిని నేను అభినందిస్తున్నాను. (2) ఆర్థిక వ్యవహారాల మంత్రిగా వారు ఢిల్లీకి పోవడము మన ఆంధ్రుల అదృష్టమేనని అందరు చెప్పినారు. నిశ్చయము. వారు ఆర్థిక వ్యవహారాలలో ఆరితేరినవారు. కనుక వారు అక్కడికివెళ్ళి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవహారాన్ని మనస్సులో పెట్టుకొని ఒక్కసారి ఆ దృష్టి ఇటు నిలిపి యీ ఆంధ్రదేశాన్ని మరింత అభివృద్ధిచేసేదానికి భగవంతుడు వారికి శక్తిసామర్థ్యాలు యిస్తారని చెప్పి నా ఆశీర్వాదములు. (3) ఇక ఆంధ్ర తెలంగాణా విషయమై చర్చ యీ సభలో చాలసార్లు వచ్చింది, ఈ విషయాలలో జోక్యము కల్గించుకోకుండా ఉండేవారికి 1, 2 విషయాలు తెలియజెప్పవలసిందిగా వారిని కోరుచున్నాను. ఆంధ్ర తెలంగాణా సఖ్యత ఏర్పరచేదానికి చేసినటువంటి సలహాలు ఏవి ఉన్నవో వాటిని చెప్పవలసి యున్నది. ఆంధ్ర తెలంగాణాలు ఏకమౌతవనే సందర్భము వచ్చిన 6 మాసాలకు ముందు ఎన్నో appointments తెలంగాణాలో వారిని confirm చేశారు. తెలంగాణా ఉద్యోగస్థులకు మీరంతా temporary కాదు, మీరు permanent చేయబడినారని వారికి చెప్పినారు. ఈ విషయంకూడా సభ్యులకు తెలియజేయవలసి ఉన్నది. Integration లో ఉద్యోగాలలో కాకుండా promotions లో కూడా 2 : 1 నిష్పత్తి వారికిచ్చినట్లయితే ఆంధ్రప్రాంతములోని ప్రజలకుకాని తెలంగాణా ప్రాంతపు ప్రజలకుకాని ఎక్కడా చిక్కురాకుండా అంతా సరిపోతుంది. తెలంగాణా ప్రాంతములో తెలంగాణావారికి వారి నిష్పత్తినిబట్టి వారికి ఎంత promotion రావలెనో అంత వారికివ్వండి. వాండ్ల యోగ్యతనుబట్టి వారి శక్తి సామర్థ్యాలనుబట్టి అటులనే ఆంధ్రలో వుండేవారికి రెండు నిష్పత్తిని అనుసరించి వాండ్లకు కావలసిన promotions యిస్తే బాగుంటుంది. ఇక పద్దుల విషయమై మూడు సారులు ఇపుడు చర్చ జరిగింది. ఇయ్యది పూర్వపు సాంప్రదాయమే. వుమ్మాటికి మేము ఒప్పుకుంటామనేటటువంటి విషయము. మూడు సార్లు చర్చలు జరిగినాయి. 40 దినములు అవకాశమిచ్చినారు. త్రికరణ శుద్ధిగా ఒప్పుకొన్నాము: ఏకగ్రీవంగా ప్రజాస్వామ్య పద్ధతిలో అత్యధిక సంఖ్యాకులు ఒప్పుకొన్న తర్వాత యావన్మంది సభ్యులు యీ పద్దుల విషయంలో శ్రద్ధాభక్తులతో తమ తమ ప్రాంతాలకు పోయి దానిని చక్కగా ప్రచారము చేయవలెను. ఎక్కువ సంఖ్యాకులు ఒప్పుకున్నారు గనుక యీ సాంప్రదాయాన్ని ప్రజలు, సభ్యులందరు కూడా అనుసరించవలసిందని నేను ప్రార్థిస్తున్నాను. ఇక విద్యా పద్దుకు 12 కోట్ల రూ. లు ఖర్చు పెట్టబడుతుంది. ఇందులో 6 కోట్లు ప్రాథమిక విద్యకు ఖర్చు పెట్టబడుతుంది. ఆంధ్ర ప్రజలను నీతివంతులుగా చేయడానికి యీ ప్రాథమిక విద్య బాగుగ తోడ్పడుతుంది. మహాత్మాగాంధీగారు ప్రజలను బుద్ధిమంతులుగా చేయడానికి

బలవంతులుగా చేయడానికి భాగ్యవంతులుగా చేయడానికి అవసరమైనటువంటిది బేసిక్ విద్య అని చెప్పినారు. కాని ప్రభుత్వము యీ విద్యావిధానములో ఎందుకు చిన్న చూపుచూస్తున్నదో నాకు అర్థము కావడములేదు. నమ్మక మున్నట్లు నటిస్తారు. బేసిక్ విధానాన్ని పునాదిగా చేసుకొని భద్రంగా చేసుకో డానికి ఆలోచన చేయవలసిందని వారికి మనవి మనవిచేస్తున్నాను. ఇక పోలీసు పద్దుకు ఎక్కువగా ఖర్చుపెట్టుచున్నారు. ఏ దేశములోనైనా దేశీయసాంప్ర దాయాలను అనుసరించి జాతీయ పద్ధతిని అనుసరించే పోలీసు ఉద్యోగులుంటేనే పని జరుగుతుం దికాని, అయ్యో పాపము constable కు వయస్సు ఎక్కువైంది, అతనిని S. I. గా గాని D. S. P. గా గాని చేయకపోతే ఎట్లా, అనే భావము ప్రభుత్వము పెట్టుకుంటే ఆ ప్రభుత్వము నశించిపోవడానికి అవకాశముంటుంది. జాతీయ భావాలు కలిగి దేశము నాది అను భావము మనస్సులో పెట్టుకొని బందోబస్తుగా దేశాన్ని నడిపించాలనేటటువంటి యువకులను, మంచి విద్యా ధికులను, బుద్ధిమంతులను direct గా recruit చేయడానికి ఒక cadre తయారు చేసి వాండ్లలో సరియైన పద్ధతిలో పరిపాలనను సాగించవలసిన అవసరమున్నది, బ్రిటిష్ ప్రభుత్వానికి కావలసినటువంటి I. C. S. officers ను జర్మనీని గెలుస్తా మనే దానికి ముందే తయారుచేసినారు. D. S. P. cadre లో ప్రతిజిల్లాలోను 10 మందిని చక్కనివాండ్లను దేశ హితైష్యులను ప్రజలపై జరుగుచున్న అన్యాయాలనుకాని, ప్రభుత్వంపై ప్రజలు చేసేటటువంటి కుట్రలుకాని తెలిసి కొనేటటువంటివారిని recruit చేసే పద్ధతిలో కొంతడబ్బు ఖర్చుపెట్టవలసిందని ప్రార్థన చేస్తున్నాను. నీటిపారుదల సౌకర్యాల విషయ మున్నది. నీరే ప్రాణా ధారమని తెలుసు. ఏదో ఆతురతతో అన్ని ప్రాజెక్టులను కట్టించాలనే పద్ధతితో చేస్తే సరిపోదు. ఆ పద్దులో చాల దుబారా ఖర్చుఔతుంది. S. R. H. R. అని ఒకటి ఉంది. తనకు ఇష్టములేనివారు వచ్చినపుడు Soft Rock అంటాడు. తనకు అభిమానమున్నవారు వస్తే అది Hard Rock అని దానికి 10 అంతలు డబ్బు ఇవ్వడంవల్ల యీమాదిరిగా మనదేశములో డబ్బు దుబారాగా ఖర్చుఔతున్నది. కనుక లక్షలు ఖర్చుపెట్టే ప్రతిదానికికూడా ఆ ఇంజనీర్లపై తనిఖీచేయడానికి ఒక కమీటీని వెంటనే వేయవలెను, Estimates కమీటీని తెచ్చేదానికి ముందే ఎప్పటికప్పుడు ఖర్చులు ఏలా జరుగుచున్నవనే విషయాన్ని తెలియజేసే టటువంటి కమిటీని వేయవలసిందని నేను ప్రార్థిస్తున్నాను.

ఇక పెట్టుబడులు, పరిశ్రమల విషయం. నేను కుటీరపరిశ్రమలను గురించి చెబుతాను. తెలంగాణాలో పరిశ్రమలను గురించి చెబుతూ పోకా, టాకాలను గురించి చెబుతారు. కుటీర పరిశ్రమలు పోకా పరిస్థితిలోనే ఉన్నాయి. ఎంతో డబ్బు కుటీరపరిశ్రమలకని దేశంలోనుండి తీసుకుని ఆ ధనాన్ని ఏమి చేస్తున్నారో

తెలియకుండా ఉంది. కుటీర పరిశ్రమల అభివృద్ధికి తగిన పథకంవేసి కుటీర పరిశ్రమలయందు నమ్మికగలిగిన వారిని ఒకరిని మంత్రిగా వేసి కుటీరపరిశ్రమల అభివృద్ధికి కృషిచేయాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిగా బడ్జెటును ప్రతిపాదించి, Appropriation Bill ను కూడా శాసనసభ చేత అంగీకరింపజేసి, కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక వ్యవహారాలశాఖా మంత్రిగా వెడుతున్న శ్రీ గోపాలరెడ్డిగారికి అభివందనాలు సమర్పిస్తున్నాను. వారిలో అన్నింటికంటే గొప్ప ఉదారగుణం, వారి liberalism. వారు అందరితోను మందస్మిత ముఖారవిందంతో చాలా ఉత్సాహంగా మాట్లాడగలరు. ఏ సమయంలో కోపంవచ్చినా నిర్వహించుకుని మాట్లాడగలరు. వారు ఆంధ్రుల రూపంగా కేంద్రంలోకూడా ప్రతిబింబిస్తే అదే ఒక గౌరవంగా మనం భావించి సంతోషించవచ్చును. ఆ విధంగా చేస్తారనే ఆశ ఉన్నది. ఆంధ్రులకు పూర్వ సంస్కృతి ఉన్నది చరిత్ర ఉన్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని అత్యంత హుందాతో integrity తో sincerity తో రాష్ట్ర నిర్వహణకు, కేంద్ర నిర్వహణకు కూడా వారు పునాదులు వేస్తారని, ఆంధ్ర జీవితములో నూతనమైన మార్పులు తెస్తారని ఆశిస్తూ వారిని అభినందిస్తున్నాను. దాదాపు Appropriation Bill పూర్తి చేస్తున్నాము. ఈ సమావేశాలను ఎక్కువ ఓపికతో మాకు అందరకు ఉత్సాహమునిచ్చి కార్యక్రమమును నడిపించిన తమకు నా అభివందనములు. Press వారికి, staff కు కూడా నా అభివందనములు సమర్పిస్తున్నాను. మనం అనుసరించే విధానములనుచూస్తే మన ప్రభుత్వం ఫెడరల్ విధానంలో నడుస్తోందనే విశ్వాసం కలుగుటలేదు. ఇపుడుఉన్న పద్ధతి ఫెడరల్ విధానం కాదు. కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలమీద పడుతున్నది. ఇది ఫెడరల్ విధానంలో జరుగుతున్నదా, లేదా అని ఇతర రాష్ట్రాలు ఆలోచిస్తున్నాయి. ఇతర దేశాలుకూడా ఆలోచిస్తున్నాయి. అమెరికా దేశంలో మొట్టమొదట ఫెడరల్ విధానం అమలులోనికి వచ్చిందని— అధ్యక్షా! తమరే మా చిన్నతనంలో పుస్తకాలద్వారా తెలియపరచినారు. అమెరికాలో 1955 వ సంవత్సరంలో ఫెడరేషన్ విధానంలో మార్పు వస్తున్నదని ఫెడరేషన్ రాష్ట్రాలపై ఆక్రమణ చేస్తున్నదనేభయంతో Inter-Governmental Commission అని ఒకటివేసినారు అందులో The expanding powers of the National Government seemed destined to reduce the States to mere administrative provinces అని చెప్పారు. State and local activities also continue to be reduced అని equally signicnant is the increased interest in the recognition of the importance of the State and the local Governments as essential

events in an effective federal structure అని కూడా అన్నారు. దీనిని ఉదాహరణగా తీసుకుని శ్రీ సంతానంగారు రాష్ట్రాలలో ఆదాయంతగ్గిపోతున్నది కనుక కేంద్రప్రభుత్వంనుంచి వచ్చే ఆదాయంలో రాష్ట్రాలకు ఎక్కువ వాటాను ఇవ్వాలని అన్నారు. ఆర్థిక వ్యవహారాలశాఖ మంత్రిగా శ్రీ గోపాలరెడ్డిగారు వెడుతున్నారు కాబట్టి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవహారాలు వారికి బాగా తెలుసును కాబట్టి రాష్ట్రాలకు కేంద్రంనుంచి లభించే ఆదాయం విషయమై ఎక్కువ శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాను. 260 కోట్ల ఆదాయంవచ్చే మొత్తం ఎక్సైజ్ సుంకాలలో మనకురావలసిన వాటా రావడంలేదు. ఈ విషయంలో వారు తీవ్రంగా కేంద్రంలోవత్తిడి చేయవలసిన అవసరం ఉన్నది. క్రిప్సుగారు వచ్చినపుడు కాని కాబినెట్ మిషన్ వచ్చినపుడుకాని కాంగ్రెసుసంస్థ అంగీకరించి రాజ్యాంగవిధానము ఇపుడు అమలులోఉన్న దానికంటె భిన్నమైనది. అప్పట్లో రక్షణ, రవాణా, విదేశ వ్యవహారములకు సంబంధించిన బాధ్యతలను, వాటి నిర్వహణకు అవసరమైన ధనాన్ని, వసూలు చేయగల హక్కును మాత్రమే కేంద్రం తీసుకుని మిగతా విషయాలన్నీ రాష్ట్రాలకు వదలివేయాలని నిర్ణయించారు. దీనిని అమలు జరపడంలో, ప్లానింగ్ దేశవ్యాప్తంగా వచ్చిన తరువాత క్రమంగా రాష్ట్రాలన్నీ కేంద్రం క్రింద administrative units మాత్రమే అయినాయి. రాష్ట్రాలు పెద్ద జిల్లాబోర్డులు అయినాయి. ఈ పెద్ద జిల్లాబోర్డు నుంచి కేంద్రానికి గోపాలరెడ్డిగారు వెడుతున్నారు కాబట్టి ఇకముందే వారు నిజమైన ఆర్థికమంత్రిగా వ్యవహరించ గలుగుతారని అనుకుంటున్నాను. వారు రాజ్యాంగ విధానం రీత్యా రాష్ట్రాల పరిస్థితిని అవగతం చేసుకుని రాష్ట్రాలకు ఎక్కువ ఆదాయం వచ్చేటట్లు ప్రయత్నించాలని కోరుతున్నాను. మొదట్లో అన్ని రాజకీయ పక్షాలు స్వరాజ్యం సంపాదించాలనే ఆశయంతో ఏకీభవించాయి. అదే basis మీద రాజ్యాంగ సభద్వారా రాజ్యాంగం నిర్మించుకోవడం విషయంలోను కేంద్రానికి రాష్ట్రాలకు ఉండవలసిన అధికారాల విషయంలోను ఒక అభిప్రాయానికి వచ్చారు. 1947 వ సంవత్సరం అగస్టు 9 వ తేదీన Residuary powers to the States అనే ప్రధానభాగం అంగీకరించారు. దానిని పూర్తిగా అమలు జరుపవలసిన అవసరం ఉన్నదని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్: పాకిస్థాన్ ఏర్పడినతరువాత మన రాజ్యాంగంలో కేంద్రాన్ని చాలా బలవత్తరంచేశారు. చాలా అధికారాలు రాష్ట్రాలనుంచి తీసివేసారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: అదే నా complaint రాజ్యాంగంలో ఉన్న విషయం అమలులోనికి వచ్చుసరికి చాలా మార్పువచ్చింది. రాజ్యాంగాన్ని కూడా సవరించాలని చెప్పడానికి నాకు అధికారం ఉన్నది. నిష్పవే

కృష్ణమీనన్‌గారు చెప్పారు. రాజ్యాంగంలో ఉన్నంతవరకు అంగీకరిస్తాము; కాని రాజ్యాంగాన్ని మార్పుచేయాలని కోరడానికికూడా హక్కు ఉన్నదని చెప్పారు. ఆ ప్రాతిపదిక మీదనే నేను చెబుతున్నాను. కేంద్రానికి రాష్ట్రాలకు ఉండే హక్కులు, జిల్లాలకు పంచాయితీలకు ఉండే హక్కులు, వీటికిని సంబంధించిన మెడ్యూల్సు పరిశీలించి సరిగా నిర్వచనచేసేకృషి గోపాలరెడ్డిగారు చేయాలని కోరుతున్నాను. ప్రజాస్వామ్యాన్ని వికేంద్రీకరించాలని (decentralisation of democracy) మనం ప్రయత్నం చేస్తున్నాము. దీనిని పూర్తిగా అమలుచేయడానికి చాలా కాలం పట్టేటట్లున్నది. అయినా ఆ ప్రయత్నంలోను పురోగమనంలోను మనం ఉండకపోయినట్లైతే చాలా నష్టంవస్తుంది. అమెరికాలో ఫెడరల్ విధానం ఉంది, రష్యాలో నియంతృత్వం ఉందని అంటారు. అక్కడకూడా పరిపాలనలో వికేంద్రీకరణ కావాలి అంటున్నారు. చైనాలో పార్లమెంటరీ విధానంలో మార్పులు చేయాలని అంటున్నారు. Parliamentary decentralisation కావాలి. ప్రస్తుతం ఉండే డిపార్టుమెంటల్ పద్ధతి తీసివేయాలి. కేంద్ర ప్రభుత్వంలో మంత్రిత్వాలను అన్వయించడానికి శాఖలు పెడుతున్నారు. ఏమైనప్పటికి డిపార్టుమెంటులు ఒకదానికొకటి అనుబంధంగా ఉంచేటట్లు, సమన్వయం చేసేటట్లు departmental standing Committees అనో Standing Committees of the Ministry అనో కొంత మంది శాసనసభ్యులతో కలిపి పెట్టినట్లైతే ప్రభుత్వనిర్వహణ బాగా సాగడానికి దుబారాఖర్చు తగ్గడానికి, అనవసర నిర్ణయాలు లేకుండా ఉండడానికి, ఎప్పటికప్పుడు checking ఉండడానికి వీలుంటుంది. రాష్ట్రానికి వచ్చే ఆదాయం చేసే ఖర్చు విషయమై Accountant general audit జరుగుతుంది. కాని వారు audit చేసి మనం చూసేసరికి అంతా Postmortem వ్యవహారం తప్ప మరేమీ లేకుండా ఉంది. మనం వేసుకున్న Estimates Committee కొంత పని చేసింది. అందులో చాలా గర్వించదగినది ఉన్నది. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ Estimates Committees వచ్చిన తరువాత ప్రజాధనం ఎట్లా ఖర్చు అవుతున్నదో ఎప్పటికప్పుడు చూడడానికి అవకాశం వచ్చినది. దీనిని సద్వినియోగం చేసుకుని ప్రస్తుత audit పద్ధతిలో మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. పరిపాలనా వ్యవస్థలో కూడా మార్పులు తీసుకురావాలి.

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం మాత్రమే ఉన్నది; I cannot be partial to the hon. Member.

శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య : వ్యవధి ఎక్కువలేదు. కనుక ఒక్క విషయం మాత్రం మనవి చేస్తాను. ఎన్నాళ్ళనుంచియో తపించిన విశాలాంధ్రం వచ్చింది. అనేకమైన అభిప్రాయాలు వస్తున్నాయి. కొన్ని యథార్థమే కావచ్చును.

కొన్ని స్వార్థపరత్వంవల్ల కావచ్చును. వీటన్నింటిని సమన్వయ పరచుకుని భవిష్యత్తులో వచ్చే యువకులకు ఉన్నతమైన ఆశయాలతోను నిజాయితీ కలిగిన ప్రజానీకంతోను సంస్కృతి చరిత్ర కలిగిన జాతితో ఆంధ్రదేశాన్ని అందించ వలసి యున్నది. ఇందు నిమిత్తమై తెలుగు భాషలో వ్యవహారాలు సాగించ వలసి యున్నది. హిందీలో జరిగే పార్లమెంటరీ విధానం వారికే అర్థము కానట్లున్నది. ఉత్తర ప్రదేశ్‌లోను బీహారులోను హిందీలో వ్యవహారాలు జరుగుతున్నట్లే ఇక్కడ వ్యవహారాలు తెలుగులో జరుగవలసి యున్నది. రాబోయే బడ్జెటు పూర్తిగా తెలుగుతోనే వస్తుందని ఆశిస్తున్నాను. ఆంధ్రుల integration పూర్తిగా జరుగక పోతే, ఇంత చరిత్ర భారంతో నిర్వహించ బడిన విశాలాంధ్ర ఉద్యమం భవిష్యత్ జనానికి ఉపయోగించకుండా స్థానికాభి మానముతోనో దురభిమానంతోనో నడిపించినట్లు అవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా వచ్చిన బడ్జెటు ఇది. క్రిందటి సంవత్సరం accounts చేసి తరు వాత బడ్జెటుగా తీసుకున్నాము. ఈ బడ్జెటును అమలు జరుపునప్పుడు ఆంధ్ర ఐకమత్యానికే కాకుండా భవిష్యదాంధ్రాభ్యుదయానికి సునిశితమైన పునాదిని ఏర్పరచి ఆంధ్రులందరు సమైక్యమై ముందునడుచునట్లు చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ ఎన్. సి. శేషాద్రి (రాయదుర్గం) : అధ్యక్షా, గౌరవ ఆర్థికశాఖా మాత్యులు కేంద్రప్రభుత్వ మంత్రిగా ఢిల్లీకి వెళ్ళబోయే సందర్భంలో నిన్ననో, మొన్ననో ఏర్పాటుచేసిన వీడ్కోలు సభలో మాట్లాడుతూ వారు ఒక వాక్యాన్ని చెప్పినారు.

అయితే, ప్రస్తుతం ప్రభుత్వం పన్నుల విధానాన్ని చూచినట్లయితే వారు చెప్పిన వాక్యానికి ఇక్కడ జరుగుతున్న వ్యవహారాలకు వ్యత్యాస మున్నదని, ఏదో ఒక విభిన్నత్వం ఉన్నదని స్పష్టమౌతుంది. సుమారు 3, 4 నెలలక్రిందట యీ శాసనసభ వ్యాపారంపంటలపై పన్నువిధించే ఒక శాసనాన్ని ఆమో దించినది. దాని ప్రకారంగా వేరుసెనగ, ప్రత్తి మొదలయిన పంటలపై ఎక రానికి రు. 1 చొప్పున అదనపుపన్ను వసూలు చేయడానికి ప్రభుత్వం నిశ్చయిం చినది. అయితే, ఆ శాసనంలోఉన్న ఒక క్లాజు రీత్యా ఏ కారణములచేతనైనా పంటలు పోయినా, లేక సరైన ధరలు లేకపోయినా పూర్తిగా గాని కొంత భాగంగాని ఈ అదనపు పన్నును తగ్గించడానికి ప్రభుత్వానికి అధికారం ఉంటుం దనే యీ అవకాశం ఉన్నది. అయితే ఆచరణలో యీ క్లాజు సరిగా పాటించ బడడంలేదు. ఈ సంవత్సరం రాయలసీమ ప్రాంతమంతటిలోకూడా వేరుసెనగ, ప్రత్తి పంటలు దెబ్బతిన్నవి. కాని వాటికి పన్ను మినహాయించడం జరుగలేదు. ప్రత్తి పంటకు సంబంధించినంతవరకూ యీ నాటికీ కలెక్టరులనుండి ప్రభుత్వ

మునకు ఫైనల్ రిపోర్ట్సు రాలేదు. ఇదివరలో కలెక్టరులు పంపించిన రిపోర్టులు నవంబరు, డిసెంబరు నెలలనాటి పరిస్థితులను తెలియజేస్తాయేగాని పంట రైతుల చేతికివచ్చు నాటి పరిస్థితులను తెలియజేయవు. అందుచేత కలెక్టరు ఈసమస్యను వాస్తవిక దృక్పథముతో పరికిస్తున్నారా ? అనే అనుమానం కలుగుతున్నది. మామూలుగా ప్రత్తి చెట్లు నవంబరు, డిశంబరు మాసములలో వచ్చగానే ఉంటాయి. ఫిబ్రవరి, మార్చి నెలలు వచ్చేసరికిగాని పంటలవిషయం తెలియదు. అయితే ఫిబ్రవరి, మార్చినాటికి పన్నులన్నీ వసూలు చేయడం జరుగుతున్నది. అటుతరువాత, పంటతక్కువ పండినందుకు రైతులకు సహాయం చేయదలచినా లాభంవుండదు. ప్రభుత్వ బొక్కసములోనికి పోయిన డబ్బు వాపసు రావాలంటే ప్రతి స్టేజిలోనూ కందరవేస్తేనేగాని డబ్బు వాపసురాదు అనే విషయం అందరకూ తెలిసినదే. కాబట్టి వాస్తవిక దృష్టితో యీ విషయములన్నింటినీ పరికించి యీ సంవత్సరం పన్నును పండినపంటలనాధారంగా చేసుకొని ముందు సంవత్సరం వసూలు చేసేటట్లుగా చేస్తే బాగుంటుందని అనుకొంటున్నాను.

ఆహార ధాన్యాలపై సేల్సు టాక్సు ఉండవలెనా, లేదా అనే విషయం ఈ శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు, మన రాష్ట్రంలో ఇందువల్ల 1¾ కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నది. కనుక ఈ పన్నులు తీసివేసే అభిప్రాయం ఈ ప్రభుత్వమునకు లేదని చెప్పడం జరిగింది. అయితే, ఈ పన్ను వేయడంవల్ల సామాన్య ప్రజానీకానికి ఏవిధముగా నష్టము కలుగుతున్నది ప్రభుత్వం యోచించినట్లు లేదు. కేవలం 1¾ కోట్ల రూపాయలకోసం ఈ పన్నును విధించుచున్నందువల్ల బీదలు ఎంత బాధ పడుతున్నారో ఆలోచించవలెనని మనవిచేస్తున్నాను.

రు. 7500 లో, లేక రు. 10,000 లో టరనోవర్ ఉన్న ప్రతి చిన్న వ్యాపారస్తునివద్ద పన్ను వసూలు చేయవలసి ఉన్నందువలన 1 బస్తా లేక 2 బస్తాలు అమ్ముకునేవారివద్దకుకూడా సేల్సు టాక్సు ఆఫీసరు రావడం, అక్కడ పెద్ద గలభా కావడం, ఎక్కడి ధాన్యం అక్కడ వదలిపెట్టి వెళ్ళిపోవడం జరుగుతున్నది. ఒకవైపు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇందులో సేల్సు టాక్సు డిపార్టుమెంటు ఉద్యోగస్థులు చేసే అవకతవకలవల్ల ఆహార ధాన్యాలు కొనే వారిపైకూడా ఇంకా అధికంగా ధరలు పడుతున్నవి. ఇట్టి పన్నును ఇతర రాష్ట్రములలో విధించినా మనకు వచ్చినంత ఆదాయం వారికికూడా వస్తుంది. అయినప్పటికీ, ఈ విధానాన్ని, ఆ రాష్ట్రాలవారు అనుసరించడంలేదు. కేవలం మన ప్రభుత్వంవారు మాత్రమే రు. 1¾ కోట్ల కోసం పన్నును విధించినట్లు కనబడుతున్నది. ప్రతి పేదవానిమీద పడే ఈ పన్నుకు బదులు ఇంతకన్న ప్రొగ్రెసివ్ టాక్సేషన్ మెజర్ ఏదైనా ప్రతిపాదించినట్లయితే దానిని ఒప్పు

కుంటాము. కాబట్టి ఆహార ధాన్యాలపై సేల్సు టాక్సును రద్దు చేయవలెనని కోరుతున్నాను.

తుంగభద్ర ఎగువకాలవకు ఈ సంవత్సరం, 50 లక్షల రూపాయలు కేటాయించారు. రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయవలసి ఉన్నప్పటికీ ఈ పని చాలా మందకొడిగా జరుగుతున్నది. ఈ పరిస్థితులలో ఇది తృతీయ పంచవర్ష ప్రణాళికలోనికి పోయే ప్రమాదమున్నదని మనవి చేస్తున్నాను. ఒక్కొక్క ప్రణాళిక కాలంలో 4,5 మేజర్ ప్రాజెక్టులను తీసుకోవడంవల్ల ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేసుకోలేక పోతున్నాము. అందువల్ల మన శక్తికి తగినట్లుగా ప్రాజెక్టులను తీసుకోవలసి ఉంటుంది. తుంగభద్ర ఎగువ కాలవకు ఈ ఏడాదికి 50 లక్షల రూపాయలను మాత్రమే కేటాయించినారు. కాబట్టి దానిని ఈ రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో పూర్తి చేయడం సాధ్యం కానట్లు కనిపిస్తున్నది. కాబట్టి యీ ప్రాజెక్టు విషయంలో హెచ్చు శ్రద్ధచూపి తొందరలో పూర్తి చేయవలెనని కోరుతున్నాను.

భైరవానితిప్ప ప్రాజెక్టు పూర్తి అయినది. జూన్ నెలలో రైతులకు నీళ్ళు ఇచ్చుటకు అవకాశమున్నది. అయితే మైసూరు ప్రదర్శిస్తున్న వైఖరివల్ల కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసివస్తున్నది. జూన్ నెలకు నీళ్ళు ఇస్తామని ఒక వైపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు చెబుతున్నప్పటికినీ మైసూరు ప్రభుత్వం నీటితో మునిగిపోయిన ప్రాంతాల ప్రజల పునరావాసానికి ఏర్పాట్లు చేసేదాకా ఏమి చేయరాదని అన్నందువల్ల రైతులకు నీటిని సరఫరా చేయడానికి అభ్యంతరం కలుగుతున్నది. ఈ విషయంలో తగుశ్రద్ధ వహించి జూన్ నెలాఖరుకైనా రైతులకు నీరు లభ్యమగునట్లు చేయగోరుతున్నాను. బళ్ళారి జిల్లాబోర్డునుంచి కర్నూలు, అనంతపూర్ జిల్లాబోర్డులకు డబ్బురావలసి ఉన్నట్లు ప్రభుత్వానికి తెలుసును. మన ప్రభుత్వ ప్రతినిధులు బెంగుళూర్ వెళ్ళి మనకూ వారికీ మధ్య లావాదేవీలు ఎస్సెట్స్ అండ్ లయబిలిటీస్ తేల్చుకొనిరావడం జరిగింది. అయితే యీనాటివరకు ఉపాధ్యాయులకు రావలసినడబ్బు రాలేదు. ఇటువంటి మొత్తము దాదాపు 4, 5 లక్షల రూపాయలు మాత్రమే ఉంటుంది. కనీసం యీ స్వల్పమొత్తమునైనా అనంతపూర్ కర్నూల్ జిల్లాబోర్డులకు మన ప్రభుత్వం అడ్వాన్సు చేసినట్లయితే పౌర ఉపాధ్యాయులకు కావలసిన ప్రోవిడెంట్ ఫండ్, తదితర మొత్తాలు ఇవ్వడానికి అవకాశముంటుంది కాబట్టి సౌకర్యం కలుగచేయవలెనని మనవిచేస్తున్నాను.

శ్రీ యస్. నారాయణప్ప (గుత్తి- జనరల్) : అధ్యక్షా, ఇప్పుడు మన ఆర్థిక శాఖామాత్యులు డాక్టర్ గోపాలరెడ్డిగారు ప్రతిపాదించిన అప్రోప్రియేషన్

బిల్, సప్లిమెంటరీ డిమాండ్సు—వీటన్నింటినీ సమర్థిస్తూ, కొన్ని సూచనలు మీద్వారా ప్రభుత్వమునకు చేయదలచుకొన్నాను. ఈ బడ్జెటుపై ప్రసంగ సందర్భంలోనే గౌ. సభ్యులు అయ్యపురెడ్డిగారు మాట్లాడుతూ—యిది గోపాల రెడ్డిగారు ప్రతిపాదించే కడసారి బడ్జెటు అని, వారు కేంద్ర ఆర్థికమంత్రిగా వెళ్లే అవకాశాలు త్వరలో వస్తాయని చెప్పినమాట ధృవపడి, వారు కేంద్ర ప్రభుత్వంలో ఆర్థికశాఖ వ్యవహారాలు నిర్వహించే మంత్రిగా వెళ్ళుచున్నారు. వారు భవిష్యత్తులో గొప్ప కీర్తిని, ఘనతను సంపాదించి ఆంధ్రప్రదేశ్‌కు పేరు ప్రతిష్ఠలు తేవడమేగాక, యావద్భారత దేశములో ఒక ప్రముఖస్థానాన్ని అలంకరిస్తారని నమ్ముతూ అందరమూ సంతోషపూర్వకంగా వారిని ఆశీర్వదించి పంపుదాము. వారు యీ ప్రభుత్వములో ఆర్థికశాఖను ఎంతో సమర్థనీయంగా నిర్వహించి ఎన్ని బాధలువచ్చినా, ప్రజలనుంచి ఎన్ని తొందరలు వచ్చినా పన్నులు వేసి ప్రభుత్వస్థాయిని నిర్దుష్టంగా బలపరచి నడిపించారు. ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి నాయకత్వాన యీ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా ఉండి, సమర్థనీయంగా ప్రభుత్వ కార్యక్రమములు నడిపి కేంద్రప్రభుత్వములోని పెద్దల మన్ననలను పొంది గౌరవము సంపాదించుకొన్నారు. అది మనమంద రము సంతోషించవలసిన విషయము.

ఈ సందర్భంలో ముఖ్యంగా నేను మనవి చేయదలచుకొన్నది—రాయల సీమ ప్రాంతంలో ముఖ్యమంత్రిగారు సంచారము చేసినప్పుడు నల్లరేగడి ప్రాంతంలో పత్తిపంట, తెల్లజొన్నపంట బాగున్నవని, మంచిపంట వస్తుందని అనుకొన్నారు. మంచిపంట వస్తుందని ప్రజలుకూడ ఆశించారు. కాని అను కొన్నంత పంట రాలేదు. ఈ రెండు పంటలు పోయాయి. వేరుశనగ మొదటే దెబ్బతిన్నందున, రైతుల ఆందోళన, వారిబాధలు ప్రభుత్వం గుర్తించి, ఆ పంట మీద సర్‌చార్జి మొత్తము రద్దుచేశారు. ఇప్పుడు ఈ సందర్భంలో ప్రభుత్వమునకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. Land Revenue సస్పెండ్ చేయవలసిన అవసరం లేదు. పత్తిపంట మీద సర్‌చార్జి రద్దుచేయించమని విజ్ఞప్తులు పంపాము. కలె క్టరుగారు రిపోర్టు పంపించారు. అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్థికమంత్రిగారు వెళ్ళేసందర్భంలో రైతాంగానికి ఈ స్వల్ప సహాయం చేయ డానికి సదుపాయాలు చేస్తారని ఆశిస్తున్నాను.

ఉరవకొండలో నూలుమిల్లు స్థాపనకు, ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేయ బడింది. పరిశ్రమలుకూడా వారే నిర్వహిస్తున్నారు. పరిశ్రమలద్వారా దేశానికి ఆర్థికంగా సహాయం చేయడానికి, నిరుద్యోగ నివారణకు ఎక్కువ కృషి చేస్తున్నారు. పరిశ్రమలకు ముడిసరుకు పంపించేవారికి ఎక్కువ చేయూత నిస్తున్నారు. పరిశ్రమల సందర్భంలో ఎవరువెళ్ళి సంప్రదించినా ముఖ్యమంత్రి

గారు తగు ప్రోత్సాహం యిచ్చి తమ సలహాలు యిస్తున్నారు. ఉరవకొండలో రైతాంగం పండించే పత్తిపంట విశేషంగా ఉన్నది. గుంతకల్లుకు ప్రతి సంవత్సరం 10 వేల జేళ్ళు రవాణా చేస్తున్నారు. కాని ఆ పంట అక్కడనే వినియోగమయ్యే సదుపాయాలు ఉన్నవి. ఒక నూలుమిల్లు స్థాపిస్తే అక్కడివారికి ఎక్కువ లాభ దాయకంగా ఉంటుంది. రైతులుకూడ చాల ఉత్సాహంగా ఉన్నారు. ముఖ్య మంత్రిగారు, సహకారశాఖామంత్రి మెహిదీ నవాజ్ జంగ్ గారు వచ్చినపుడు రైతాంగం సమావేశమై నూలుమిల్లు స్థాపనగురించి విజ్ఞాపన చేశారు. వారు All India Handloom Board వారిని 10 లక్షలు సెస్ ఫండ్ నుంచి యివ్వమని తెలిపినట్లు తెలుస్తోంది. కాబట్టి యీ విషయం పునరాలోచించి, ముఖ్యమంత్రి గారు - యీ పరిశ్రమలశాఖను వారే స్వయముగా నిర్వహిస్తున్నారు కాబట్టి, ఆ ప్రాంతంలోని రైతాంగమునకు పనిపాటలు కల్పించడానికిగాను యీ నూలు మిల్లు స్థాపనకు ప్రయత్నించాలని ప్రార్థిస్తున్నాను.

Electricity Demand పైన మాట్లాడే అవకాశం దొరకలేదు. గుంత కల్లులో పెద్ద సబ్ స్టేషన్ ఉన్నది. తుంగభద్ర పవర్ అక్కడనుంచి తెచ్చి మా ప్రాంతమునకు సరఫరా చేయవచ్చును. అక్కడ బావులక్రింద వ్యవసాయమును అభివృద్ధిచేసే సదవకాశం ఉన్నది. గుంతకల్లునుంచి పవరుకోసం ప్రపోజలు ప్రభుత్వానికి పంపాము. దాదాపు రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. కాని అది practical గా అమలులోకి వచ్చేస్థాయికి యింకా రానట్లు కనబడుతోంది. ఆర్థిక అభావం ఏర్పడిందని Electricity శాఖామంత్రిగారు చెప్పారు. గుంతకల్లునుంచే ఒక లైను పెంచెలపాడు, గజేకల్లు, దొనేకల్లు, రామాపురం, రిడపనకల్లు, కొట్టాలపల్లి, వేల్పుమడుగు,—ఆ ప్రాంతాలకు తీసుకుపోయి ఉరవకొండలో ఉన్న స్టేషనుకు connect చేస్తే ఆ ప్రాంతంలో పల్లెలకు ఎక్కువ ఉపయోగం ఉంటుంది. వారికి మంచినీటి సౌకర్యముకూడ ఏర్పడుతుంది. నీటి అభావం తీరి రోగబాధా నివారణ జరుగుతుంది. పంటలు అభివృద్ధి చేసేందుకు రైతులకు సదుపాయం కలుగుతుంది. ఉరవకొండనుంచి లత్తవరం, సెకాన్ పల్లి, చిన్నముష్టూరు, ఆముదాల అనే గ్రామాలు ఉన్నవి. ఒక్కొక్క గ్రామములో 50, 60 బావులు ఉన్నవి. కపిల బావులక్రింద సేద్యం చేస్తున్నారు. చాలా ఎక్కువ కష్టముతో అక్కడ సేద్యము సాగుతున్నది. రైతులు ప్రభుత్వమునకు విజ్ఞప్తులు పంపారు, పరిశీలన జరిగి estimates తయారుచేశారు. ఆ స్కీములను వెంటనే మంజూరుచేసి రైతాంగానికి మేలు చేయాలని తమద్వారా వారిని కోరుతున్నాను.

మా ప్రాంతంలో ముఖ్యంగా తుంగభద్ర ఎగువకాలువవల్ల ఉపయోగ మున్నది. ఇప్పుడు మిత్రులు శేషాద్రిగారు చెప్పినట్లు తుంగభద్ర ఎగువకాలువకు

కేటాయించిన మొత్తం చాలా తక్కువ. ఏ విధంగానైనా ఆ మొత్తమును హెచ్చుచేయవలెనని కోరుతున్నాను. Mid Pennar Project గార్లదిన్నె వద్ద పని ప్రారంభించారు. ముఖ్యమంత్రిగారు రెండుసార్లు వెళ్ళి చూశారు. శంకు స్థాపన చేశారు. పనులుజరుగుతున్నాయి. కాని డబ్బు తక్కువ కేటాయించ డమువల్ల పనులు చురుకుగా జరుగుట లేదు. ఆ పనులు త్వరగా జరుపుటకు సబ్-డివిజన్ను పెట్టించి ఉరవకొండ దగ్గరగాని, కనైకల్లువద్దగాని వెంటనే కాలవలు త్రవ్వించే ప్రయత్నం చేస్తారని, అందుకు ఎక్కువ allotment చేస్తా రని మీ ద్వారా మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ సి. పి. తిమ్మారెడ్డి (సిర్వేల్): అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. ఇప్పుడు మన సంస్కృతిలో మూడు రకాలు కలిసి ఉన్నవి— 1. ఇంగ్లీషువారి సంస్కృతి, 2. ఆంధ్ర సంస్కృతి, 3. హైదరా బాదుకు వచ్చిన తరువాత నవాబులు, జమీందార్ల సంస్కృతి— ఈ మూడు రకాల సంస్కృతులలో చేరిపోయాము. వీటన్నింటి సమన్వయం చాలా అత్య వసరంగా కనిపిస్తున్నది. ఈ మూడు సంస్కృతుల సమన్వయము, ఒకే త్రాటి మీద నడవగలిగితేనే ప్రయోజనకరంగా ఉంటుందిగాని లేకపోతే ఏమీ లాభం ఉండదు. ఈ పరిస్థితులలో ఎక్కడ చూచినా అసంతృప్తి బయలుదేరింది. కారణం తెలియదు. కోటానుకోట్ల డబ్బు ఖర్చు అవుతున్నది. ఏ రూపంగా ఉపయోగపడుతోందో అర్థము కావడములేదు. ఇంతడబ్బు ఖర్చు అవుతున్నా అసంతృప్తికి కారణం ఏమిటి ? ఈ అసంతృప్తికి కారణం ప్రజలలో ఉన్నదా, ప్రభుత్వంలో ఉన్నదా, ప్రభుత్వ ఉద్యోగులలో ఉన్నదా అనే విషయం మనం గమనించాలి.

ప్రజాప్రభుత్వమైనా, ఏ ప్రభుత్వమైనా ప్రజల అభిమానానికి పాత్రులు కావాలని చూస్తుంది. ప్రజలకు విరుద్ధమైన భావాలు కలిగి ఉండాలని ఏ ప్రభు త్వము కోరుకోదు. మనం ఇన్ని ప్రణాళికలు అమలుజరుపుతున్నప్పటికీ, ఇంకా కొంతమందికి అసంతృప్తి ఉన్నదంటే ఇందుకు కొన్ని కారణాలు ఉండితీరాలి. ప్రజాస్వామ్యములో అనేకమందికి అనేక అభిప్రాయాలు ఉండవచ్చును. మనం ఇరవైయో శతాబ్దంలో ఉన్నాము. ఎన్నో రకాలైన మార్పులతో కూడు కొన్నటువంటి యీ శతాబ్దంలో మనం అనేక విషయాలు చూశాము. ఎన్నో విషయాలు చూస్తున్నాము; ఇంకా ఎన్నో విషయాలు చూడబోతాము. ప్రతి వ్యక్తి దేశం అంటే ఏమిటో, వ్యక్తులు అంటే ఏమిటో, దేశానికి వ్యక్తు లకు ఉన్న సంబంధాలు ఏమిటో అంతర్జాతీయ సంబంధాలేమిటో తెలుసు కొన్నప్పుడే సంపూర్ణమైన ప్రజాస్వామ్యం రావటానికి సాధ్యం అవుతుంది.

అంతర్జాతీయంగా చూస్తే, వైజ్ఞానికంగా అభివృద్ధి పొందిన దేశాలు ఎన్నో ఉన్నాయి. ఆటంపవర్ ఎక్కువగా ఉన్న దేశాలకు ఎక్కువ విలువ ఉంటున్నది. ఎవరైనా, ఏదేశంలోనైనా శాంతియుతమైన మాటలు మాట్లాడినపుడు తప్పని సరిగా ఆ దేశానికి ఒక "తూకం" కావాలి. అంటే ఒక "శక్తి" కావాలి. గొడ్డలికి తూకం అవసరం. మంగలి కత్తికి పదును ఎక్కువ ఉండవచ్చునుగాని, దానికి తూకం అవసరము కాదు. అట్లాగే దేశంలో ఉన్న పరిస్థితులను చక్క దిద్దాలంటే ఒకవిధమైనటువంటి శక్తి కావాలి. ఇటువంటి శక్తిని సంపాదించటం ప్రతి దేశానికి అవసరం.

మనదేశం స్వాతంత్ర్యం సంపాదించుకొన్న తరువాత ఎన్నో మార్పులు జరిగాయి. మనకు ఆంధ్ర రాష్ట్రం రావటం, ఈరాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వాలు మారిపోవటం, కొందరు నాయకులు, మంత్రులు, యం. ఎల్. ఏ లు మారి పోవటం జరుగుతూ వచ్చింది. ఇందులో కొందరు దిగజారిపోవటం, కొందరు అభివృద్ధిలోకి రావటం మామూలుగా జరుగుతూ ఉంటుంది. ఈ పరిస్థితులు చూసినవారికి, కొందరికి అసంతృప్తిగా ఉంటుంది. కొందరికి తృప్తిగా ఉంటుంది. ఈ అసెంబ్లీలో అన్నిరకాలవారు ఉండవచ్చు. ప్రతిపక్షంవారు ఉండవచ్చు. త్రిమూర్తులుకూడ బయలుదేరవచ్చు. ఈవిధంగా చూస్తే, ఎన్నో పరిణామాలు జరిగినతర్వాత మనం ఈవిధంగా ఇక్కడకు వచ్చాము. ప్రతి మానవుడు ప్రపంచంలోకి ఒక నిర్ణయమై వచ్చాడు. ఆ మానవునికి కర్మానుసారంగా వ్యవహారం జరుగుతూ ఉంటుంది. కాని మానవుడు తన బుద్ధి పనిచేసింది అంటాడు; తన తెలివి పనిచేసింది అంటాడు; కాని బుద్ధి కర్మానుసారిణి అన్న విషయం అందరికీ తెలిసినవిషయమే. బుద్ధి గ్రాహ్యం అతీతం అన్నారు. ఆ అతీతమైన శక్తులను ఎంత దూరమైనా తీసుకువెళ్లే శక్తి 'తెలివి' కి కూడా ఉన్నది. కాబట్టి ఒకరి తెలివి ఏమిటో, ఒకరి గొప్పతనం ఏమిటో, ఒకరి చిన్న తనం ఏమిటో,— లేదు. సుఖదుఃఖాలకు కారణం ఏమిటంటే.— ఉన్నటువంటి పదవికంటె క్రిందికి దిగజారిపోతే దుఃఖం, ఉన్నటువంటి పదవికంటే పైకిపోతే సుఖం. నేటి రోజుల్లో ఎక్కడ చూసినా నిస్పృహ కనుపిస్తుంది. నిరుత్సాహం కనుపిస్తుంది. దానికి కారణం, మనం అభివృద్ధిలోకి పోతున్నామా లేదా అని ఆలోచిస్తున్నాము. తక్కువ జీతగాళ్ళంతా ఎక్కువ జీతాలు కావా లంటున్నారు. యం. యల్. ఎ. లంతా మంత్రులు కావాలంటున్నారు. మంత్రులంతా నాయకులు కావాలంటున్నారు. ఈ విధంగా దృష్టిలో పెట్టు కొని మనం ప్రపంచంలో సంచరిస్తే లాభంలేదు. గుఱ్ఱానికి ముందు బండి ఉంటే సుఖంలేదు, బండికి ముందు గుఱ్ఱం ఉండాలన్నట్లు కోరికలు వెనక ఉండి మనం ముందు వెళ్ళాలి. అసంతృప్తికి కారణం ఏమిటంటే, ముందు కోరికలు తరు

వాత పదవులు బయలుదేరుతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో శాంతియుత మైనటువంటి గవర్నమెంట్‌ను స్థాపిస్తే తప్ప, ఇక్కడున్న అందరూ ఒకత్రాటిపై నడిస్తే తప్ప, నాయకులకు అందరూ బలవత్తరమైన సపోర్ట్ ఇస్తే తప్ప, మనం అభివృద్ధి పొందము.

అంతేకాకుండా, దేశంలో అవినీతి ప్రబలిపోతోంది. నిజాయితీ లేకుండా పోతోంది. లంచగొండితనం ఉన్నది. అవినీతి పోవాలంటే, నీతి కావాలి. అందుకు మనం ఏమి ప్రయత్నం చేస్తున్నాము అన్నది ఆలోచించాలి. ఇప్పుడు ఉన్నటువంటి ప్రజానీకానికి సరిపోవునంత ఉత్పత్తి పెరగాలి. మనకు స్టర్లింగ్ నిల్వలు పెరగడానికి ఉత్పత్తి వృద్ధికావాలి. ఉత్పత్తి అభివృద్ధి చేయటానికి ప్రజలలో ఉత్సాహం ఉండాలి. కాని ఈనాడు ప్రజలు నిరాశతో, నిరుత్సాహంతో, నిస్పృహతో ఉంటున్నారు. రైతులకు ఈనాడు ప్రభుత్వంవారు ఎంత సహాయం చేస్తున్నారు? వారికి ఏమి సహకారం ఇస్తున్నారు? రైతుకు ప్రోత్సాహం కల్గిస్తున్నారా? వారిని దృష్టిలో పెట్టుకొంటున్నారా? కష్టపడి ఉత్పత్తులు ఎక్కువచేసి, కృషిచేసే పల్లెటూరివారు పట్నంలోకి వస్తే, వారిని అనాగరికులని అనటం ఏమిటి? పట్నములలో నాగరికత ఉన్నదని అనుకొనే పెద్ద మనుష్యులంతా పల్లెటూళ్ళకు పోవటానికి అసహ్యపడుతున్నారు. పల్లెటూళ్ళలో ఉండే తమ తల్లిదండ్రులను సోదరులను చూసి అసహ్యపడే నాగరికులు ఎంతమందిలేరు? పల్లెటూళ్ళలో పెరిగి పెద్దవారు అయినవారేనా, ఈ విధంగా మాట్లాడవలసింది? ఈ విధంగా మాట్లాడే వ్యక్తిని "తల్లికడుపులో కాలు రాచిన వ్యక్తి" అని అంటారు.

నేటి విద్యావిధానంలో పొరపాటు ఉన్నది. విద్యను అభివృద్ధిలోకి తీసుకురావాలి, విద్యగురించి ఒక ఉదాహరణ చెబుతాను. కౌరవులు ఒక పంతులుదగ్గర చదువుతూ వచ్చారు. వారు చదివిన పాఠములో మొదటి పదం 'అబద్ధం ఆడకూడదు', రెండవపదం 'కోపం ఉండకూడదు' అన్నది ఉన్నది. ఒక రోజున ఆ స్కూల్‌కు ఒక ఎగ్జామినర్ వచ్చి పిల్లలను ఎగ్జామిన్‌చేశాడు. ధర్మరాజు ఎడల ప్రేమగల పంతులు మొదట ధర్మరాజునే పరీక్ష చేశాడు. ఆ పదములను చెప్పమన్నాడు. ధర్మరాజు "నేను మొదటి పాఠంలో మొదటిమాట నేర్చుకొన్నాను. రెండమాట నేర్చుకోటానికి నేను ఇంకా ప్రయత్నం చేస్తున్నాను. ఆ రెండో పదం నాకు వచ్చిందో లేదో నాకు తెలియటంలేదు." అని అన్నాడట. ఆ ఎగ్జామినర్ వెళ్ళిపోయిన తర్వాత, యాతనికి ఏమీచదువు రాలేదని పంతులుకు కోపంవచ్చి అతని వళ్ళంతా బ్రద్దలకొట్టాడు. "వారు యుధిష్ఠిరులవారే. వారిని ఎందుకు కొట్టానని" ఆ పంతులు తర్వాత ఆలోచించాడట. ఆవిధంగా ఆలోచించి తిరిగి ధర్మరాజును పిల్చి "ఏమిటి, నీకెందుకు పాఠం రాలేదు" అన్నాడు.

"మొదటిపదం అబద్ధం ఆడకూడదని ఉంది. అబద్ధం ఆడకుండా ఉండటానికి ప్రయత్నం చేశాను. రెండవపదం కోపం ఉండకూడదని ఉంది. మీరు నా వళ్ళంతా బ్రద్దలుకొట్టారు. నాకు కోపంరాకుండా చూద్దామని ప్రయత్నం చేశాను. కాని నేను ఎంత ప్రయత్నంచేసినా, లోపలఉన్న కోపం పైకివస్తూ ఉన్నది.........

మిస్టర్ స్పీకర్ : టయిమ్ అయిపోయింది.

శ్రీ సి పి. తిమ్మారెడ్డి : ఒక్క శాంతిపర్వం చెప్పి ముగిస్తాను.

మిస్టర్ స్పీకర్ : లేదు.

శ్రీ సి. పి. తిమ్మారెడ్డి : ఓం శాంతి...శాంతి......

శ్రీమతి వై. సీతాకుమారి (భాన్సువాడ) : అధ్యక్షా, వారు చెబుతున్నవన్నీ బడ్జెటుకు సంబంధించినవేనా ?

మిస్టర్ స్పీకర్ : అన్నీ బడ్జెటుకు సంబంధించినవే.

*శ్రీ కె. రాజమల్లు (సిరిపూరు - జనరల్) : అధ్యక్షా, ఈ ఎప్రోప్రియేషన్ బిల్లును నేను ఆమోదించటం లేదు. గత సంవత్సరం నేను బడ్జెటుపైన మాట్లాడుతూ, డిపార్టుమెంటులకు కేటాయించిన డబ్బు సక్రమంగా ఖర్చు అయ్యేటట్లు చూడవలసింది అని చెప్పాను. అందుకు ఒకవిధమైన తనిఖీ ఉండాలని చెప్పాను. కాని అటువంటి ఏర్పాట్లు జరగలేదు. కేటాయించిన డబ్బు ఏవిధంగా మిస్ఎప్రాప్రియేట్ చేయబడిందో, నేను 2, 3 ఉదాహరణలు చెబుతాను.

ఆదిలాబాదు తాలూకా హెడ్ క్వార్టర్సులో ఒక ప్రైమరీ స్కూలును గురించి ప్లానుతయారైంది. Estimate కూడ తయారైంది. డబ్బు శాంక్షను అయింది. ఇవిఅన్నీ తయారైనతరువాత స్కూలుకు foundation ఏమీ మొదలే పెట్టలేదు. Building కట్టలేదు. Building కట్టకుండానే ఆ Building పూర్తి చేసినట్లుగా చూపించి contractor డబ్బుతీసుకున్నాడు. దానికి సంబంధించిన ఇంజనీరు, కంట్రాక్టరు ఇద్దరుకూడ ఆ డబ్బును పంచుకున్నారు. ఈ దగాను గురించి పైవారికి తెలిసింది. ఆ కేసునుగురించి యిప్పుడు investigation జరుగుతున్నది. కలెక్టరుకు యీ మోసమునుగురించి తెలుసును. తరువాత ఇంకొక కేసు జరిగింది. ఆదిలాబాదుతాలూకా హెడ్ క్వార్టర్సులో మంచినీరుబావి లేదు. దానికి ప్లాను తయారుచేసినట్లుగాను, Estimates తయారుచేసినట్లుగాను బావి త్రవ్వించి complete చేసినట్లుగాను డబ్బుశాంక్షను చేయించుకుని తీసుకున్నారు. అక్కడకు పోయిచూస్తే, అక్కడ బావిలేదు, ఏమీలేదు. స్కూలునుగురించి

తీసుకున్నట్లుగానే, బావికిగూడ డబ్బుతీసుకున్నారు. ఇదేవిధముగ కదం ప్రాజెక్టు విషయములో డాము కట్టించారు. దానికి Estimates తప్పుగా తయారు చేశారు. ఆ డాము ఏవిధముగా కట్టారోగాని, డాముకు సంబంధించిన కాలవ, డాము అంతా కొట్టుకొని పోయింది. మరల ఆ డామును ఆరులక్షలుపెట్టి కట్టించవలసి వచ్చింది. మొదట కట్టించిన డామును ఆవిధముగ కట్టడము contractor యొక్క పనితనములో తప్పుఉన్నదో, ఇంజనీరు సరిగా supervise చేయలేదో మొత్తముమీద ఆ డాము చెడిపోయి కొట్టుకొని పోయిందంటే, అది ఎవరితప్పో విచారించవలసియున్నది. ఆ డబ్బు కంట్రాక్టరు వద్దనుంచి వసూలుచేయవలసియున్నది. ఇంజనీరుపైన చర్యతీసుకోవాల్సి ఉన్నది. ఏదీ జరగలేదు. ప్రభుత్వము విచారించ వలసిందిగా కోరుతున్నాను. ఈవిధముగ మోసములు, డబ్బువ్యయము జరిగినవి.

ప్రభుత్వానికి డబ్బు చాలడము లేదని రైతులమీద పన్నులు ఎన్నో విధములుగ వేసి వసూలు చేస్తున్నది. ఈవిధముగ ప్రభుత్వము పన్నులరూపములో వసూలుచేసిన సొమ్ము దుర్వినియోగము అవుతూంటే, దేశము ముందుకు ఏవిధముగ పోగలదు? మంత్రులు, శాసనసభ్యులు ప్రజలవద్దకు వెళ్ళి మాటలు మాత్రము కోటలు దాటేటట్లు చెప్పివస్తున్నారు. పెద్ద పెద్ద స్కీములు వేస్తున్నాము, అది చేస్తున్నాము ఇది చేస్తున్నామని చెప్పివస్తున్నాము అని మంత్రులు వారిలో వారు సంతృప్తి పడుతున్నారు గాని, ఆ స్కీములు ఎంతవరకు అమలు జరుగుతున్నవో పరిశీలించదగిన విషయము. ఉదహారణకు Rural areas లో Education Scheme క్రింద ఎంతో డబ్బు ఖర్చు చేస్తున్నారు. గ్రామాలకు పోయిచూస్తే అక్కడ స్కూళ్ళు ఉండవు. అంతకుముందే పిల్లలు ఉండరు. టీచర్లు చూస్తే ఆ గ్రామములో ఉండరు. కాని వారు మాత్రము 6, 7 నెలల కొకసారి వచ్చి జీతాలు తీసుకొని పోవడము కనబడుతున్నవి. ఇక డిప్యూటీ ఇన్స్పెక్టరు వచ్చి తనిఖీ చేసినట్లు రిపోర్టు మాత్రము పంపుతారు. ఈ డబ్బులో వారికికూడ వాటా ఉన్నదని సందేహముపడే అవకాశము ఉన్నది. కాగితాలు, రిపోర్టు చూస్తే, మనము సంతోషపడేటట్లుగా ఎంతో అభివృద్ధిలో ఉన్నట్లుగా కనబడుతుంది కాని, practical గా అక్కడ జరుగుతున్నది ఏమీ కనబడదు. ఇలాంటి విద్యావిధానము విద్యార్థులకు ఏవిధముగాను ఉపయోగించడము లేదు.

ఇదిగాక తెలంగాణాలో పెద్ద పెద్ద Industrial Concerns ఉన్నవి. వాటికి తగినంత డబ్బు కేటాయించడము లేదు. కారణము ఏమిటి అని అడిగితే డబ్బు లేదంటారు. ఈవిధముగ డబ్బు అనేకవిధములుగ దుర్వినియోగము అవుతూంటే, ఈ Industries కు డబ్బు ఎక్కడినుంచి వస్తుంది? తెలంగాణాలో coal mines ను అభివృద్ధి చేయటానికి ఎన్నో అవకాశములు ఉన్నవి. నేను ఒక

సూచన చేస్తున్నాను. వీలుగాఉంటే, మా ఆదిలాబాదు జిల్లాలోనే Planning క్రింద N. E. S. Blocks ఒకటి రెండు ప్రస్తుతమునకు అమలు జరపకుండా suspend చేసి, ఆ డబ్బుతో ఈ coal mining industry ని start చేస్తే, కనీసము 4, 5 వేలమందికి ఉద్యోగములు దొరకగలవు. Unemployment సమస్యకూడ తీర్చినట్లవుతుంది. Coal Industry start చేస్తే, మనకు కావలసినంత coal దొరుకుతుంది. కాబట్టి యిలాంటి ఉపయోగకరమైన Industries ను start చేయవలసిందిగా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

తరువాత మనకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆంధ్రఅని, తెలంగాణా అనే విభేదములు నశించడములేదు. అవి పెచ్చు పెరిగిపోతూనే ఉన్నవి. భేదములు ఏవీలేవని మాటలుచెప్పితే ప్రయోజనములేదు. తెలంగాణావారిని హీనముగా చూడడం కనబడుతున్నది. దీనికి ఉదాహరణములు చెబుతున్నాను. Vetarinary Department లో ఒక ఉద్యోగస్థుని అమెరికాకు further studiesకు ప్రభుత్వము ఖర్చుమీద పంపించారు. ఆయనకు అక్కడ training పూర్తికాగానే మన రాష్ట్రమునకు తిరిగి వచ్చాడు. తిరిగి వచ్చిన తరువాత ఆయన ఉద్యోగము ఆయనకు ఇవ్వలేదు. ఆయనకు ఒక Table ఇవ్వలేదు, కుర్చీ ఇవ్వలేదు. ఇక ఆయన ఎక్కడ కూర్చోవలసి వస్తున్నదంటే, ఎక్కడ యే జవానుసీటు ఖాళీగా ఉంటే అక్కడ కూర్చుని ఉంటున్నాడు. ఆయన విషయములో ప్రభుత్వానికి, మంత్రిగారికి ఎంతోమంది చెప్పారు. చెప్పినను ప్రయోజనము కన్పించలేదు. ఆ ఉద్యోగస్థుని పేరు, యింకా యితర వివరాలు తరువాత మనవిచేస్తాను. ఇంతేగాకుండా ఆంధ్రప్రాంతమునుంచి వచ్చినవారియొక్క behaviour తెలంగాణావారిపట్ల సరిగాలేదు. తెలంగాణా ఉద్యోగస్థులు ఎంత sincere గా ఎంత సుహృద్భావముతో పనులు చేస్తున్నప్పటికినీ, లాభము కనబడడములేదు. ఆంధ్రప్రాంతమునుంచి వచ్చిన ఉద్యోగస్థుల వైఖరి తెలంగాణావారిపట్ల మార్పు రావటానికి ప్రభుత్వము కృషి చేయవలసియున్నది.

ఇదిగాక మరొక విషయం గురించి చెబుతున్నాను. అది చిన్న విషయమే అయినను నేను యీ సందర్భములో మీకందరికి మనవిచేయక తప్పలేదు. ఇప్పటికి ఆరునెలల క్రిందట ఒక function జరిగింది. దానికి ఆంధ్ర శాసనసభ్యులకు, తెలంగాణా శాసనసభ్యులకు Invitation cards పంపించారు. అందులో A, B అని మార్కుచేసి వచ్చినవి. ఆ function కు మన గోపిడి గంగారెడ్డిగారు ఇంకా ఇతర మిత్రులు చాలామంది వచ్చారు. ఆ function లో తెలంగాణా శాసన సభ్యులకు అది కాంగ్రెస్ పార్టీవారు కానివ్వండి, Communist Party వారు కానివ్వండి, ఏ పార్టీవారైనా సరే, వేరే వర్గముగా వేరే కుర్చీలు

వేశారు. ఇక ఆంధ్ర శాసనసభ్యులకు, అందులో ఏ పార్టీవారైనా సరే వారందరికి మంచి సోఫాలు ఉన్న కుర్చీలు వేశారు.

మిస్టర్ స్పీకర్ : మీకు టైము అయిపోయింది ఇక కూర్చోండి.

శ్రీ కె. రాజమల్లు : ఈ మాటను నన్ను పూర్తిచేయనివ్వండి కూర్చుంటాను.

మిస్టర్ స్పీకర్ : ఇకమీదట వీలులేదు. మీకు ఇచ్చిన ఆరు నిమిషముల టైము అయిపోయింది. కూర్చోండి.

శ్రీ కె. రాజమల్లు : ఈ మాట ఒక్కటే నన్ను పూర్తిగా చెప్పనివ్వండి. Please let me finish my sentence.

మిస్టర్ స్పీకర్ : వీలులేదు. ఇకమీకు chance లేదు, కూర్చోండి.

*శ్రీ డి. కొండయ్యచౌదరి (కందుకూరు) : అధ్యక్షా, మన ఆర్థిక మంత్రి గోపాలరెడ్డిగారు యీదినము ప్రవేశపెట్టిన Appropriation Bill ను నేను సమర్థిస్తున్నాను. హలానికి, కలానికి, ఖడ్గానికిగూడ ప్రసిద్ధి కెక్కిన నెల్లూరు జిల్లా ఆయనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమర్పించితే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆయనను ఢిల్లీ ప్రభుత్వానికి సమర్పించింది. భారతదేశముయొక్క Appropriation Bill ను త్వరలోనే ఆయన ప్రవేశపెట్టటానికి ఆయనకు అవకాశము కలుగజేయాలని మా హరిహరనాథుని ప్రార్థిస్తున్నాను. తిక్కన చెప్పినట్లుగా "ప్రియవాదులెందరోగలరు। అప్రియంబు గానైకమని। సత్యంబుబలుకు వారు లేరు" అని అన్నారు. అందువల్ల ప్రభుత్వానికి అప్రియమైనప్పటికిని సత్యము మాత్రము చెప్పాలి. మా రైతునాయకుడైన తిమ్మారెడ్డిగారు ఎంతకష్టపడినను రైతులకు యీనాడు న్యాయముగ కష్టపడి పండించిన ఆహారధాన్యాలకు గిట్టుబాటు ధరలను చేకూర్చలేక పోతున్నారన్నమాట సత్యం. ఈవిషయములో కేంద్రప్రభుత్వానితో వారు గట్టిగా వాదించినప్పటికినీ, వారివాదనను చెవిని బెట్టినందువల్ల, మనకు వారు గిట్టుబాటు ధరలను సమాకూర్చలేక పోతున్నారు. మన గోపాలరెడ్డిగారు ఢిల్లీ ప్రభుత్వమువారిని యీ ధరల విషయమై ఒప్పించుదురని ఆశిస్తున్నాను. భారతదేశమున కంతటికి ఆహారధాన్యాలను తగినంత ఉత్పత్తిచేసే ఆంధ్రప్రదేశ్ రైతాంగము గిట్టుబాటు ధరలు సంపాదించుకునే అర్హత ఉండగలదని రంగా, తిమ్మారెడ్డిగారలు చెప్పే వాదనను గురించి గోపాలరెడ్డిగారు అర్థము చేసుకోగలిగారు. గోపాలరెడ్డిగారుకూడ రైతు కుటుంబములో పుట్టినవారు. వారి స్వంత జిల్లా అయిన నెల్లూరు జిల్లాలో గూడ తక్కిన డెల్టా జిల్లాల మాదిరిగ ఆహార ధాన్యాలను ఎక్కువగ పండించుచున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రైతాంగము ఆహార ధాన్యాలను

పండించడములో ఉన్న కష్ట సుఖములు వారికి బాగా తెలుసును. అందువల్ల ఆంధ్రులకు రావలసిన గిట్టుబాటు ధరలను సంపాదించి పెట్ట గలరని ఆశిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వములో గోపాలరెడ్డిగారు తన యొక్క నైపుణ్యము చేతను, శక్తి సామర్థ్యములచేతను తనకుఉన్న పలుకుబడిని ఉపయోగించి, ఆంధ్ర రైతాంగమునకు ఆహార ధాన్యాలకు న్యాయముగ రావలసి నగిట్టుబాటు ధరలను సమకూర్చటానికి ప్రయత్నిస్తారని నమ్ముతున్నాను. ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరలు కావాలంటే, వినియోగదార్ల విషయము ఏమిటి అనే ప్రశ్న రావచ్చు. ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరలు ఇప్పించి వినియోగదార్లకు చౌకధరలకు డిపోలద్వారా సరఫరా చేయించి, అందులో వచ్చే తేడాను కేంద్ర ప్రభుత్వమే భరించేటట్లుగా చేయమని రైతు నాయకులు ఎందరో చెబుతూ వస్తున్నారు. ఇలాంటి వాదనలోఉండే అంతరార్థము గోపాల రెడ్డిగారికి బాగుగ తెలుసును. ఈ వాదనను కేంద్ర ప్రభుత్వము వారిచేత గోపాలరెడ్డిగారు ఒప్పించగలరని నమ్ముతున్నాను.

ఇకపోతే అనేక శతాబ్దములుగా పాదుకునిపోయినటువంటి భూ వ్యవస్థను స్థిరీకరించే విషయములో ఈనాడు ప్రతిపక్ష సభ్యులు చేసే ఆందోళన, చెప్పే తొందర మాటలు, వారియొక్క goading చూస్తే భూ స్థిరీ కరణ త్వరత్వరగా పురోగమింప జేయాలని ప్రయత్నిస్తున్నారు. కాని ప్రతిపక్ష సభ్యులయొక్క ప్రయత్నాలను ప్రభుత్వము మనస్సులో పెట్టుకుని దూరదృష్టితో బాగుగ పరిశీలించి, ఎన్నో శతాబ్దములనుంచి పాదుకునిపోయి ఉంటున్న భూవ్యవస్థను స్థిరీకరించేటప్పుడు, అడుగు అడుగుకు బాగుగ తూచి తూచి అడుగు వేయకపోతే, ఈ స్థిరీకరణ చాలా ప్రమాదాలకు దారితీస్తుందన్న మాట మటుకు గుర్తించాలని హెచ్చరిక చేస్తున్నాను. ఈ విషయములో ఒక్క ఉదాహరణ చెప్పదలచుకున్నాను. ఈనాడు మనకు రెవిన్యూ మంత్రిగా ఉన్న కళా వెంకటరావుగారు ప్రతిపాదించబోయే భూసంస్కరణల బిల్లులో ఒక క్లాజును ఏర్పాటుచేశారు. అది ఎంత ప్రమాదమైనదో గుర్తించమని సభవారిని మీద్వారా హెచ్చరిస్తున్నాను. ఎంత భూమిగలరైతు అయినను తాను సక్ర మముగ సాగుచేయలేదని ప్రభుత్వము అభిప్రాయపడితే, అంటే స్థానిక ప్రభు త్వోద్యోగస్థులు అభిప్రాయపడితే, ఆ రైతుయొక్క భూమిని ప్రభుత్వము స్వాధీనము చేసుకునే హక్కు ప్రభుత్వమునకు ఉంటుందని చేర్చారు. ఈనాడు దేశములో ఎన్నో పార్టీలు ఉంటున్నవి. పార్టీకక్షలు ఉంటున్నవి. పలుకుబడి గలవారుంటున్నారు. ఆయా పలుకుబడితో స్థానిక ఉద్యోగస్థులను లొంగదీసుకుని భూమిని ఎంత న్యాయముగ, ఎంత శ్రద్ధతో సాగుచేసినను చేయలేదన్న నెపమును ఆరోపించి, భూమిని స్వాధీనము చేసుకోటానికి అవకాశము కలుగ

జేసే ఆ క్లాజు ఎంత ప్రమాదకరమైనదో గుర్తించాలి. దీనివల్ల రైతాంగము ఎంత చిక్కులకు, ఇబ్బందులకు లోనుకాగలదో గ్రహించవలసిందిగా మనవిచేస్తున్నాను. ఈ క్లాజువల్ల రైతాంగము యొక్క పరిస్థితి ఎంత క్లిష్టమయముగ నుండగలదో గుర్తించండి.

అక్కడ స్థానికంగా ఉండే తహశీల్దారులూ, డిప్యూటీ కలెక్టరులూ ఇతరుల యొక్క ఒత్తిడిచేతనో, స్వయంబుద్ధిచేతనో, మరేకారణంచేతనైనగాని రైతుమీద కక్ష సాధించాలనే ఉద్దేశంతో 'భూమిని సక్రమంగా సాగుచేయలేదు, అని చెప్పగా ఆ భూమిని ప్రభుత్వం తీసేసుకుంటే ఇక రైతు ఏ పరిస్థితులలోకి పోవాలో మనం గమనించాలి. ప్రతిపక్ష సభ్యుల ఒత్తిడివలన ఆ బిల్లులో ఇటువంటి ప్రమాదకరమైన క్లాజులు పెడుతున్నారు. ఇది చాలా పొరపాటు అని నా అభిప్రాయం. కాబట్టి ప్రభుత్వంవారు యీ భూసంస్కరణల విషయంలో ప్రతి అడుగూకూడా తూచితూచి వేయకపోతే దేశంలో అల్లకల్లోలం తప్పదు. రైతాంగం మహాప్రమాదానికి లోనౌతుంది. కాబట్టి మంత్రిగారు తమకుండే బలాన్ని ప్రజ్ఞనూ వినియోగించి ప్రయత్నంచేత ఒప్పించి ఆ బిల్లులో ఉండబోయేటటువంటి ప్రమాదకరమైన క్లాజులు లేకుండా చేయాలని మనవి చేస్తున్నాము.

మద్యనిషేధంగురించి నేను చెప్పడానికి అట్టే అవకాశం లేదు. ఈ విషయంలో రామకృష్ణరాజుగారు పెద్ద ఉపన్యాసం ఇచ్చారు. తాను కాంగ్రెసు వాడనని చెప్పుకున్నారు వారు. అయితే, కాంగ్రెసు మూలసిద్ధాంతానికే వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతున్నారో నాకు అర్థంకావడం లేదు. "నేను కాంగ్రెసువాడను" అని చెప్పుకోవడం ఎందుకని ప్రశ్నిస్తున్నాను. 'నేను కాంగ్రెసువాడను కాను, నేను prohibition ను వ్యతిరేకిస్తున్నాను' అని చెప్పడం సబబుగా ఉంటుంది. మన Constitution లో 'prohibition ను అమలు చేయాలి' అని నిర్నిబంధంగా చెప్పబడినది. అమలులో ఉంటున్నది. ఎక్కడనో, ఒక మూల సక్రమంగా అమలుకాలేదనే కారణంవల్ల అది తీసేయాలని చెప్పడం న్యాయంకాదు. నీతిమార్గమైన శాసనాలను పరిపూర్ణంగా అమలుచేయడానికి ఎప్పుడూ అవకాశం ఉండదు. అధ్యక్షులవారు ఇదివరకు ప్రవేశపెట్టిన వరకట్న నిషేధం బిల్లునుంచి ఎంతమంది తప్పించుకోవడము లేదు? బహుభార్యా నిషేధ చట్టంనుంచి ఎంతమంది తప్పించుకోవడం లేదు? అంతమాత్రంచేత శాసనాలను తీసేయడం న్యాయమేనా? కట్టుదిట్టంగా అమలుచేయడానికి ప్రయత్నాలు చేయాలి. గాంధీగారు చెప్పిన సిద్ధాంతం ప్రకారం tainted money మనం పుచ్చుకోకూడదు. దానిని కట్టుదిట్టంగా అమలుజరపటానికి రామకృష్ణరాజుగారివంటి పెద్దలు మార్గాలు చెప్పాలికాని, తీసేయమని చెప్పడం

న్యాయం కాదు, దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. శిక్షించేందుకు అవకాశం ఉన్న section ను I. P. C. నుంచి తీసేయమన్నట్లుగా ఉన్నది యిది. శాసనాలను అమలుచేయాలనేకాని, తీసేయమనిచెప్పడం మంచిదికాదు. అలా చెప్పడం మాబోటివారికి సరిపోతే సరిపోతుందేమోకాని, రామకృష్ణరాజు గారివంటి పెద్దలకు, అనుభవజ్ఞులకు కాంగ్రెసువాడనని చెప్పుకొనేవారికీ తగదని మనవిచేస్తూ నేను యింతటితో విరమిస్తున్నాను.

* శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) : అధ్యక్షా, ఇప్పుడు గౌ॥ మన గోపాలరెడ్డిగారు ఢిల్లీకి వెళ్ళిపోతున్నారు. అది చాలా సంతోషించదగ్గ విషయం. వారు ఆర్థిక వ్యవహారాలను నిర్వహించబోతున్నారు. కాబట్టి నేను మీద్వారా కొన్ని విషయాలను మనవిచేస్తున్నాను. మొట్టమొదటనుంచీ కూడా వారితో ఒక భేదాభిప్రాయం ఉన్నది. రైతులపై పన్నులు విధించేటప్పుడు వారు ఆ భారాన్ని ఎలా మోయగలరు అనేవిషయాన్ని ఆలోచించి మరీ పన్నులు వేయవలసినదిగా వారికి ఎన్నోసార్లు మనవిచేశాను. ఈమధ్య వేరు శెనగ మున్నగు వ్యాపార పంటలపై పన్నులు వేసినప్పుడు రైతులలో ఎంత అలజడి వచ్చినదో వారికి ఈపరికి తెలిసే ఉంటుందనుకొంటాను. ఈమధ్య వేరు శెనగ మొదలైన పంటలమీద పన్నులు వసూలుచేయకుండా చేశారు. చిత్తూరు, అనంతపురం జిల్లాలలోనూ, అనకాపల్లి ప్రాంతంలోనూ బెల్లం ధరలు పడిపోయాయనే విషయం వారికి తెలియనిదికాదు. బెల్లం ధరలు పడిపోయినాయి కనుక చెఱకు పంటమీద వేసే శిస్తును మాఫీ చేయవలెనని ఉన్నప్పటికినీ ఈ సంవత్సరం మాఫీ చేయకపోవడమనేది చాలా విచారకరం. పోనీ, వారు ఢిల్లీ వెళ్ళిన తరువాత అయినాసరే, పన్నులు ఎక్కువచేసే విధానాన్ని అనుసరించకుండా, రైతులమీద ఎప్పుడో వేసిన పన్నులను తగ్గించడానికి ప్రయత్నం చేయాలని నేను వారిని కోరుతున్నాను.

ఇక విద్యుచ్ఛక్తి విషయంలో ఇదివరకు 10% remuneratinve గా ఉంటే సరిపోయేది. దానిని ఇప్పుడు 11% కు పెంచారు. 11% ఆదాయం వస్తేనే lines వేస్తామనే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఆ ప్రకారమే చేసినట్లయితే, వెనుకబడిన ప్రాంతాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేయడం కష్టం అవుతుంది. కాబట్టి దానిని 11% నుంచి తగ్గించాలని కోరుతున్నాను. చిత్తూరులో కాలేజీ పెట్టాలని అక్కడి ప్రభుత్వాధికారులేకాక ఆ చుట్టు ప్రక్కల రైతులంతా కూడా కోరుతున్నారు. శ్రీ గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఇంకా అంతకు ముందునుంచీ కాలేజీ కావాలని కోరుతూనే ఉన్నారు. ఈమధ్యన శ్రీ సంజీవరెడ్డిగారికి కూడా విజ్ఞప్తి చేసియున్నారు. చిత్తూరు జిల్లాకు ముఖ్యపట్టణంగా ఉంటున్నది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

జిల్లాకు ముఖ్యపట్టణంగా ఉంటున్నవాటిలో కాలేజీ లేనివి ఒక్క చిత్తూరే అనుకుంటాను. అక్కడ సుమారు 4,5 High Schools ఉన్నాయి. తాలూకాలో 4,5 High schools ఉన్నాయి.

డాక్టరు బి. గోపాలరెడ్డి : మహబూబ్ నగర్‌లో కూడా లేదు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : అయితే, అక్కడ కూడా ఒక కాలేజీ పెట్టాలని కోరుతున్నాను. ఈ రెండు చోట్ల కూడా తప్పకుండా కాలేజీలు పెట్టడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. Central Government ఇచ్చే grants గాని, మన ప్రభుత్వం యిచ్చే grants గాని, March నెలలో వస్తున్నాయి. అట్లా రావడంవల్ల అవి ఖర్చు కావడం కష్టంగా ఉంటున్నది. కాబట్టి వారు ఢిల్లీ వెళ్ళిన తరువాతనైనా, మే, జూన్ నెలలలోనే ఈ grants వచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : మే నెలలో యిచ్చే బదులు, ఫిబ్రవరిలోనే యిస్తే మరీ మంచిదికదా !

• శ్రీ పి. రాజగోపాలనాయుడు : బడ్జెట్ సమావేశంకూడా మార్చి నెలలో జరగడంవల్ల చాలా కష్టంగా ఉంటున్నది. అట్లా కాకుండా జనవరి నెలలో ఏర్పాటు చేస్తే, గ్రాంటు అయి, తరువాత ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో పనులు జరుగడానికి సులువుగా ఉంటుంది. కాబట్టి బడ్జెట్ సమావేశాన్ని జనవరి నెలలో జరపడానికి ప్రయత్నం చేయాలి. దేశం అంతాకూడా యిదే విధానాన్ని అవలంబించేటట్లు చేసినట్లయితే చాలా బాగుంటుంది. పనులు జరగడానికి వీలుగా ఉంటుంది. కాబట్టి అట్లా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఈనాటి ప్రభుత్వ నిర్వహణలో ఒకగొప్ప చిక్కు వస్తున్నది. అది ఉద్యోగస్థుల మార్పుదల. ఎప్పుడుపడితే అప్పుడు ఉద్యోగులను మార్చడం జరుగుతున్నది. అందువల్ల పరిపాలనలో, పనులు జరగడంలో ఒక stability లేకుండా పోతున్నది. ఇందువల్ల చిక్కులు కలుగడమే కాక, మన విధానాన్ని త్వరితంగా అమలు చేయడం కష్టం అవుతున్నది. ఈ విషయాన్ని కూడా మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ బి. రత్నసభాపతి (బద్వేల్) : అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు Appropriation Bill ను ప్రవేశపెడుతూ ఒక సంతోషకరమైన వార్తను తెలియజేశారు. నేను శాసనసభ్యుడుగా వచ్చినప్పటినుంచీ, వారు ఏ సంవత్సరం Appropriation Bill పై మాట్లాడేటప్పుడు కూడా యిటువంటి విషయం

తెలియజేయలేదు. ఈ సంవత్సరం, బడ్జెటులో పాస్ అయిన పద్దులకు allot చేయబడిన డబ్బంతా ఈ Appropriation Bill ద్వారా pass అయిన తరువాత మనం పూర్తిగా ఖర్చుచేసుకో గలుగుతామనే విషయాన్ని తెలియచేశారు.

[*Srimathi T. Lakshmi kanthamma in the Chair*]

అయితే భవిష్యత్తులో ఏవిధంగా ఖర్చుచేస్తారో తెలియదు. కాని, యింతవరకూ ఒక్క సంవత్సరంలోకూడా పూర్తిగా ఖర్చుచేసినట్లు ఎక్కడా కనిపించదు. అసెంబ్లీలో చర్చలు జరిగినప్పుడూ, Public Accounts Committee లో చర్చలు జరిగినప్పుడూ ప్రతి విషయాన్నీ పూర్తిగా తెలియజేశారు. దానిపైన ప్రభుత్వము ఏ విధమైన చర్యలు తీసుకోవలసి యున్నదో ఆ విషయంలో కొన్ని సలహాలు యిచ్చాను. యిదివరకు యిటువంటిదేమీ జరుగలేదు. ఆర్థిక మంత్రిగారు promotion పైన ఢిల్లీకిపోతూ ఈ విషయం తెలియజేయడం చాలా సంతోషింపదగినది. వారు ఢిల్లీ వెళ్ళిపోతే - మనకు వచ్చే క్రొత్తఆర్థిక మంత్రిగారు ఈ సలహాలను, పద్ధతులను ఎంతవరకు పాటించగలరో చూడవలసి యున్నది. ఇది కేవలం అభివృద్ధిదృష్ట్యానే కాకుండా, శాసనసభ యొక్క ప్రాతినిధ్యానికికూడా సంబంధించిన విషయం. అసెంబ్లీలో అప్రోప్రియేషన్ బిల్లు pass అయిన తరువాత-అసెంబ్లీ ఆమోదం పొందిన allotments అన్నీకూడా పూర్తిగా ఖర్చు పెట్టకపోవడమనేది శాసనసభ యొక్క ఆధిక్యతకుకూడా లోపం. ఆధిక్యతకు దెబ్బతగిలే విషయంలో ఆర్థిక మంత్రిగారికి తెలియజేస్తున్నాను. Public Accounts Committee యొక్క పాత రిపోర్టులు చూచినట్లయితే, ఏయే కార్యక్రమాలకు ఎంతెంత allot చేశారో, allot చేయబడినది ఎంత ఖర్చు అయినదో తెలుస్తుంది. ఈ విషయంలో Public Accounts Committee వారుకూడా చాలా వివరంగా తెలియజేశారు. ఇందులో కూడా శాసనసభ యొక్క తీర్మానాలను ప్రభుత్వం ఉల్లంఘించడమనేది ఉంటుందని ఆర్థిక మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఈనాడు ప్రపంచంలో కొన్ని దేశాలు ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్నాయి. మరికొన్ని దేశాలు, ప్రజాస్వామ్యాన్ని మంటకలిపి అభివృద్ధిని కోరే ప్రయత్నాలు చేస్తున్నాయి.

కాని మన దేశంలో ప్రజాస్వామి కాన్ని, అభివృద్ధిని రెంటినీ సాధించుటకు ప్రయత్నం చేస్తున్నాము. ఈ పరిస్థితులలో మనకు ఉన్న అనుభవం తక్కువ. సక్రమమైన పునాదులు వేసినగాని రెంటిని సాధించుట సాధ్యంకాదు. ఈ పరిణామ దశలోనున్న మనం అన్ని విషయాలను సక్రమంగా ఆలోచించి అసెంబ్లీ యొక్క ఆధిక్యతను ఏ విధంగాను ఉల్లంఘించకుండా అవిచేయు తీర్మానములనుగాని, చట్టాలనుగాని సక్రమంగా అమలు జరిపే బాధ్యత ప్రభుత్వ

యంత్రాంగంపై ఉన్నదని మనవిచేయుచున్నాను. మన ఆర్థిక విషయాలన్నీ 40 రోజులపాటు మిత్రులందరు చర్చించారు. మన ఆదాయ సోర్సులలో land revenue ముఖ్యమైనది. దానిని ఎంతవరకు వినియోగించుకోవాలో అంతవరకు వినియోగించుకున్నాం. ఇంకా వినియోగించుకొనుటకు ప్రయత్నించిన అనేక బాధలకు దారితీయగలదు. సేల్సుటాక్సును ప్రతి సంవత్సరం పెంచుటకు ప్రయత్నం చేస్తున్నాము. ఈనాడు మనకు వస్తున్న 10 కోట్ల సేల్సు టాక్సులో దాదాపు నాలుగుకోట్లు ఆహారధాన్యాలపైన వసూలు చేస్తున్నారు. ఎకనమిక్ బ్యూరోవారు ఇచ్చిన బులిటిన్‌లో ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపినారు. కాబట్టి సేల్సుటాక్సునుకూడా పూర్తిగానే వినియోగించుకున్నాము. ఇక ఏ సోర్సెస్‌నుండికూడా ఆదాయాన్ని రాబట్టుటకు అవకాశములు అంతగా కనబడుటలేదు. కాని మనకు అభివృద్ధిని త్వరితగతిని సాధించాలనే ఆశలు ఉన్నాయి. అలాంటప్పుడు మనకు మిగిలింది ఒక్కటే, పబ్లికు సెక్టారులోని పరిశ్రమలపై ప్రభుత్వం ఎక్కువ జోక్యం కలిగించుకొన్నచో ఆదాయంవచ్చే అవకాశాలు ఉన్నవి. మన ప్రభుత్వం దాదాపు 9 కోట్ల 35 లక్షలు పబ్లిక్ సెక్టారులో పరిశ్రమలపై పెట్టినది. వాటివల్ల పోయిన సంవత్సరం ఇచ్చిన లెక్కలప్రకారం మూడుకోట్లరూపాయిలు లాభంవస్తున్నది. వాటిని సక్రమంగా మానేజి చేసిన మూడుకోట్లేకాదు 6, 7 కోట్లవరకు ఆదాయం వచ్చును. ఆరు కోట్ల రూపాయలను ఒక వ్యక్తిచేతిలో పెట్టినారు. దానిని ప్రశంసచేయగా ఆర్థిక మంత్రిగారు ఆరోజు objection తెలిపినారు. ఈ వ్యవహారం గత ప్రభుత్వానికి సంబంధించినదైనప్పటికి ఆ తొమ్మిదికోట్ల రూపాయలును సద్వినియోగపడి ఎక్కువగా లాభంవచ్చే విధానాన్ని అనుసరించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఆరుకోట్ల రూపాయలను ఒకవ్యక్తిచేతులలో పెట్టడం, అందులోనూ వచ్చేలాభాలు వారికి వినియోగపడునట్లు చేయడం సరికాదు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ఎకనమిక్ పాలిసీకిగాని, కాంగ్రెస్ పార్టీ ఎకనమిక్ పాలిసీపైచేసిన తీర్మానానికి గాని, ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికీ ఎక్కడ సమన్వయం కుదురుట లేదు. కాంగ్రెసు పార్టీ 1956 వ సంవత్సరంలో ఎకనమిక్ పాలిసీమీద, పంచవర్ష ప్రణాళికమీద ఒకతీర్మానం చేశారు. అందులో ఇలా ఉన్నది.

The best test for determining the lines of advancement should be social gain and service to the community and not private profit. The claims of social justice both in individual and regional aspects should always be kept in view and should be made through changes of economic organisation and suitable administrative and fiscal measures. Existing disparties in income and wealth should be progressively removed.

ఈవిధంగా ఒకరిద్దరి చేతులలో పెట్టుబడిని పెట్టకూడదని స్పష్టంగా తెలియజేశారు. ఇంతే కాకుండా ఈనాడు బిర్లా మానేజిమెంటులో ఉన్న పరిశ్రమల మీద మరొక ఆరుకోట్ల రూపాయలు పెట్టారు. దానివల్ల బిర్లా లాభ పడుచున్నాడేగాని ప్రభుత్వానికి ఎలాంటి ఉపయోగంలేదు. బిర్లా మానేజి మెంటులోని పరిశ్రమలలో మెరిట్సును ఇగ్నోర్ చేస్తూ తనకు కావలసిన వ్యక్తులను, బంధువులను పెట్టుకున్నారు. ఇలా పెట్టుకొనుటవల్ల వచ్చే లాభా లన్నీ వారికి ఉపయోగపడుటకు వీలౌతుందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. బిర్లా 1953 లో ఆంధ్ర ప్రదేశ్‌లో పరిశ్రమలను స్థాపించుటకు వచ్చారు. 1956 వ సంవత్సరానికి వారి సామ్రాజ్యం విస్తృతమైపోయింది. ప్రభుత్వ యాజమాన్యం క్రింద నున్న పరిశ్రమలుకూడా వారి మానేజిమెంటు క్రిందకు పోయాయి. పరిశ్రమలన్నీ వారిచేతులలోకి ఏవిధంగా పోయినవో ఆలోచిస్తే చాలా ఘోరంగా ఉంటుంది. 1956 వ సంవత్సరం జనవరిలో కంపెనీ చట్టం ప్యాసైనది. ఫిబ్రవరిలో ప్రభుత్వ మానేజిమెంటులోగల పరిశ్రమలన్నీ వారి చేతులలోకి పోయాయి. వారు constituted power of attorney అనే ఒక క్రొత్త పదాన్ని కనిపెట్టి కంపెనీ చట్టంలోని ప్రొవిజన్సును సర్కుంవెంటుచేస్తూ మానేజిమెంట్సును వారి చేతికి ఇచ్చివేశారు. ప్రభుత్వం ప్రస్తుతం 39 పరిశ్రమ లలో పెట్టుబడి పెట్టి ఉన్నది. వాటిలో 21 పరిశ్రమలలో డైరెక్టర్సు లేరు. కొన్నింటిలో కాళీలున్నవి. 18 కంపెనీలలో మాత్రం ప్రభుత్వానికి డైరె క్టర్సు ఉన్నారు. ఈ 18 కంపెనీలు ఫైనాన్సు సెక్రటరి, ఇండస్ట్రీస్ సెక్రటరి, మరిద్దరు మొత్తం నలుగురు డైరెక్టర్సు చేతులలో ఉన్నవి. ఈ నలుగురు డైరెక్టర్సు 18 పరిశ్రమలలో జరుగుతున్న వ్యవహారాలను తెలుసుకొను పరిస్థితిలో ఉన్నారా అని అడుగుతున్నాను. ఏ పరిశ్రమలో ఎంత లాభం వస్తు న్నదో ఈ డైరెక్టర్సు చెప్పగలరా ? అజంజాహి మిల్సులో కంపెనీ చట్టాన్ని పూర్తిగా ఇగ్నోర్ చేసి కొన్ని అక్రమాలు జరిపినా ఈ డైరెక్టర్సు తెలుసు కొనే పరిస్థితులలో లేరు. అంతే కాకుండా ఇక్కడ వచ్చే లాభాలలో 3, 4 వంతులు మానేజిమెంటు చేతులలోకి పోతున్నది. కనుక కేంద్రప్రభుత్వ కాంగ్రెసుపార్టీల యొక్క ఎకనమిక్ పాలసీదృష్ట్యా ఒకరిద్దరు వ్యక్తుల చేతు లలో ఆర్థిక వ్యవస్థను కేంద్రీకరించకుండా రాష్ట్రానికి ఎక్కువగా ఉపయోగ పడుతున్నట్లు చేయాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ప్రభుత్వం పెట్టుబడి పెట్టిన పరిశ్రమలలో 11 లిక్విడేషన్ చేయవలసిన పరిస్థితిలో ఉన్నాయి. ఇలాంటి విషయాలలో ప్రభుత్వం శ్రద్ధ తీసికొని ఎందుకు నష్టం వస్తున్నదో లిక్విడేషన్ చేయవలసిన పరిస్థితి ఎందుకు కలిగిందో, దానికి బాధ్యు లెవరో విచారించి వాటిని పునరుద్ధరించే ప్రయత్నం చేయవలయును. అప్పుడే ప్రజలకు

పల్లికు సెక్టారుపై ఆశ కలుగుతుంది. ప్రభుత్వం అంటే గౌరవం పెరుగుతుంది. ఈ విషయాలన్నీ కూలంకషంగా విచారించి పరిశ్రమలలో పెట్టిన పెట్టుబడిని సద్వినియోగం చేస్తారని ఆశిస్తూ విరమించుచున్నాను.

డాక్టర్. బి. గోపాలరెడ్డి : అధ్యక్షా, బడ్జెట్టు గురించి అనేకమంది అనేక దృక్పథాలతో తమ అభిప్రాయాలను వెల్లడించినందుకు సంతోషము. వెంకటేశ్వర్లుగారితో ప్రారంభమై రత్న సభాపతిగారితో అంతమైన ఈ చర్చకు నేను ప్రత్యేకంగా సమాధానము చెప్పవలసిన సంగతులు లేవని నాకు అనిపిస్తున్నది. ఆయా డిమాండులమీద చర్చ జరిగినపుడు ఆయా మంత్రులే సమాధాన మిచ్చినారు. జనరల్ డిస్కషన్‌లో నేను కూడా సమాధానమిచ్చాను. వాటినిమించి యింకా కొత్త విషయాలు చెప్పటానికి ఏవీ లేవేమోనని అనిపిస్తున్నది.

వెంకటేశ్వర్లుగారు, రత్న సభాపతిగారు షార్ట్ ఫాల్స్ ఎందుకు జరుగుతున్నవని ప్రశ్నించారు. ప్రతిడిపార్టుమెంటుకు ప్రతిసంవత్సరం ఎంత ఖర్చు అవుతున్నదో, గౌరవ సభ్యులు లెక్కలు చూస్తే, చాలా ఎక్కువ ఖర్చు అవుతున్నట్లు స్పష్టమవుతుంది. 1956-57 లో షార్ట్ ఫాల్స్ ఉన్నమాట నిజమే. రి ఆర్గనైజేషన్ unsettled condition దీనికి కారణం. 1958-59 లో ఇంకా ఎక్కువ ఖర్చుపెట్టవలసి ఉంది. డిపార్టుమెంట్ హెడ్స్ శ్రద్ధగా పనిచేస్తున్నారు. శాంక్షన్స్ చేయుటలో ఆలస్యమవుతున్నదని కొన్ని కంప్లయింట్సు వచ్చాయి. ఈ విషయముగురించి నేను ఫైనాన్సు డిపార్టుమెంటుతో మాట్లాడి "మీపై ఇటువంటి ఆరోపణలు కూడదు. డబ్బును శాంక్షను చేయటములో ఆలస్యము జరుగకూడదు" అని చెప్పాను. ఈ సంవత్సరం ఏప్రెల్‌లోనే శాంక్షన్ అవుతాయని ఆశిస్తున్నాను. కొందరు వివరాలు పంపరు. వివరాలులేకపోతే ఫైనాన్సు డిపార్టుమెంటువారు శాంక్షన్ చేయరు, అందుచేత కొన్ని ఆలస్యమవుతుంటాయి. అయినా ఈ విషయములో పని చురుకుగానే సాగుతున్నది. షార్ట్ ఫాల్స్ ఉన్నప్పటికినీ, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యే లోపులో మొత్తం అంతా ఖర్చుపెట్టటానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను.

రామకృష్ణరాజుగారు మాట్లాడుతూ భూమిపై పన్నులేకుండా చేయాలని, ప్రొహిబిషన్‌ను రద్దుచేయాలని చెప్పారు. ఈ రెండు కూడా పెద్ద సమస్యలే. ప్రొహిబిషన్ తీసివేసి దీనిని మరల తలక్రిందులు చేయటం మంచిది కాదు. భూమిపై పన్నుతీస్తే, కాయకష్టం చేసే ప్రతీవ్యక్తి పన్ను ఇచ్చుకోవలసి వస్తుంది. ఏ రోగానికి ఏమందు పనిచేస్తుందో అదే వాడటం మంచిదని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్‌మీద return చూడకూడదని చెప్పారు. ప్రస్తుతం చూడటంలేదనే నా అభిప్రాయము.

[*Mr. Speaker in the Chair*]

1937 లో మద్రాసు గవర్నమెంటులో మేము అధికారంలో ఉన్నప్పుడు 6% గిట్టని ఇరిగేషన్ ప్రాజెక్టులకు తీసుకోకూడదని నిర్ణయించాము. దానిని రాజగోపాలాచారిగారు 4% చేశారు. తరువాత 1% కూడా చేశాము. ఇప్పుడు అంత ఖచ్చితంగా చూడటంలేదని చెప్పటం లేదుకాని సామాన్యంగా చూడటం జరగటం లేదని మనవిచేస్తున్నాను.

ఎలక్ట్రిసిటిలో 11% రావాలని కోరుతున్నారనికూడా వారు చెప్పారు. మేము చీఫ్ ఇంజనీర్లను అడుగుతూ ఉంటాము. లోడ్ డెవలప్ అయితేగాని రిటరన్ ఎంత వస్తుందో తెలియదు. అందుచేత యాక్యురేటుగా ఉంచడానికి వీలులేదేమో అనిపిస్తుంది. వెనుకబడిన ప్రాంతములతో ఎలక్ట్రిసిటి సప్లయి చేయటానికి ప్రయత్నములు జరుగుతున్నవి. తాలూకా హెడ్ క్వార్టర్సులో డిసిల్ ఇంజనులు పెట్టాలనే ప్రయత్నం జరుగుతున్నది. ఎలక్ట్రిసిటిలో గాని ఇరిగేషనులోగాని ప్రభుత్వమునకు return మీద దృష్టిలేదు. ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ఎకరేజ్ ఎంత ఎక్కువ అయినదో సంవత్సరం సంవత్సరం లెక్కలు మాకు ఇవ్వలేదని వేంకటేశ్వర్లుగారు చెప్పారు. ఈ విషయాన్ని చూడటానికి ఒకరిని నియమించాము. రెవిన్యూ సెక్రటరీగాఉన్న ఎమ్. టి. రాజుగారిని వేశాము. తుంగభద్రగాని, K. C. కెనాలుగాని వాటివద్ద చురుకుగా వ్యవహారము నడిచేటట్లు చూడటానికి బోర్డుమెంబరు హోదాలో వీరిని నియమించాము. రెవిన్యూ సెక్రటరీగా వారికి 5 సంవత్సరాలు అనుభవముఉంది. ఈ విషయములో వారు ప్రత్యేక శ్రద్ధవహించి ఖర్చుపెట్టిన దానిపై return వచ్చేటట్లు చూస్తారు. ఇంతవరకు ఇరిగేషన్‌మీద ఎలక్ట్రిసిటిమీద ఎక్కువఖర్చు అవుతోంది. కాని యింకా return కనిపించటంలేదు. మాచ్‌ఖండ్‌కు 15 కోట్లు ఖర్చు పెడితే ఇప్పుడే కొద్ది return కన్పిస్తున్నది. నాగార్జునసాగర్‌కు 5 సంవత్సరాలు కాపిటల్ ఎక్స్పెండిచర్ చూచుకొంటూ పోవాలి. ఆదాయం వచ్చేసమయంలో కొంత ప్రతిఫలం మనకు కనబడవచ్చు. దానికి చాలాకాలం పడుతుంది. అంత వరకు మనం ఓపిక పట్టాలి.

అందువల్ల దీనిలో కొంత ఓర్పు, ఓరిమి కావలసి ఉంటుంది. కేవలం లెక్కలు చూచుకొని, కోటిరూపాయలు ఖర్చుపెట్టాము, దానిమీద, return ఏమీరాలేదు అనడానికి వీలులేదు. Return తప్పకుండా వస్తుంది. కాని కొంత కాలం పడుతుంది.

పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ పంచాయతీలకు open elections కూడదు అన్నారు. తరువాత "విశ్వవిద్యాలయాలకు అటానమి అనే

పేరుతో వాళ్ళు ఏమిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఉదాసీనతతో ఊరుకుంటోంది" అన్నారు. నామట్టుకు నాకు యూనివర్సిటీ వ్యవహారాలలో ప్రభుత్వం ఏమాత్రం కలుగచేసుకోకూడదు అన్నటువంటి దృక్పథం ఉంది. అటానమీ సంగతి అటు ఉంచి ప్రభుత్వం ఏదైతే మంచిదని అనుకొంటే అది విశ్వవిద్యాలయాలచేత చేయించవలసిన బాధ్యతకూడ ప్రభుత్వంపై ఉన్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అయితే యూనివర్సిటీ ఒకటైను adopt చేస్తుంది. శాసనసభ, ప్రభుత్వం యింకో విధానాన్ని adopt చేస్తే, working లో రెంటికి Co-ordination ఉండాలా ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి : అటువంటివిషయాలు ఛాన్సెలరు చూస్తూఉంటారు. సాధారణంగా గవర్నరు, ఛాన్సలరు ఒకరే, అయి ఉన్నందువల్ల అటువంటి పెద్దసమస్యలు ఏమీ ఉత్పన్నంకాలేదు. అంతేకాకుండా, సిండికేటు, అకడమిక్ కౌన్సిలు మొదలైనవి ఉన్నాయి. అవన్నిచూస్తూఉంటాయి. ఇటీవల శ్రీ లక్ష్మణ స్వామి మొదలియారు అన్నారు. "యూనివర్సిటీ వ్యవహారాలలో ప్రభుత్వ ప్రత్యక్ష లేక పరోక్ష జోక్యం పనికిరా"దని. అది చాలామంచి సంప్రదాయము. ఆ సంప్రదాయాన్ని మనం కాపాడాలి. అట్లా యూనివర్సిటీల అటానమీకి భంగంరాకుండా కాపాడినట్లయితే, అది దేశానికి క్షేమం. ఇక స్కూలు టీచర్సు గురించి చెప్పారు. ఆ విషయం కర్నూలునుంచి యిప్పటివరకు వస్తూనే ఉన్నది. ప్రతిపత్తి పెంచడంవల్ల విద్యార్థులసంఖ్య యెక్కువ అయినది. రిట్రెంచిమెంటు చేస్తున్నారని చెప్పారు. నాకు తెలిసినంతవరకు యెక్కువ మందిని రిట్రెంచి చేయలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ; ఏడువందలమందిని చేశారు.

విద్యాశాఖా మంత్రి (శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు) : 80 వేల మందిలో రెండువందలమందిని చేశారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : అది పెద్దవిషయంకాదు. జూలై వచ్చేసరికి వారుకూడ అబ్జార్బు అవుతారు.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : యోగ్యతలనుబట్టి, అర్హతలనుబట్టి యిస్తారు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : అర్హతలు ఉన్నవారిని టెంపరరీ వేకెన్సీలలో వేయవచ్చు. ఈ లోపున తగిన qualification సంపాదించుకోవచ్చు. ఈ ప్రతిపత్తి అనేది జిల్లాబోర్డులలోను, ఎయిడెడ్ స్కూల్సులోను ఉంది. అప్పుడు 20 ఉంటే దానిని 25 కు పెంచడం జరిగింది. అట్లా పెంచడంవల్ల ఎన్రోలుమెంటు

ఎక్కువ అయింది. ఇంతకుముందు ఎంతమంది విద్యార్థులు ఉన్నారో, యిప్పుడు ఎంతమంది ఉన్నారో ఒక్కసారి చూడండి. ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంతో పని చేస్తున్నారు. ఎక్కువమంది విద్యార్థులు చదువుకోడానికి అస్కారం ఏర్పడింది. ఇక administrative procedure గురించి చాలమంది చెప్పారు. రమేశంగారు ఏదో ఆర్టికల్ వ్రాశారని చెప్పారు. ఈనాటిది కాదు. ఎన్నో వందల సంవత్సరాలనుంచి వస్తున్న ప్రొసీజరు. అయినప్పటికినీ, సెక్రటేరియటు ప్రొసీజరు ఎట్లా ఉండాలి అన్న దానినిగురించి సెక్రటరీలు అందరూ కలసి ఒక రిపోర్టు తయారుచేసి, ప్రభుత్వానికి యిచ్చారు. దానిని అనుసరించి కొన్ని కొన్ని కాగితాలు మంత్రుల దగ్గరకు రానక్కర లేకుండానే పరిష్కారం అయిపోతవి. ప్రభుత్వం ఆ రిపోర్టును పరిశీలించి, త్వరలో ఆర్డర్లు యిస్తుంది. ఆ విషయంలో కూడ శ్రద్ధ వహిస్తున్నదని చెబుతున్నాను.

రాజేశ్వరరావుగారు తెలంగాణా కాలేజీలగురించి మాట్లాడుతూ "కలెక్టర్లు అధ్యక్షులుగా లేనందువల్ల కాలేజీలకు నష్టం వస్తున్నదని" చెప్పారు. అడ్మినిస్ట్రేషన్ దృష్ట్యా కలెక్టర్లను అధ్యక్షులుగా ఉంచకూడదని ప్రభుత్వం అనుకుంది. ఎందుకంటే డబ్బు సంబంధమైన విషయాలలో వారిని ఆఫీసు బేరర్సుగా ఉంచడం మంచిది కాదని ప్రభుత్వం తలంచింది. ఇప్పుడే వారు small savings కు కేన్వాసు చేయడంవల్ల అడ్మినిస్ట్రేషన్‌కు దెబ్బవస్తున్నదేమో అనే అనుమానం ఉంది. అందుచేతనే వారిని అధ్యక్షులుగా వేయలేదు. అంతకంటే వేరేకారణం ఏమీలేదు. తప్పకుండా కలెక్టర్లయొక్క moral support ఉంటుంది. ఆ సంప్రదాయం మద్రాసు, కర్నూలులనుంచి వస్తున్నది. దానినే ఇక్కడకూడ పెట్టాము. ఐతే తెలంగాణా కాలేజీల అభివృద్ధికి ప్రభుత్వం తప్పక సహాయం చేయాలనిపిస్తుంది. అందులో ఏమాత్రం సందేహంలేదు. ఆ కాలేజీలు తప్పకుండా అభివృద్ధి చెందవలసినదే! ఈ వారంలోనే ఆదిలాబాదు కాలేజీకి 50 వేలు యిచ్చారు. నల్లగొండ కాలేజీకికూడ జిల్లాబోర్డు యిస్తానన్న విరాళం యిచ్చుటకు ప్రభుత్వం ఒప్పుకుంది. మహబూబ్ నగరంలో పోలిటెక్నిక్ విషయంలో అనేక కాన్ఫరెన్సెస్ పెట్టాము. దానినికూడ తప్పకుండా నిలబెట్టుటకు ప్రయత్నం జరుగుతోంది. తెలంగాణా కాలేజీలు అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఒక్క సంవత్సరంలో ఆరు కాలేజీలు ప్రారంభించారు. నిజంగా ఇది చాలా సాహసోపేతమైన చర్య. అభినందించవలసినదే! కాని మొదట ఆ కాలేజీలకని వాగ్దానాలు చేసినవారు మాత్రం, ఆ వాగ్దానాలను చెల్లించవలసి యుంటుంది. కాలేజీ కమిటీలు ఆ వాగ్దాన పాలనకు ప్రయత్నించినట్లయితే, ప్రభుత్వ సహాయంతో బాగా అభివృద్ధి చెందడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. అందువల్ల కలెక్టరు అధ్యక్షులుగా లేరని ఏమాత్రం భయపడవలసిన అవసరంలేదు. తెలంగాణా హైపవర్ కమిటీలో అనధికారులను కూడా

వేయమని కొందరు సూచించారు. "కేవలం చీఫ్ శక్రటరీ, బోర్డుమెంబరు ఉన్నంతమాత్రాన, న్యాయం జరుగదు. అనధికారులను కూడ వేయాలి." అన్న ధోరణిలో మాట్లాడారు. ఈ సూచన చాలా ప్రమాదకర భరితమైనదని అను కొంటాను. ఇది కేవలం ఆఫీసర్లకు సంబంధించిన విషయం. ప్రమోషన్లకు సంబంధించిన విషయం. సీనియారిటీ సంబంధించినది. Confidential రిపోర్ట్సు ఆ కమిటీవారు చూస్తారు. Non-officials ఆ confidential reports చూడడం మంచిదికాదు. ఆ కమిటీలో Chief Secretary, Board member, ఇంకా L.N. గుప్తాగారు ఉన్నారు ముగ్గురులో యిద్దరు తెలంగాణావారు ఉన్నారు, ఆ కమిటీ వారికి రిప్రజెంటు చేసుకోవచ్చు ఎక్కడైన అనుమా నాలు ఉంటే! వారు అన్యాయం చేస్తారని అనుకోవడం పొరపాటు. తెలంగాణా ఉద్యోగస్తు లను దూరం చేసుకొని అధికారాన్ని చెలాయించుకోవాలని ఎవరికీలేదు. అందరి సంతుష్టే ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భువనగిరి): రీజినల్ కమిటీని ఏర్పాటు చేస్తున్నప్పుడు, ఈ కమిటీని ఏర్పాటు చేయవలసిన అవసరం ఏముంది? అది ఏ నిర్ణయాలు చేస్తుంది? ఈ కమిటీ ఏమి నిర్ణయాలు చేస్తవి? ఈ రెండింటికి గల సంబంధం ఏమిటో నాకు అర్థంకావడంలేదు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి: రీజినల్ కమిటీ కొన్ని సిద్ధాంతాలను చెబుతారు, ల్యాండు పాలసీ ఎట్లా ఉండాలి? ప్రొహిబిషన్ పాలసీ ఎట్లా ఉండాలి మొద లైన పెద్ద విషయాలు చూస్తారు.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి: వారు సిద్ధాంతాలు లేకుండా నిర్ణయాలు చేస్తారా?

డాక్టర్ బి. గోపాలరెడ్డి: ఈ కమిటీ కేవలం వ్యక్తులకు సంబంధించిన విషయం. ఉద్యోగస్తులు ప్రమోషన్స్‌కు, సీనియారిటీకి సంబంధించిన విషయం. ఏ పద్ధతిపై ఆసూత్రాలను నిర్వచించారు. అనేవి స్థూలంగా రీజనల్ కమిటీని అడిగి తెలుసుకోవచ్చు. దానికి సంబంధించిన జి. ఓ. యేమైనా ఉంటే వారు పంపుతారు. పెద్దపెద్ద విషయాలలో పాలసీ నిర్ణయాలతోమాత్రం రీజినల్ కమిటీ పనిచేస్తూఉంటుంది. రీజినల్ కమిటీ నిర్ణయాలకు ఈ కమిటీ నిర్ణయాలకు ఏమీ సంబంధంలేదు. ప్రమోషన్స్, సీనియారిటీ మొదలైనవన్నీ ఆ కమిటీకి వదలివేయడం మంచిది. చిన్న చిన్న విషయాలతో రీజినల్ కమిటీవారు కలుగ జేసుకోక పెద్ద విషయాలలోనే కలుగజేసుకుంటారని ఆశిస్తున్నాను. పెద్ద చిక్కులు ఏమీ యేర్పడవనే అనుకుంటాను. రీజినల్ కమిటీవల్ల ఈ కమిటీవల్ల ఏమైనా అనుమానాలుంటే సమసిపోతవని ఆశిస్తున్నాను.

శ్రీ బద్దం ఎల్లారెడ్డి: అధ్యక్షా, "గ్రీవెన్సెస్" కమిటీ ఉద్యోగస్థుల "గ్రీవెన్సెస్"ను విచారిస్తుందని చెప్పారు, ఎవరెవరకు "గ్రీవెన్సెస్" ఉన్నాయో వారు వచ్చి ఈ కమిటీముందు చెప్పుకోవాలా ? లేక ఈ కమిటీవారు ప్రతి డిపార్టుమెంటుకు వెళ్ళి అక్కడ పరిస్థితులు ఎట్లాఉన్నాయని విచారణచేస్తారా ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి: ఎవరికైనా "గ్రీవెన్సెస్" ఉంటే ఈ కమిటీకి represent చేసుకోవాలి. ఈ కమిటీలో ఇద్దరు తెలంగాణా officers, ఒక ఆంధ్ర Revenue Board member ఉంటారు. వీరు ముగ్గురు కూర్చొని ఈ కేసులు విచారణ చేస్తారు. వీరందరు కూడా తెలంగాణావారి interests ను భద్రపరచకుండా, వారికి అన్యాయం చేస్తారంటే నమ్మలేకుండా ఉన్నాను.

వాసుదేవనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం చేయబోయే పనులను గురించి ముందు "పోలసీ" స్టేట్‌మెంటు చెయ్యాలని చెప్పారు. ముఖ్యంగా education minister గారి విషయమై చెప్పారు. విద్యామంత్రిగారు వచ్చే సంవత్సరం నిర్బంధ విద్యావిధానాన్ని ప్రవేశపెడతామని చెప్పారు. రెవిన్యూ విషయంలో "పోలసీ" స్టేట్‌మెంటు ఏమి చేస్తాము? Actual administrationలో పరిస్థితులకు తగ్గట్లు నడచుకోవాలి.

శ్రీ వి. కె. నాయక్: ఎయిడెడ్ స్కూల్సు ఎక్కువ ఉంటాయా ? ప్రభుత్వ బడులు ఎక్కువ ఉంటాయా ? ఎయిడెడ్ మరియు ప్రభుత్వ స్కూల్సుకు ఏ విధంగా సమన్వయం కుదురుతుందో చెప్పమని అడుగుతున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : సభ్యులు information అంతా 'ఎక్ప్లిసిట్' చేయాలి. కాబట్టి ప్రతిసంవత్సరం "పాలసీ" స్టేటుమెంటులని కాకుండా, చేసేవి చేస్తూనే ఉన్నాము. ఈ సంవత్సరం చేసేవి వచ్చే సంవత్సరం చెప్పుకోవచ్చు. పనులు జరగకుండానే ముందుగా చెప్పడం, తరువాత అవి జరగలేదని బాధపడటం సబబుకాదు. తెలంగాణాలో 5-6 తాలూకాలలో High Schools లేవు. ఆంధ్రకు సంబంధించినంతవరకు ఇట్టి పరిస్థితిలేదు. తెలంగాణాలోని అన్ని తాలూకాలలోను 1958 జూలై నాటికి కాకపోయినా, 1959 జూలై నాటికైనా High Schools పెట్టడానికి విద్యామంత్రిగారు తప్పకుండా ప్రయత్నం చేస్తారు. కాలేజీ అన్నిటికి తగిన సహాయంచేస్తూ వాటిద్వారా అనేకమంది విద్యార్థులు తరిఫీదు కావడానికి విద్యామంత్రిగారు తప్పకుండా ప్రయత్నిస్తారనే విషయంలో ఎట్టి సందేహంలేదు.

శ్రీయుతులు శేషాద్రి, రత్నసభాపతి మాట్లాడుతూ, food grains పై Sales Tax తీసివేయాలని చెప్పారు. దీనివల్ల ప్రభుత్వానికి 4 కోట్ల రూపాయలు

వస్తున్నట్లు చెప్పారు. ఇది సరికాదు. ఒక కోటి అరవై లక్షలో, లేక ఒకకోటి డెబ్బది లక్షలో ఈ రూపేణ వస్తున్నాయి. దీన్ని ఒక్కసారిగా తీసివేస్తే ప్రభుత్వానికి చాలా నష్టం వస్తుంది. దీన్ని తీసివేసినందువల్ల వచ్చే లాభం చాలా తక్కువగా ఉంటుంది. కాని దాని వల్ల వచ్చే cumulative effect రు. 1,60,00,000 లు పోతాయి. అందువల్ల ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించి నంతవరకు ప్రస్తుతంలో తీసివేయకుండా ఉంటే బాగుంటుంది. దేశం బాగా అభివృద్ధి చెందాక దీనివిషయమై ఆలోచించుకుంటే బాగుంటుందనుకుంటాను.

శ్రీ బి. రత్నసభాపతి : Food grains మీద ఎంత Sales Tax వస్తున్నదో చెప్పగలరా ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి : ఒకకోటి అరవై లేక ఒకకోటి డెబ్బది లక్షలని గుర్తు. మనం economy ని యింకా ఎక్కువగా develop చేసుకోవాలి. మద్రాసు రాష్ట్రి ఆదాయం, మనదీ కొంచెం ఇంచుమించులో ఉన్నాయి. మనదీ రు. 63 కోట్ల బడ్జెట్ అయితే, వారిది రు. 62 కోట్లు. మన రు. 63 కోట్లలో తెలంగాణా excise revenue రు. 6 కోట్ల చిల్లర, Finance Commission development grant గా ఇస్తున్న రు. 4 కోట్లుచేరి ఉన్నాయి. ఈ రెండు మొత్తాలు లేకుండానే మద్రాసుకు రు. 62 కోట్ల ఆదాయం ఉంది. వారికి Sales Taxe, Motor Vehicles పైన, land revenue, electricity వగైరాలపై ఎక్కువ ఆదాయం వస్తోంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Rate of taxation ఎక్కువ ఉన్నదా ?

డాక్టర్ బి. గోపాలరెడ్డి : మొత్తంమీద ఎక్కువగా వస్తోంది వారికి. వేటి వల్ల అయితేనేమి ? రేటు ఎక్కువ కావచ్చు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Number of Vehicles ఎక్కువ ఉండటం వల్ల ఎక్కువగా రావచ్చు.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : మనకంటే మద్రాసులో Per capita Taxation ఎక్కువ. అవసరమైతే మనంకూడా వారి level కు పోవలసి వస్తుంది.

నేను ఒక చిన్న సూచన చేయదలచుకొన్నాను. 5,6 మంది M. L. A. లు ఒక బృందంగా ఏర్పడి బొంబాయి, కలకత్తా, యు. పి., పంజాబ్ లవంటి పెద్ద రాష్ట్రాలలో పర్యటించి అక్కడ పన్నుల విధానం ఎట్లా ఉందో పరిశీలిస్తే బాగుంటుదేమోనని తలుస్తున్నాను. ఆ పరిశీలనలవల్ల మన ప్రభుత్వం పన్నుల విషయంలో కటువుగాలేదని వారికే తెలిసివస్తుంది. అదీకాక మన రాష్ట్రంలో

పన్నులను ఏవిధంగా విధించుకొని మన ఆదాయాన్ని అభివృద్ధి చేసుకోవచ్చునో వారు ప్రభుత్వానికి సలహా ఇవ్వవచ్చు. నేను ఈ సూచనను ఒక Loud Speaker మాదిరిగా మీకు చేస్తున్నాను. కాబట్టి దీనివల్ల ఏదైనా ప్రయోజనం ఉంటుందని తోస్తే ఆవిధంగా చెయ్యమని గౌరవసభ్యు లందరికి మనవిచేస్తున్నాను.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఖమ్మం - జనరల్): చిన్న చిన్న వర్తకులు బకాయి ఉన్న Sales Tax ను ఆర్థికమంత్రిగారు parting gift గా తీసి వేస్తారా అని అడుగుతున్నాను.

డాక్టర్ బి. గోపాలరెడ్డి : Parting gifts చాలా ప్రమాదకరమైనవి; అటువంటి వేవైనా ఇస్తే ఇక్కడ ఉండగానే ఇవ్వాలి. Small Tax payers కావాలంటే వాయిదాలపైన చెల్లించుకోవచ్చు కానీ, ఒక్కసారిగా "మాఫీ" చేయడం చాలా ప్రమాదకరం.

తిమ్మారెడ్డిగారు ప్రతి demand పైనా మాట్లాడితే బాగుంటుందను కొంటున్నాను. ఒకరకంగా వారికి భూలోక వ్యవహారాలు అట్టేపట్టవు. అది నిజంగా మంచిదే. కొంతమందినైనా ఒక అడుగు ముందుకు తీసుకుపోవడానికి వారు ప్రయత్నంచేస్తుంటారు. వారికి ప్రతి డిమాండుపైన మాట్లాడడానికి అవకాశం ఇవ్వవలసిందని కోరుతున్నాను.

ఇంకా అనేకవిషయాలు చర్చకువచ్చాయి. వాటన్నిటిని మనం సామరస్యంతో పరిష్కారం చేసుకోవచ్చని మనవిచేస్తున్నాను.

యావన్మంది సభ్యులయొక్క ఆశీర్వాదబలంతో నాయొక్క నూతన బాధ్యతలను సక్రమంగా నిర్వహించగలనని ఆశిస్తున్నాను. మీరు నన్ను అనేక విషయాలు కోరుతున్నారు. అవన్నీ నేను చేయలేకపోయినా, దేశానికి కొంత మేలుచేయడానికి, ప్రయత్నించగలనని ఆశిస్తున్నాను, బడ్జెట్ సమావేశాన్ని సక్రమంగా నిర్వహించినందుకు స్పీకర్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులు కోరినట్లుగానే బడ్జెట్ చర్చలను ఏర్పాటుచేశాము. వారు పార్లమెంటరీ సాంప్రదాయాలకు అనుగుణంగా చర్చలలో పాల్గొని ఈ Budget సమావేశాన్ని జయప్రదం చేసినందుకు, వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతాభివందనాలు సమర్పించుకొంటున్నాను.

Mr. Speaker: **The question is:**

"That the Andhra Pradesh Appropriation Bill 1958, be taken into consideration."

The motion was adopted.

Clause 2

Mr. Speaker: The question is:

"That Clause 2 stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Schedule

Mr. Speaker: The question is:

"That the Schedule stand part of the Bill."

The motion was adopted.

Schedule was added to the Bill.

Clause 1

Mr. Speaker: The question is:

"That Clause 1 stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

Preamble

Mr. Speaker: The question is:

"That the preamble stand part of the Bill."

The motion was adopted.

The preamble was added to the Bill.

Dr. B. Gopala Reddi: I beg to move, Sir,

"That the Andhra Pradesh Appropriation Bill, 1958 be passed into law."

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 1958 be passed into law."

The motion was adopted.

THE ANDHRA PRADESH APPROPRIATION (No. 2) BILL 1958

Dr. B. Gopala Reddi : Sir I beg to introduce the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1958 and move that the Bill be taken into consideration at once.

Mr. Speaker : The question is :

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1958 be taken into consideration at once."

The motion was adopted.

Clause 2

Mr. Speaker : The question is:

"That Clause 2 stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Schedule

Mr. Speaker ; The question is :

"That the Schedule stand part of the Bill."

The motion was adopted.

Schedule was added to the Bill.

Clause 1

Mr. Speaker : The question is :

"That Clause 1 stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

Preamble

Mr. Speaker : The question is :

"That the preamble stand part of the Bill."

The motion was adopted.

The preamble was added to the Bill.

Dr. B. Gopala Reddi : I beg to move.

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1958 be passed into law."

Mr. Speaker : The question is :

"That the Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1958 be passed into law."

The motion was adopted.

ANNOUNCEMENT BY THE CHAIR RE : ELECTIONS TO THE PRIVILEGES COMMITTEE ETC.

మిస్టర్ స్పీకర్ : ఈ వేళ మూడు కమిటీలయొక్క ఎన్నికలు అనగా Privileges Committee, Estimates Committee, Public Accounts Committee ఈ financial year ఆఖరుఅయ్యే లోపల జరగవలసి ఉండెను. కాని ఈ మూడు కమిటీల సభ్యత్వవిషయంలో అన్నిపార్టీల సభ్యులమధ్య ఏకీభావముకుదరనందున కావలసిన వాటికంటే నామినేషన్లు ఎక్కువ వచ్చినవి. కాబట్టి ఎన్నికలు పెట్టే అవసరం వచ్చేటట్లు కనబడుతున్నది. అందువల్ల వచ్చే సమావేశంనాడు మొదటి రోజున ఎవరైనా ఉపసంహరించుకుంటే అలాగ చెయ్యవచ్చు. అప్పటికి ఉపసంహరించుకోకపోతే, ఈ ఎన్నికలకోసం నేను వేరే ఒక తేదీని నిర్ణయించి ఎన్నికలు జరుపుతాను. ఇంకొకసంగతి ఏమంటే ఈ Privileges Committee ఇంతటితో సమాప్తి అవుతున్నది. ఇక ఇప్పుడు అది బ్రతికేదికాదు Committee of Privileges గురించి రూలు ఏమంటే "the member of the Committee so elected will cease to hold office at the end of each financial year but any member shall be eligible for election" కాబట్టి అంతా అయిపోయింది. ఇకపోతే తక్కిన రెండు కమిటీలకు ఎందువల్లనో విభేదం చేశారు. *Committee on Estimates* : "If under any circumstances such an election is not held the existing members of the Committee will hold office untill new members are elected." అని రూలు ఉన్నది. కాబట్టి క్రొత్త Committee వచ్చేవరకు ఈ Estimates Committee పనిచేస్తూ ఉంటుంది.

అలాగే *Committee on Public Accounts:* "If under any circumstances an election is not held, the existing members of the Committee will hold office untill new members are elected" అని రూలు ఉన్నది. కాబట్టి మనం క్రొత్త కమిటీలను ఎన్నుకునేవరకు, ఈ రెండు కమిటీలు కూడ ఇలాగే పనిచేస్తూ ఉంటాయి. ఇప్పుడు, Privileges Commttee కి పని లేదు. ప్రస్తుతము ఈలాగ వెళ్ళనిచ్చి, తరువాత మనం కలుసుకున్నప్పుడు సభ్యుల ఎన్నిక పెడదాము.

ఇంకో విషయం ! ఈ Adhoc Committee on Assembly Rules కి, ముఖ్యమంత్రి గారితో సంప్రదించి, అవసరం అయితే, తెలంగాణా సభ్యులను ఇద్దరిని లేక ముగ్గురుని చేర్చుకోవాలి అనుకున్నాను. కాని మొత్తం 22 సభ్యులలో 10 మంది తెలంగాణా సభ్యులే ఉన్నారు. అంతే కాకుండా తెలంగాణా rules ఇందులో ఎక్కించాము. దాని గురించి, complications ఏమీ లేవు. ఇకను ఉన్నది ఏమంటే, Council Rules చూచుకోవాలి. కనుక మళ్ళా సమా

వేశం అయినప్పుడు, తెలంగాణా గురించి చేసిన Rules, Council Rules, వీటి అన్నింటితో పూర్తి అయిన Rules తమ ఎదుట పెడతాను. ఈ Rules కమిటీలో శ్రీ సుందరయ్యగారు తాను ఉండనని, రాజీనామా ఇచ్చారు. వారికి బదులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారిని ఈ Adhoc Committee Rules లో వేసుకున్నాము. దానిని తమరంతా అంగీకరిస్తారని నేను అనుకొంటున్నాను.

FAREWELL TO Dr. B. GOPALA REDDI

మిస్టర్ స్పీకర్ : గౌరవనీయులైన డాక్టర్ గోపాలరెడ్డిగారు, మన రాష్ట్రంలో ప్రముఖ స్థానం వహించి యావత్తు ఆర్థిక విషయాలను, సమర్థనీయంగా నడిపారు. వారు బహు అనుభవజ్ఞులు. మనకు మిక్కిలి ప్రియతములు. వారు యిప్పుడు Promotion మీద కేంద్రానికి వెళ్లుతూ ఉన్నారు మన తరఫున అక్కడ మన ప్రతినిధిగా ఉంటారు. మనకు అన్ని విషయాలలో అండగా ఉంటారు. మనకు కేంద్రంలో కొరతతీరుతుంది. మన అందరియొక్క ఆశీర్వచనలతో, ప్రార్థనలతో వారిని యిక్కడనుండి పంపిస్తున్నాము. కాబట్టి, మీ అందరి తరఫున, నా తరఫున వారికి హృదయ పూర్వకమైన అభివందనములు అర్పిస్తున్నాను.

ఇంతటితో ఈ సభ ముగుస్తున్నది.

The House then adjourned sine-die